SOME PAGES IN THE ORIGINAL CONTAIN FLAWS AND OTHER DEFECTS WHICH APPEAR ON THE FILM

వేంకటేశ్వరకవి, ప్రతాప

అవధానమంజరి

బెజవాడ, 1927

Record no. 313

Vēṅkaṭēśvarakavi, Pratāpa

Avadhānamañjari

Bejavāḍa, 1927

Record no. 313

Bibliographic Record Target

వేంకటేశ్వరకవి, ప్రతాప.

అవధానమంజరి / ప్రతాప వేంకటేశ్వర కవిగారిచే రచింపఁబడినది.- బెజవాడ : ప్రతాప వేంకటేశ్వరకవి, 1927.

6, x, (1), 119, (1) p. :ports. ;21 cm.

Record no. 313

Vēṅkaṭēśvarakavi, Pratāpa.

Avadhānamañjari / Pratāpa Vēṅkaṭēśvara kavigāricē racimpam̐baḍinadi.- Bejavāḍa : Pratāpa Vēṅkaṭēśvarakavi, 1927.

6, x, (1), 119, (1) p. :ports. ;21 cm.

Record no. 313

అవధానమంజరి



ప్రతాప వేంకటేశ్వరకవి

శ్రీ బాలాత్రిపురసుందరీదేవ్యై నమః.

అవధానమంజరి.

...కిశోర, అవధానకంఠీరవేత్యాది బిరుదవిరాజితులును

శతావధానులు నగు

పరితాప వేంకటేశ్వర కవిగారిచే

రచింపఁబడి

మాసానిపల్లి జమీందారుఁగు

బి. రామకృష్ణారెడ్డిగారివలన

అంకితముగ గ్రహింపఁబడి

గుంటూరుమండలములోని తెనాలి తాలూకా

కనుకుల్లు గ్రామవాసులగు

చింతలపూడి రాజగోపాలరావుగారి

సహాయమున

గ్రంథకర్తచేఁ బ్రకటింపఁబడియె.

1927.

 [Price Re. 1—0—0.

బెజవాడ,

ఆంధ్రగ్రంథాలయ ముద్రాక్షరశాల (లిమిటెడ్) యందు

క. కోదండరామయ్యగారిచే


ముద్రింపఁబడియె.

1927

Presented to Andhra Students Association

By

Pratapa. Subba Rau garu.



ప్రతిభర్త:

బి. రామకృష్ణారెడ్డిగారు.

కృతిపతి బహూకృతి.

శ్రీ

కాంతామణి భర్తసన్నిధిని కూర్మిం జేరి నర్మోక్తి "స్వ
ర్లోకాదుల్ తనుసృష్టి సేయ; సతి గీర్లోకమ్ము కల్పింప క
న్యాకై పొల్చినపుత్త్రుఁడుం డవనియా ♦ నన్నంట" వన్న న్ముదో
త్సేకంబుం గను శ్రీశుఁడో ముతదయన్ ♦ శ్రీరామకృష్ణాధిపున్

సీ॥ దైవభక్తినిఁ గల్గి ♦ దాక్షిణ్యము వహించి
సన్మార్గులై యొప్పు ♦ సరసు లెవరొ
శరణాగతత్రాణ ♦ బిరుదులశోభిల్లి
అర్థులరక్షించు ♦ ననఘు లెవరొ
శౌర్యవిస్తారులై ♦ శత్రుసంహారులై
విఖ్యాతిఁ గాంచిన ♦ వీరు లెవరొ
రణములజయమంది ♦ రాజనీతిజ్ఞులై
ప్రజలఁ బోషించిన ♦ ప్రభువు లెవరొ
గీ॥ సాధుజనులకు కల్పవృ ♦ క్షంబు లెవరొ
సద్యశోవంతులై పొల్చు ♦ చతురు లెవరొ
అట్టి రెడ్డివంశీయులం ♦ దవతరించె
శ్రీయుతుండగు వేంకట ♦ రెడ్డిప్రభువు.

శా॥ శ్రీరామాంఘ్రియుగమ్ము భక్తిని సదా ♦ చిత్తమ్మున న్నిల్పి స
త్కారుణ్యమ్ము వహించి నాశ్రితుల వి ♦ ద్వల్లోకముల్ భూరిస
త్కారసూనసపర్యలన్ నెఱపి వి ♦ ఖ్యాతిన్ వహించెన్ జమీం
దారై వేంకటరెడ్డిరాజమణి యే ♦ తన్మాత్రుఁడే చూడఁగన్.

కం॥ ఆ సుగుణి దైవకృపచే । భాసురగాత్రులను ధర్మ ♦ పరుల వినయవి
ద్యాసంయుతులసుతులఁ గనె । వాసిగ నేవురను బంచ ♦ పాండవులనఁగన్

శా॥ వారిన్ ధర్మజుఁడే యనంగ సుయశో ♦ వర్ధిష్ణుఁడై జిష్ణుఁడై
పారావారగభీరుఁడై సుగుణుఁడై ♦ భక్తప్రమోదాత్ముఁడై
సారాసారవివేకదక్షుఁడయి ని ♦ చ్చల్ పొల్చు శ్రీరామకృ
ష్ణారెడ్డిం గృతినాథు నిత్తఱిఁ బ్రశం ♦ సం జేయఁగాఁ జెల్లదే.

సీ॥ ఘనశీలసత్యముల్ ♦ తనకు భూషలుగాఁగ
ధరియింపఁజాలె నే ♦ ధర్మమూర్తి
తనధర్మమే సదా ♦ తనకు రక్షణమగు
నని యనుష్ఠించె నే ♦ యమలగుణుఁడు

(a)

సమృద్ధికైశ్వర్యంబు ♦ శాశ్వతంబైయుండు
గర్వించియెఱుఁగఁ డే♦తత్ప్రవరుండు
పరమేశ్వరుని సేవ ♦ పరమావధిగనమ్మి
భక్తినివిడువఁ డే♦భవ్యమూర్తి
గీ॥ ఉరుజమీందారుఁడౌట ను♦ద్యోగియౌటఁ
బ్రజ లెఱుఁగ రాని నిర్వికా♦రస్వరూప
మూని సర్వజ్ఞుఁడై పొల్చు ♦ చున్నయట్టి
బుధుని రామకృష్ణారెడ్డిఁ ♦ బొగడవశమె!

సీ॥ రాజనరేంద్రుండు ♦ ప్రథితకీర్తిని భార
తమ్మున వహియించి ♦ తనరియుంట
నాత్మీయవంశీయు ♦ లనఘుశ్రీనాథుని
కృతులంది పూజించు ♦ టెఱిఁగియుంట
కృష్ణరాయలకీర్తి♦కిని పెద్దనకవీంద్రుఁ
డే మూలమంచు గ్ర♦హించియుంట
ఘనకీర్తిఁ గాంక్షించి ♦ అనుఁగుచుట్టములైన
ప్రభువులు కృతులంది ♦ వఱలుచుంట
గీ॥ తను జమీందారుఁడౌట వి♦ద్వద్గణంబు
వలనఁ గృతులంది పోషింప♦వలసియుంట
నధికకృప మామకకృతిక♦న్యం గ్రహించె
భళిర! రామకృష్ణారెడ్డి ♦ ప్రభువరుండు.

ఉ॥ పౌరుషశాలియంచు నిజ♦భావమునన్ భయమంది రామునం
దారయ భక్తిఁ జూపు భర♦తాగ్రసహోదరులట్లు గాక మేల్
ధీరుని సద్గుణాఢ్యుని యు♦ధిష్ఠిరుఁ గొల్చిన పార్థులట్లు నిన్
వారకఁ గొల్చు నీయనుజ♦వర్గముసద్గుణ మెన్న శక్యమే.

క॥ మీ యుద్యోగము కలిగియు। మీ యైశ్వర్యంబు కల్గి ♦ మెలఁగెడివారిన్
మీయంతటి సౌజన్యుల । నేయెడఁ గను టరుదు రామ♦కృష్ణారెడ్డీ!

మ॥ వరసౌభాగ్యము సౌఖ్యమున్ యశము సం♦పద్వృద్ధియున్ మోదసం
భరితాంతఃకరణంబు సంతతియు శుం♦భత్ జ్ఞానదీర్ఘాయువుల్
వఱలం జేసి విశేషదాతయనిపిం♦పం జేయుమీ యింకఁ ద్వ
త్కరుణాదృష్టినిఁ బ్రోచుచుం గనకదు♦ర్గా! రామకృష్ణాధిపున్.



గ్రంథకర్త:
వలివాడ వేంకటేశ్వరకవి.

సహాయకులు:
చింతలపూడి రాజగోపాలరావు

కృతజ్ఞత

శా॥ శ్రీరాముండు మహీసుతాసహితుఁడై సింహాసనం బెక్కుచున్
గారా మొప్పఁగ రత్నహారము సతీకంఠంబునన్ వైవ వి
స్తారామోదము జెందు సీత కృపచేతన్ నిత్యమున్ సౌఖ్య మే
పారన్ చింతలపూడివంశజుని గోపాల్ రాయ రక్షించుతన్

గీ॥ అజునిముఖమున నుద్భవం బైనయట్టి
బ్రహ్మజాతికి ముఖ్య మద్వైత మందు
పావనం బయ్యు సన్నుతిపాత్ర మగుచు
వెలయుచుండును మిగుల నార్వేలశాఖ.

తే॥ అట్టిశాఖకు పాపట బొట్టనంగ
వఱలు చింతలపూడి సద్వంశ మందు
శేషగిరిరావు రాజ్యలక్ష్మి లలామ
యందు సంతతి వడసె యానంద మెసఁగ.

సీ॥ పందలు వేలు ద్రవ్యంబు హరించిన
వారలఁ బల్లెత్తి పలుకఁడాయె
నాశ్రితావళిరక్షణార్థంబు తనప్రాణ
మీయంగ వెనుకంజ వేయఁడాయె
ధనమేల సద్యశోధనమె కావలె నన్న
మమతను రవ్వంత మానఁడాయె
అధికార మతిశయం బైనకొలందిని
యొక్కింతయును గర్వ మూనఁడాయె

గీ॥ బంధుజనములఁ బండితవరులఁ గూడి
యుపనిషద్వాక్యములచర్చ నొక్కక్షణము
మానఁడాయెఁ దానెంత సన్మార్గపరుఁడో
సద్గుణమ్ముల నెలవు శేషగిరిరావు.

సీ॥ పుట్టినిల్లగు కొమ్మమూర్వంశమున కెల్ల
ఖ్యాతి యొసంగి యోగరిత యొప్ప
తావచ్చియున్న చింతలపూడివంశపా
వన మొనరించె సౌభవ్యచరిత

బీదలకన్నంబుఁ ♦ బెట్టి సాఁకియు నన్న
పూర్ణయనంగ నే ♦ పొలతివఱలె
పతిపాదసేవయు ♦ బంధుపోషణసేయ
సావిత్రియనఁగ నే ♦ సాధ్వితనరె
గీ॥ భవ్యగుణులగు రాజగోపాలరాయ
రామకోటీశ్వరాఖ్యు లే ♦ రమణిగర్భ
శుక్తిముక్తాఫలంబు లా ♦ సుదతిమిన్న
యైన రాజ్యలక్ష్మ్యంబ నే ♦ నభినుతింతు.

సీ॥ అష్టావధానమ్ము ♦ నాచరింపఁగఁ జేసి
'అయ్యారె'యని చాల ♦ యభినుతించి
శతవధానవిధాన ♦ సరణిఁ గన్గొని మది
నాహ్లాదమంది సఖ్యమ్ము పెంచి
హేమంబొసంగియుఁ ♦ దృప్తివహింపకే
పట్టుపుట్టమ్ములఁ ♦ గట్టఁబెట్టి
ప్రేముడి నరుదెంచి ♦ రేమిడిచర్ల స
భాంతమ్మునందు పద్యములఁ బొగడి
గీ॥ నన్ను పూజించుచున్న చందమ్ముగన్న
నాదుసుకృతమో యటుగాక ♦ మేదురముగ
నాకుఁ గవితాభిమానమో ♦ నాకుఁ దేట
పడదు తెల్పుమ! రాజగోపాలరాయ!

శా॥ అధికారుల్ కవులన్ నిరాదరము సేయం జూచు నీనాట నా
యధికారుల్ గల యోలగమ్మున సపర్యల్ జేసి యస్మన్మనో
రథమీడేఱఁగఁ గాన్కలిచ్చితివి నీ ♦ ప్రౌఢత్వమేమందునో
ప్రథితామేయ! సుధీనికాయనుత! గోపాల్ రాయ మిత్రాగ్రణీ!

సీ॥ ప్రతిఘటించిన నెంతవాఁడైన లెక్కింప
నడఁగియుండినవాని ♦ యాదరింతు
వధికారిప్రాపకం ♦ బంద నిచ్చకమాడ
వున్న నిజము దాచియుంచఁబోవు
పరుషవాక్యముల సేవకులభీతిలఁజేసి
కన్నబిడ్డలరీతిఁ ♦ గాయగ—

సంపన్నులర్థించు ♦ సాయమ్ము జేయువు
నిలుపేద లడుగకే ♦ కరుణఁబ్రోతు
గీ॥ వాపుడైనను దుష్టుని ♦ నణఁగఁద్రొక్కి
దాయయైనను శిష్టుని ♦ దరికిఁజేర్తు
వౌనె నీవర్తనం బెన్న ♦ నజునికైన
ప్రాజ్ఞజనగేయ! రాజగోపాలరాయ!

సీ॥ ఒకనాఁడు పండితపరికరమ్ముతో గోష్ఠి
సేయుచు నింట వసించుచుందు
వొకనాఁడు చెనటుల ♦ నుక్కడఁగింపఁగా
కొండలగుహాలలో ♦ నుండియుందు
వొకదిన మజమాయిషికి నేగి అశ్వమ్ము
పైనుండి భువిపైన ♦ పాదమూన
వొకదినము కచేరినుండు కార్యభర మ
గ్గలమైన హితులకే ♦ గానుపింప
గీ॥ వహహ! నీజాతకంబు మహాద్భుతంబు
గాఁగఁ గన్పించుచుండె నిల్కడయులేక
అమలచింతలపూడి వంశాబ్ధిసోమ!
రసికజనకామ! గోపాలరాయనామ!

చం॥ ఇతరులసత్కవిత్వము నుతించుట గౌరవలోపమంచు సం
తతమును మాలుమూలలను ♦ దాఁగియుఁ బ్రల్లదముల్ వచించు కు
త్సితులు కృశింపఁగా సుగుణసింధులు మెచ్చఁగ నాకు పెక్కు స
త్కృతులొనరించినాఁడవు భళీభళి! చింతలపూడివంశజా!

సీ॥ నీయింట వదుగున ♦ నేఁ బ్రశంసగఁ జెప్ప
పద్యమ్ము లచ్చు కూర్పంగవైతి
"వధానమంజరియందు నన్నుంగూర్చి
పద్దెముల్ వల"దని ♦ పలికినాడ
వారులసన్నిధిసిఁ ద్వదున్నతిఁ గొండాడ
"కవులలక్షణ"మని ♦ కసరినావు
ఛాయాపథమున నా సరసనుండఁగఁ గోర
నొప్పకే యొప్పకే ♦ యొప్పినాడ

గీ॥ వింతనిర్దయబుద్ధి నీ కెట్టు లబ్బె
నాశ్రితుండనినైన రవ్వంతయైనఁ
జెర్మి జూపింపవైతివి విపులశౌర్య!
ఆర్య! రాజగోపాలరాయ కవివర్య!

సీ॥ స్వర్గస్థురాలైన జననిపేరిటఁ గృతి
పలయునందును గూర్మిఁ బలుకునాఁడు
శాఖవేఱయ్యును సరసోక్తులాడుచు
నాత్మబంధువుభంగి నరయునాఁడు
సముఁడు కాడని నీరసము జూపక హితుని
చందమిష్టాగోష్ఠి సలుపునాఁడు
పొత్తమచ్చొత్తింప హత్తినవిత్తంబు
నిదిగో! గైకొమ్మని యిచ్చునాఁడు

గీ॥ నాకుఁగల్గినయట్టి యానంద మట్టు
లుండనిండు; ప్రేమకు సౌఖ్య మొసఁగినట్టి
మీసుహృద్భావ మెఱిఁగితి నోసఖుండ!
పండితవిధేయ! రాజగోపాలరాయ!

సీ॥ సకలభోగములిచ్చి సాఁకెడి కలుముల
చెలి త్వద్గృహమ్మున నిలుచుగాత
విజ్ఞానమొసఁగూర్చి వెలయించు భారతి
త్వజ్జిహ్వపై సదా వఱలుగాత
దాసమనోభీష్టదాయి శ్రీరాముండు
కృపఁబూని నిన్ను రక్షించుగాత
అస్మదుపాస్యదుర్గాంబిక సర్వసం
పదలిచ్చి నిన్నెప్డు మనుచుగాత

గీ॥ ధర్మములొనర్చుపట్ల రాధాతనూజు
ధర్మము లెఱుంగు వేళల ధర్మరాజు
ల రహించు నిను సుర లెల్లగను బ్రోచు
గాత! గోపాలరాయ! సంప్రీతి మీఱ.

తొలిపలుకు

రసికవతంసులారా!

ఇందలి యవధానములు కావ్యరచనాచణులును గవివరులు నగు బ్రహ్మశ్రీ ప్రతాప వేంకటేశ్వరకవిగారిచే దాదాపు పదిసంవత్సరములకుఁ బై కాలమునకు మున్ను మొదలుకొని నేటివఱకు నొనరింపఁబడినవి. కొలఁదిగ నీకవిగారి సహపాఠియగు కొప్పూరి శ్రీరామకవిగారుకూడ నిందుఁ బాల్గొనిరి. ఆ యా వివరములు మనకు గ్రంథకర్తగారె తెలుపఁగలరు. ఈ గ్రంథముద్రణమునకు మున్నె సారస్వతసేవకు లగు శ్రీరామకవిగారు కీర్తిశేషులైరనుట సంతాపకరము.

ఆంధ్రసారస్వతచరిత్రమును బరిశోధించిన నవధానములు ప్రబంధయుగమున బయలువెడలిన వని చెప్పవచ్చును. వివిధకళలకు దోహదములనొసంగిన శ్రీకృష్ణరాయల యాస్థానమునుండి కవితాకాంతాలీల లనఁగు ద్వ్యర్థికావ్యములు, ప్రబంధములు, ఆశుకవిత, సమస్యాపూరణములు, అవధానములు, ఘటికాశతగ్రంథకల్పనము తఱచుగా వాడుకలోనికి వచ్చినవి. పెద్దన ఆశువునందును, రాధామాధవుండు సమస్యారచనమునందును, రామరాజభూషణుఁడు చిత్రకవితయందును, సూరన శ్లేషకావ్యరచనమునందును నద్వితీయులు. అవధానకల్పనమునకు వీరందఱును భిక్షాప్రదాత లనుటలో సంశయముండదు.

రామరాజభూషణుఁడు తనప్రగల్భత నరసభూపాలీయమునం దీక్రిందివిధముగాఁ జెప్పికొనినాఁడు.

* సీ॥ శతలేఖినీపద్య సంధానధౌరేయు
ఘటికాశతగ్రంథకరణధుర్యు
నాశుప్రబంధ బంధాభిజ్ఞు నోష్ఠ్యని
రోష్ఠ్యజ్ఞు నచల జిహ్వోక్తినిపుణు
తత్సమభాషావిధిజ్ఞు బహుపద్య
సాధితవ్యస్తాక్షరీధురీణు

*. రామరాజభూషణుఁడు మూర్తికవియొకఁడె యనుట సుప్రసిద్ధము గాన నాచర్చ కిందుఁ దావీయలేదు.

ఏకసంధోచిత • శ్లోకభాషాకృత్య
చతురు నోష్ఠ్య నిరోష్ఠ్య • సంకరజ్ఞు
గీ॥ అచలయమకాశుధీ ప్రబంధాంకసింగ
రాజసుత తిమ్మరాజపుత్ర ప్రసిద్ధ
సరస వేంకటరాయ భూషణసుపుత్రు
నను బుధవిధేయు శుభమూర్తి • నామధేయు.

ఇందలి కవిశక్తిసామర్థ్యములఁ దెలుపు విశేషణములన్నియు శతావధానపరికరములె. ఈ పద్యమువలన శతావధాని కెంతవిద్యావివేక విజ్ఞానాతిశయము లుండవలయునో ద్యోతకమగును. పూర్వకవులలో చరికొండధర్మన, నెల్లూరి వీరరాఘవకవి, మట్ఠింగంటి సింగరాచార్యులు లోనగు విద్వత్కవులు తాము శతావధానులమని కావ్యములలోఁ జెప్పుకొనిరి. తంజావూరు రఘునాథరాయల యాస్థానవిద్వత్కవయిత్రి యగు మధురవాణికూడఁ దాను శతావధాననిపుణురాలనని చెప్పుకొన్నది. ప్రాచీనకవులలో అష్టావధానవ్యాప్తి యంతగాఁ గానరాదు. మత్స్యవరాహ నారసింహాది పురాణకర్తయగు హరిభట్టు తాను అష్టఘంటా సురత్రాణబిరుదాంకుఁడ నని చెప్పుకొనెను. నాఁటి యవధానములుగాని అవధానలక్షణములుగాని ఆశుగ్రంథములుగాని యిపుడు గానవచ్చుట లేదు. కొలఁదికాలము అవధానరచనము విస్మృతికి వచ్చినదనియే చెప్పవచ్చును. విస్మృతకళను బునరుద్ధరించిన కవివతంసుఁడు విద్వాన్ మాడభూషి వేంకటాచార్యులవారు. ఈ మహానుభావుని యఖండధారణాతిశయము, ధారాసౌష్ఠవము జగత్ప్రసిద్ధములు. తరువాత నీయవధానకళను సర్వవిధముల నుద్ధరించి లక్ష్యలక్షణముల నిర్వచించి సారస్వతప్రపంచమున మార్గదర్శకులైనవారు లోకవిఖ్యాతులగు బ్రహ్మశ్రీ తిరుపతి వేంకటేశ్వరకవులు. ఒకానొక సందర్భమునఁ దిరుపతి వేంకటేశ్వరులె "మాడభూషికి నిది తోడివేషంబయ్యెఁ దిరుపతి వేంకటేశ్వరులఁ జేరె" అని మాడభూషి వేంకటాచార్యులవారి యనంతరము తమదె అవధానపీఠమని చెప్పుకొనిన వాక్యమునందెంతయొ సత్యముగలదు.

అస్మదాదులును, వర్తమానకాలమునందలి సుప్రసిద్ధావధానులును, తిరుపతి వేంకటేశ్వరుల యనుయాయివర్గములోనివారగుట. అవ

ధానలక్షణములనుగూర్చి శతావధానసారపీఠికలో తి॥ వెం॥ కవులిట్లు జెప్పిరి.

"శ్లో॥ కావ్యోక్తిః కథితోక్తి రంచితకళా విద్భిస్సహాభాషణం
పౌరాణోక్తి రమందలౌకికగిరో వ్యస్తాక్షరోక్తి స్సమం
ధీమద్భి శ్చతురంగఖేలన మథో సంఖ్యేయపుష్పాళయో
యస్మింస్తాన్యుద్యుగపత్తదేవకృతినా మష్టావధానాభిధం॥
శ్లో॥ తత్తన్నామ సవమానసాదృతతమం వృత్తం తథా వస్తుచ
స్వీకృత్యప్రథమం శతాయ సరయం తత్పాద మేకం వదేత్
భూయః కైర్షుచ బోధితః క్రమవశా త్పాదత్రయం కీర్తయే
దేతన్నామ శతావధాన మథచే త్పద్యాని సంకీర్తయేత్॥"

అష్టావధానరచనముకంటె శతావధానరచనము చాలకష్టము. మహత్తరమగు ధారణాశక్తియు నిరర్గళమగు ధారయు సమయోచిత కల్పనాశక్తియు సద్యస్స్ఫురణము దీనికిఁ జాల యవసరము. కాననే యవధాననిపుణులగు శ్రీ వేలూరి శివరామశాస్త్రిగారు గుంటూరు శతావధానమునందు అవధానమునందలి కష్టనిష్ఠురములను శతావధానమునందలి శ్రమాతిశయమును నీక్రింది విధముగాఁ జెప్పిరి.

"శా॥ శ్రీరమ్యాష్ట శతావధానములలోఁ • జెన్నొందు నష్టావధా
నారంభం బదిశోత్రకుం గడు వినో • దార్హంబు, యీషన్మనో
భారంబౌను, శతావధానమునఁ జెప్పన్ శక్యమే కష్టవి
స్తారం బియ్యది చేయునట్టికవి యే • తన్మాత్రుఁడే చూడఁగన్॥
ఉ॥ ఈమహనీయ కార్యమిది • యిట్టిది నా వివరింపఁ గత్తిపై
సాము, [illegible]ంబు గొన • సాగిన కీర్తికి మేరలేదు, కా
లామం[illegible] పీడ[illegible]డయిన • హానికిమానము లేదు."

శతావధానమునందుఁ బూర్వము నూరుమందికిఁ జరణక్రమముగాఁ బద్యములు చెప్పుట లేదనియు అష్టావధానమునందువలె చిన్న కార్యములు జరుపువారనియు అట్టివారిలో రేపల్లె సంస్థానాధిపతుల ప్రాపుఁడైన శకుంతలాపరిణయ రచయితయగు కృష్ణకవి ముఖ్యుఁడని మాతండ్రిగారు చెప్పువారు. ఇపుడు బ్రహ్మశ్రీ వేమూరి శ్రీరామశాస్త్రిగారు చేయు శతావధానములు కవితకొంచెముగను సంగీతశాస్త్రవాద

గణితాది విద్యావినోదములు మెండుగను గలవు. వేలూరి శివరామ శాస్త్రిగారు శతావధానములో అష్టావధానము గర్భితముజేసి మధ్య ఘంటా త్రిశతిగ ఆశుకవితఁజెప్పి గర్భావధానము చేయుదునని ప్రతిజ్ఞ చేసిరి. సందర్భించునవకాశము గలుగకున్నను నిరంకుశప్రజ్ఞాధురీణులగు వారియెడ నామహత్తరప్రతిభ గలదనుటలో సంశయపడము.

గీ॥ సురుచిరమగు సహ్యనగో
త్తరమున విలసిల్లుచుండుఁ • దద్దయు గోదా
వరి తత్ప్రదేశము మనో
హరము పవిత్రము మునీంద్ర • యఖిలధరిత్రిన్.

—మార్కండేయపురాణము.

అని పేరొందిన గోదావరితీరవాసులయెడ సహజముగా నవధానప్రజ్ఞ కానవచ్చుచున్నది. నిజామురాష్ట్రములోని గోదావరితీరమంతయుఁ బూర్వము జైన బౌద్ధ విద్యాపీఠములతో నిండియుండెను. అవి త్రిమతాచార్యులు భేదించినపిదప వేదవిద్యకాతావున నెలవు లభించెను. గోదావరీతీరమునందలి నిజామురాష్ట్రము వేదావధాననిపుణులగు బ్రాహ్మణులకు నెలవుగ నున్నది. మంథెననివాసులగు బ్రహ్మశ్రీ స్వయంభట్ల సీతారామఘనపాఠిగారు వేదావధానులలోఁ బ్రథమగణ్యులు. వీరు వేదమునందలి యేపన్నములోని పదముచెప్పినను ఎచట గలదో చెప్పుటయు ఏపన్నమునకేని వెనుకనుంచిగాని మధ్యనుండిగాని కొన్నిపదములు విడిచి మఱికొన్నిపదములతో జట, శిఖ, మాల, ఘనాద్యవధానాష్టకమును సభారంగమున నిరంకుశముగఁ జెప్పుచు భిన్నభాషలలో ఎనిమిదిమందియొసంగు వ్యస్తాక్షరిని ప్రశస్తతరముగాఁ బూర్తిచేయుచున్నారు. జ్ఞాపకప్రధానమగు అవధానకళ వేదమూర్తులగు బ్రాహ్మణులనుండి తొలుత బయలువెడలి కవితాసంపన్నులగు కవులప్రాపున నూతనవికాసమునొందెనని యాధునిక విమర్శకుల మతము.

పూర్వోక్తచరిత్ర విశిష్టము. కష్టభూయిష్ఠమునగు నవధానరచనమునందు మిగులఁ బరిశ్రమచేసి సభాస్థలులలోఁ బండితవతంసులయుఁ గవివతంసులయు భాషాభిమానులయు సన్నిధిలో బ్రహ్మశ్రీ

ప్రతాప వేంకటేశ్వరకవిగారొనరించిన యవధానపద్యములిందు సమకూర్పఁబడినవి. కృష్ణా నెల్లూరు, గోదావరి గుంటూరుమండలములలో ప్రసిద్ధస్థలములలో నీకవిగారెన్నియో యవధానములఁగావించి బిరుదములు స్వర్ణఘంటికలు బహూకృతులనందిరి. ప్రకృతకాలమునఁగూడ రసికసమావేశములందు అవధానకళఁ బ్రదర్శించి ప్రసిద్ధిగడించుచున్న యీ కవిగారినిగూర్చి తెలుపుట యతిశయోక్తియు స్తోత్రపాఠము కానోపునని గుణగ్రహణభారము పండితులకె వదలుచున్నారము. ఈ యవధానమంజరిలోఁ జాలపద్యములు అవధానసభాసమావేశమునఁ బాటుపడిన విద్యాభిమానులను బ్రశంసించునవి. అవధానస్థపద్యములను గూర్చి కొంచెము చెప్పుట ప్రకృతముగాకపోదు.

కవితాధార నిరర్గళముగా నున్నది. విషయసంగ్రహణము, రచనాచాతుర్యము సమస్యాపూర్తిలోనగు సల్లక్షణము లవధానకవితకనుకూలములగు నంతవఱకీకవిగారి కవితలోఁగలవు. 72 పుటలోని "ఈశనిశార్య" అను సమస్యాపూర్తియు 68 పుటలో చేటకుపల్లి సంతవర్ణనము 62 పుటలోని రిజష్టరుఆఫీసువర్ణనము. 33 పుటలోని దశావతారవర్ణనము. 13 పుటలోని రామాయణార్థపద్యము స్థాలీపులాకన్యాయమునఁ దిలకింతుమేని కవిగారికిఁగల రచనాచాతుర్యము ధారాసౌష్ఠవము వేద్యముకాగలదు.

అవధానములుచేయుట సామాన్యకార్యముగాదు. అందలి కష్టనిష్ఠురములనుగూర్చి ప్రకృతకవిగారు చేబ్రోలు అవధానములో నిటులఁ జెప్పియున్నారు.

"సీ॥ ధారణాశక్తి వి • స్తారమైయుండుట
బుద్ధివిశేషంబు • పూజ్యమగును
ఆశుకవిత్వ వి • హారమై యుండుట
కల్పనాప్రౌఢి మం • గళమ్మెయగును
శబ్దసౌష్ఠవము యో • జనచేయఁగానెంచ
ధీవరామోదమౌ • తెన్నుఁగాంచు
సతత మాలోచనా • సరణినుండుట మది
పోడిమిగనఁబరి • పూర్ణమగును

తే॥గీ॥ అట్టి యవధాన మొనరించు • నలఘుమతుల
ప్రమదవార్నిధి ప్రబలభంగములుగావె"

తిరుపతి వేంకటేశ్వరకవులుగూడ అవధాన రచనాకష్టమును ప్రతిప్రసవవేదనతోఁ బోల్చిరి. అవధానరచనము ఆశుధారయు, ధారణయుఁ బ్రధానముగలది గాన ఉచితభావసంగ్రహణమున కవకాశము చాలదు.

అవధానములు చేయుటవలనఁ గవితాశక్తి కేమేని లాభమున్నదా? లోకమున కేమేని లాభమున్నదా? యని నేఁటిభావకవులు ప్రశ్నించుచున్నారు. అవధానకవి సామాన్యుఁడుగాక వివిధవిద్యాశాస్త్రవివేకశాలియై యుండునుగాన సదస్యులసందేహములను బద్యరూపమునఁ దీర్ప వీలుకలుగును. పృచ్ఛకు లనేక సందిగ్ధాంశములను బరిష్కరించుకొనవచ్చును. ప్రత్యుత్తరరూపములగు భావములు ఛందోబద్ధములుగానుంటచేఁ బృచ్ఛకు లాయాయంశములఁ గంఠస్థముగావించుటకును మననముచేయుటకు వీలుకలుగును. కవికిఁగల యుపయోగములు గూడఁ దెలిసికొనఁదగినవె. అవధానాభ్యాసముగలకవి విస్మృతములగు పద్యాదికములఁ గొంచెము ప్రయత్నించి జ్ఞాపకమునకుఁ దెచ్చుకొనఁగలఁడు. ధారణాశక్తి నుపయోగించినకొలఁది తాను వివిధగ్రంథములయందే యేవిశేషముల నెంతవఱకు గ్రహించినది సద్యస్స్ఫురణము జేసికొని సమయోచితవిధులయందుఁ గృతకృత్యుఁడు కాఁగలఁడు. అవధానాశుకవితల కభ్యాసమైన నిరర్గళధార గ్రంథరచనమున మిగులఁ దోడ్పాటు కాఁగలదు. ఉద్గ్రంథరచనమున సామాన్యకవికంటె నవధానకవి మిగుల నశ్రమముగఁ గృతార్థుఁడు కాఁగలఁడు. ధార వచోవిధేయముగ, విషయసంగ్రహణశక్తి సహజముగా, సద్యస్స్ఫురణము అభ్యాససాధ్యముగా నున్నపుడు కవి సారస్వతమున నున్నతపదవి వడయుటలో నచ్చెరువులేదు. రాజాదరణములేక దేశభాషాదికముపై ప్రజాసామాన్యమునకుఁగూడ నాదరణము తొలంగుచున్న యీకాలమున అనన్యగతికులగు కవులకు అవధానములు జీవనోపాధికరములుగా నున్నవి. శ్రోతలకుఁగూడ సారస్వతాభిమాన మీయవధానములు కలుగఁజేయుచున్నవి. కాని అవధానరచనమువలనఁ గవికిఁగల

శక్తిసామర్థ్యములు త్వరలో నంతరించును. ధారణాధారాపరిశ్రమలచే నున్మత్తులైన కవులఁ బలువురఁ జూచుచున్నారము. చూచి యీకవితావ్యాయామము మానుచున్నారమా లేదు.

శ్లో॥ అస్యదగ్ధోదరస్యార్థే । కిం నకుర్వతి పండితాః
వానరీమివ వాగ్దేవీం । నర్తయంతి గృహేగృహే॥

కాలినకడుపుకొఱకు కమలగర్భురాణిని గడపగడపకుఁ ద్రిప్పుచున్నారము. అనుకూలపరిస్థితులుగల కవు లీయవధానరచనమునుండి త్వరలో విముక్తులుగాకున్న సారస్వతసేవకర్తలుగాని దుస్థితికివచ్చెదరు. ఎంతవఱకుచితమొ యంతవఱకె యవధానములొనరించి యావల గ్రంథరచనముతోఁ గవులు భవిష్యత్సంతతి నుద్ధరించుట యుక్తము.

మామిత్రులగు శ్రీ ప్రతాప వేంకటేశ్వరకవిగారు ఉభయభాషావిదులు. మృదుమధురకవితాచణులు. వీరినిపుణత నీయవధానమంజరిలోని పద్యములు చాటుచున్నవి. ప్రజ్ఞాప్రదర్శనమునకుఁ దార్కాణముగా నీ యవధానమంజరిని లోకమునకు సమర్పించి యుద్గ్రంథరచనారూపమున శాశ్వతభాషాసేవగావింప మిత్రధర్మముగా వీరినిఁ గోరుచున్నారము.

"మదగజేయానకుక్" అనుసమస్యాపూర్తియు నింక నితరపద్యభాగములఁ బట్టిచూడ శ్రీరామకవిగారు ముద్దులాలుకు సులభశైలిలో రసోచితముగఁ గైతజెప్పనేర్పరులని తెలియుచున్నది. ఇట్టిబుద్ధిశాలిని కోల్పోవుటచే నాంధ్రలోకమునకు, జంటపోవుటచే శ్రీ వేంకటేశ్వర కవిగారికి లోపము వాటిల్లినదని చెప్పకతప్పదు.

ఇప్పటికిఁ జాలతడవయ్యెనని పాఠకలోకమున కీయవధానమంజరీసుగంధగ్రహణమున కవకాశము గల్పింప నెంచి విరమించుచున్నారము.

భాషాసేవకులు,
శేషాద్రిరమణకవులు,
శతావధానులు.

నందిగామ,
1-12-26

విజ్ఞప్తి

పాఠకులారా!

మన్నివాసమగు గుంటూరుమండలములోని మన్నవగ్రామమున జన్మించి అచ్చటి కనతిదూరమునఁగల 'పెదనందిపాడు'అను గ్రామమునకు దత్తుఁడుగఁజనినట్టియు నా కా బాల్యస్నేహితుఁడైనట్టియు కొన్ని అవధానములలో నాకు సహవర్తియయినట్టియు మత్సహాధ్యాయియగు బ్రహ్మశ్రీ రావూరి శ్రీరామకవిగారు దుర్మతి సం॥ చైత్రశుద్ధ తదియను స్వర్గస్థుడగుటచే తచ్చింతాభరమ్మున చక్రమువిఱిగిన మా అవధానరథమును మూలవైచి మత్కవితాకన్యకకు మానససరోవిహారమొసంగి విజయవాడలో నొకచో నొకయుద్యోగినై కాలక్షేపమొనర్చుచుంటిని. ఇటీవల కొందఱుమిత్రులు ప్రోత్సహించుటచే మధిర, రేవిడిచర్ల శతావధానములొనర్పుటయు నీగ్రంథము ప్రకటించుటయుఁ దటస్థించినది. "ఎంతఁజర్చించినను పద్యమంత సారవంతమగుగాన నిలుకడవలయుకృతికి' అని అప్పకవిమహాశయుడు చెప్పినదానికి భిన్నమగునట్లు అవధానము చేయునప్పుడును నాశుకవిత్వమల్లునపుడును శబ్దసౌష్ఠవమును, రసవిచారణయుఁ జేయవలనుపడకుండుట తత్తత్కవివర్యులకును పండితులకును అనుభవైకవేద్యమునగుట ఇందలి పద్యములు నీరసములుగానుండుట నిర్వివాదాంశమయినను పృచ్ఛకులు కోరెడు కఠినప్రశ్నములును వానికి సద్యస్కాలముననే పద్యరూపకముగ ప్రత్యుత్తరమిడునట్టి బుద్ధివిశేషమును ఇందు బుధులుతిలకించి హర్షింతురనియే యీ గ్రంథమును ప్రకటించుటకు ముఖ్యకారణము.

ఈ అవధానములొనర్చుటఁగాంచి కొందఱు యుపాసనాబలమనియు కొందఱు అభ్యాసవశమనియు కొందఱు బుద్ధిబలమనియు కొందఱు పూర్వజన్మసుకృతమనియు మఱికొందఱు దీనికి కొన్ని గుర్తులుండుననియు నిట్లే యనేకు లనేకరీతులుగ భావించెదరుగాని నాయనుభవమునుబట్టిచూడఁగ దీనికి విస్తారమగు కవితాధోరణికలిగి జ్ఞాపకశక్తి బాగుగఁగల ప్రతివారును చేయవచ్చుననియే తోఁచుచున్నది. మా ప్రార్థన పద్యములలో చాలవరకు పార్వతీస్తవముగాఁ జెప్పియుండుటచే మమ్ముల చాలమంది "మీరు కాళీయుపాసకులా" యనుచు నడుగుచువచ్చిరి. అందులకు మేము "మా యవధానములకొఱకు ఆమె భక్తులము కాము, మాజన్మతరించుటకై పూజించు శ్రీ కాళీపదసేవకుల"

మనుచు యథార్థమును వచించుచు వచ్చితిమి. నామిత్రులగు చింతలపూడి రాజగోపాలరావుగారు యుపాసనలనంతగనమ్మువారు కాకుంటచే నట్టులనడుగక "యీయవధానమునకేమైనా ప్రక్రియలున్నవా" యనుచు నడుగుచు వచ్చిరి. వారేగాక వారిమిత్రులగు జమలాపురపు నారాయణరావుగారిచేకూడ నడిగించిరి. ఈవిషయము 108 పేజీలో చూడనగు. ఈవిషయమున అవధానప్రసక్తిలేని కీ॥ శే॥ కొమఱ్ఱాజు వేంకటలక్ష్మణరావు ఎం ఏ మొదలగువిద్వాంసులు తమగ్రంథములలో అవధానమునకు గుర్తులుండుననిలిఖించుట గణనీయము కాదు కాని సుప్రసిద్ధకవులును అవధానులునునగు నండగిరి వేంకటప్పయ్యగారు అవధానములకు గుర్తులుండునని తమ అవధానదర్పణములో వ్రాయుట చింత్యము.

నేనును శ్రీరామకవియు కలసి అవధానములఁ జేయుటకు ప్రారంభించిన నాటనుండియు శ్రీ రాజా మంత్రిప్రగడ భుజంగరావు పంతులవారి మందిరమునజరిగిన వివాహమున కేగినప్పుడుమాత్రము "వేంకటరామకవుల"మను పేరుననుంటిమి. అందువలననే శ్రీ హైమవతీపరిణయము (ఆధునికకవులజీవితము)అను గ్రంథమున మాయుభయుల నామములు పైపేరున ప్రకటింపఁబడినవి అప్పటినుండియు మా యుభయులనామములలో కొంతకొంతఁజేర్చి రామేశ్వరకవుల మను పేరున చాలకాలము సంచరించితిమి. అందువలననే మా అవధానములలో చాలవరకు నాపేరుతోనే ప్రశంసాపత్రికలివ్వఁబడినవి. ఈ పేరున నెవరో కవులుండిరని వింటిమికాని వారి గ్రంథములనుగాని వారినిగాని నేటివరకును నేను చూచియెఱుఁగను.

బ్రహ్మశ్రీ రావూరి శ్రీరామకవిగారితో కలిసి చేసినసభలకు * గుర్తుపెట్టితిని. తొలుతనుండియు నీ యవధానములను బ్రచురింపవలయునను మనోరథము లేకుండుటచే మా అవధానములలోని అన్ని పద్యములను దాచియుంచలేదు. కీర్తిశేషుఁడైన శ్రీరామకవియొద్ద ఈ అవధానములరికార్డు కొంతయుండిపోవుటచే యది నాకులభింపమి మా యవధానములలోని సంపూర్ణపద్యములను ప్రశంసాపద్యములను బ్రకటింపఁజాలనైతిని. నాయొద్ద నున్నవానినైనను గ్రంథవిస్తరభీతిచే చాలవరకు క్లుప్తపఱచి ప్రకటించడమయినది. ఇటుల పద్యములైనను కొన్ని వ్రాసి జాగ్రతపెట్టితినిగాని ప్రతిఅవధానసభలో విధాయకముగా చెప్పఁబడిన వ్యస్తాక్షరి, నిషిద్ధాక్షరి, దత్తాక్షరి, మొదలగువానిపై

చెప్పఁబడిన పద్యములనంతగా మేము గణింపకుండుటచే ఇత్తఱి కొలఁది అవధానములలోని వైనను ప్రకటింపఁజాలనైతిని. ఘంటానాద, పుష్పగణన, చదరంగ, పురాణవిషయముల నిచటఁజేర్కొనుటయే అనవసరమని తోఁచెడిని. ఈ ప్రకటించిన పద్యములలోకొన్ని ధారణామూలమున సేకరించినవగుటచే ఆ యా విషయములఁ గొంత మార్పుఁగలిగి యుండవచ్చును. కాని అడిగినప్రశ్నయు, వృత్తము, యతిప్రాసాదులు మార్పుఁజెందియుండవనియె నాదృఢాభిప్రాయము.

భాషాభిమానులును కవులును, పండితులును మాపై రచించిన ప్రశంసాపద్యము లా యా యవధానములక్రింద ముద్రింపించియుంటిని. ఈప్రశంసాపద్యములఁ బ్రకటించుకొనుట నామనస్సునకు హేయముగఁ గనుపించినను కొందఱినియాచించి ప్రశంసాపత్రికలఁ వ్రాయించుకొని ప్రకటించుకొను యపాత్రపుకవుల ప్రకటనలవలెగాక మాపైనిగల సంపూర్ణవాత్సల్యముచే నయాచితముగా సగౌరవముగ నొసంగినవాని నేలత్రోసివేయఁజాలయునని వాని నేమాత్రమును సవరింపక యథారీతిగనే ప్రకటించితిని.

నైజాము రాజ్యములోని ప్రతిపల్లెయు పట్టణమును భారమని దలంపక సంచరించి అందుగల శాసనములను, అముద్రణస్థితిచే చెదల పురువ్వుల కాహారమై నానాటికి నామావశిష్టమగుచున్న ఉత్కృష్టగ్రంథముల నొకసహస్రమునకుపైగా సేకరించి భాషాసతి కమూల్యాలంకారమొనగూర్చునట్టియు విక్రమోర్వశీయాది ప్రబంధకర్తలును శతావధానులునగు శ్రీమాడ శేషాద్రిరమణకవులు నాపైగల విశేషమిత్రవాత్సల్యతచే నాగ్రంథమునకు విపులమగు తొలిపలుకువ్రాసి నాపొత్తమునకు శోభకూర్చినందులకు వారికి నే నెంతయుఁ గృతజ్ఞుఁడను.

ఏతద్గ్రంథముద్రణమునకై వలసినంత ద్రవ్యమును సాయముచేసి సర్వదా మచ్ఛ్రేయోభివృద్ధికై అభిలషించు శ్రీ చింతలపూడి రాజగోపాలరావుగారికి వినయపూర్వక వందనము లర్పించుచున్నాఁడను.

ప్రూఫుల నెంతశ్రద్ధగపరిశీలించినను ప్రమాదవశమున తప్పులు కుప్పతెప్పలుగఁ బడినవి. వానిలో కొన్నిమాత్రము సవరణపట్టికలో గ్రంథము చివరఁజేర్చితిని. నీరక్షీరమరాళన్యాయమున ఇందలిదోసములు పరిత్యజించి గుణములనే పండితమండలి గ్రహించుగాక!

—ప్రతాప వేంకటేశ్వరకవి.

విషయసూచిక

శ్రీ బాలాత్రిపురసుందరీదేవ్యై నమః

అవధానమంజరి

తెనాలి

(అష్టావధానము)

రాక్షసస౦॥ చైత్రశు॥ నవమి గురువారము (25-3-1915)

— ప్రార్థన —

శ్రీ సీతాసతియుఁ సహోదరులు కూ•ర్మిఁ బార్శ్వభాగమ్ములఁ
భాసిల్లం బవనాత్మజుండు చరణ•ద్వంద్వమ్ముపై వ్రాలి నీ
•కై సాష్టాంగమొనర్చుచుండ కడువే•డ్కఁ బట్టభద్రుండవై
ఆ సాకేతము నేలినట్టి రఘురా•మా! త్వత్కృపఁ జూపుమా!

చం॥ నలువకు రాణివై నతజ•నంబులకుఁ సురభూరుహంబవై
కళలకునెల్లఁ దల్లివయి • కల్మి నెలంతకుఁ గూర్చు ముద్దుకో
డలవయి విశ్వనాథునిప•డంతికి నెచ్చెలివై చెలంగు యో
పలుకువెలంది! యీసభ న•పారకృపన్ విజయమ్మొసంగుమా!

చం॥ కరమనురక్తి నిత్యమును • కైతరచించుటఁ జేసి ధారకుఁ
కొంతఘటిల్లకున్న నిది • నూతనమౌటను నేఁడు ధారణా
గరిమకు సంశయించెదను • గావున నీయవధానమందు త్వ
త్కరుణను జూపుడుఁ జయము • కల్గునటుల్ పొనరించుమంబికా!

ప్రారంభము.

శ్రీరామచంద్రుఁడు

కం॥ జనకునియాజ్ఞను దలనిడి। వనములకుఁ బోయి మౌని•వరులసపర్యల్
ఘనముదమున నీవందవా। జనకజతమ్ములతోడ • సతతము రామా!

ఆంజనేయ స్తవము.

మ॥ వనధిన్ దాటి సురారివాసమయి సంప్రాప్యమ్మునై పొల్చు లం
కను వైదేహియె పెక్కుబన్నములచే ♦ గగ్గోలుచెందంగ రా
మునివృత్తాంతముదెల్పి జానకికి సమ్మోదమ్మునుం గూర్చియుం
డిన వాతాత్మజు నాంజనేయుని సదా ♦ డెందమ్మునం గొల్చెదన్.

శంకరస్తుతి.

శా॥ అంగంబెల్లను బూదిపూసి కుహనా వ్యాపారముల్ బూనెదో
శృంగారం బెలుగంగలేని మునిగా! ♦ సెబాసు! అట్టైనచో
గంగ న్మౌళినిఁదాల్చు టేలయని శృంగారంబుగా నార్య ప
ల్కంగా నవ్వెడు శంకరుండు మనకుం గల్యాణముల్ గూర్చుతన్

సర్వేపార్టీనిగూర్చి

సీ॥ ఎండకన్నెఱుఁగకే ♦ యెసఁగుచుండునరుండు
పంచాగ్ని మధ్యవసించునటుల
అలరులసెజ్జపై ♦ నత్తమిల్లునరుండు
గులకరాలను పండఁగలిగినటుల
అనుకూలవతియైన ♦ యాలుకల్గునతండు
కులటచే మొత్తించు ♦ కొనినయటుల
మృష్టాన్నకలనచే ♦ తుష్టిఁజెందునరుండు
శుష్కోపవాసియై ♦ సుక్కినటుల
గీ॥ సౌఖ్యముగనున్న ప్రాణంబు ♦ సంకటముల
పాలొనర్చెడి యీసర్వేపార్టిలోనఁ
జేరుచుందురు కొందఱు ♦ శ్రేష్ఠమనుచు
"చదువుకొనట్టివారికి ♦ సర్వెయనరె."

శ్రీ గిరిరాజు వేంకటరత్నముగారు.

సీ॥ తననాశ్రయించుచో ♦ నెనరూని ఫలమీయఁ
గల్గును కల్పవృక్షమ్ము పగిది
హితవితానముఁగాంచి ♦ కుతుకమ్ము వహియించి
వారికోర్కులు నెరవేరఁజేయు
తలిదండ్రులను మోద జలరాశిలోఁదేల్ప
భక్తుఁడై వారల ♦ పజ్జనిలచు
తనతోడియుద్యోగులను దారకావళి
దరిఁబొల్చు కుముదబాంధవునిరీతి
గీ॥ జ్ఞాతులెల్లరు నాత్మవంశమ్మునకును
వాసినింగూర్చెనంచును ♦ బ్రస్తుతింప
వరలుచుండె శ్రీగిరిరాజవంశమునను
రసికజనవర్తి వేంకటరత్నమూర్తి॥

అవధానాంతమునఁ జెప్పినది.

ఉ॥ చేయఁగలండొ లేడొయని ♦ చిత్తమునందున సంశయించు వా
రీయెడ మేలుమేలనఁగ ♦ నీసభయందు జయమ్ముగల్గ నా
పై యొనలేని ప్రేముడిని ♦ వాగ్గరిమంబు నొసంగినట్టి కా
త్యాయని! యింకతోడుపడుమా! యవధానములందు నిట్టులన్.

నెల్లూరురైల్వేస్టేషనునకు శ్రీ॥ వేం॥ రత్నముగారువచ్చినప్పుడు చెప్పినవి.

మ॥ మిడియెండన్ దనువెల్లడస్సి వదనోన్మేషమ్ము వోవంగ నె
క్కుడు దూరమ్మును భారమంచు మదిఁగొంకున్ జంకులేకుండ ని
క్కడికిన్ వేంకటరత్న వచ్చితివె! నిక్కంబైన మిత్రుండవా
క్కడ వీవేయని నెంచెదన్ విహితవర్గంబందు నీనాఁటికిన్॥
మ॥ ఉదయంబాదిగ నిన్నుఁగాంచుటకునై ♦ యుత్సాహముం జెంది యి
య్యదనందున్ నయనోత్సవమ్ముగను నీదౌ రూపుఁగన్గొంటి చె
ప్పదనో చెప్పఁగలేనొ మేల్ కవిత రప్పించెన్ నినుంజూపె నూ!
సదయన్ వేంకటరత్న మిత్రుఁడు ప్రశస్తంబైన నెల్లూర్ పురీ!

శ్రీరామ నవమి:—ఈ నెల 25 వ తేదీని శ్రీరామనవమి మహోత్సవ దినంబున తెనాలిలో సర్వేఆఫీసురైటరుగా నగు శ్రీగిరిరాజు వేంకటరత్నంపంతులు గారి మేడమీద శ్రీరామభజన మొదలైన భక్తిసూచకములైన చర్యలు జరిగిన పిమ్మట రామచరిత్రసంబంధమైన చర్యలు కొన్ని మన్ననవాస్తవ్యులయిన ప్రతాప వేంకటేశ్వర్లు గారి అష్టావధానరూపకంబుననున్న అచ్చట స్వామిని సేవించుటకువచ్చిన ఆర్యులకు ఆహ్లాదజనకంబులైయుండె. శ్రీరామకరుణను యీ నూతనకవికీర్తి వర్ధిల్లుగాత! తుదకు నాకుపురఁగూడ కొన్నిపద్యములు చెప్పిరి. వ్యస్తాక్షరి మొదలగునవి చక్కఁగ నిర్వహింపఁబడెను. సభ జయజయధ్వానములతో ముగిసెను. అని కో. తిరుమలరావుగారు వ్రాయుచున్నారు. —ఆంధ్రపత్రిక. రాక్షస॥ చైత్ర శు ౧౮ మంగళవారము.

ముత్తుకూరు

(అష్టావధానము)

రాక్షస సం॥ నిజవైశాఖశుద్ధవిదియ ఆదివారము (16-5-1915.)

ప్రార్థన

ఉ॥ నీజనకుండు నీజనని • నిన్గనినట్టులె నన్నుఁగూడ న
వ్యాజకృపారసమ్మున నహర్నిశలుం దిలకించుచుండి రా
యోజను నీవుఁగూడఁ గృప • యుంచినచో నవధానసత్సభా
రాజి జయమ్ముఁ గాంచెదఁ దిరమ్ముగఁ బ్రోవుమి విఘ్ననాయకా!

మ॥ ధనసంపాదనమేమి లెక్క యశమందంగోరి ముత్కూరి ప
ట్టణమం దిష్టవధానసత్సభ నిరాటంకమ్ముగన్ జేయ నా
మనమందుం బ్రమదంబుఁ గల్గెడిని అంబా! దుర్గ! కాత్యాయనీ!
యనుకంపామతి నెట్టులో మెదో శరణ్యంబంటి త్వత్పాదముల్.

శా॥ మేజస్ట్రేటుఁ దదానుయాయులు సముత్సేకమ్మునన్ వచ్చుటన్
ఓజశ్శ్రీలనునొప్పు రెడ్డికులవర్యుల్ కూర్మి విచ్చేయుటన్
సాజంబై కవితావధూటి నను నిచ్చల్ బాయకుంటన్ సభా
భ్రాజిష్ణుత్వము నాకుఁ గల్గుటను భావంబిప్పు డుప్పొంగెడిన్

ప్రారంభము.

(సమస్య) సత్యసంధుండు వర్ధిల్లు సౌఖ్యముగను.

సీ॥ కలిగె ధనంబంట • కలలోనివార్తయై
రాజ్యసర్వస్వంబు • పూజ్యమైన
కట్టను కోకకై • గతిమాలిపోయిన
కడుపార నన్నంబు • గలుగకున్న
పడఁతిని పెరవారికానిసఁ జేసిన
కాటికిఁ గాయ నౌకరిగనున్న
గాధేయుఁ డొనరించు బాధ లగ్గలమైన
సుతుని మృతిం గాంచి • సుక్కియున్న

గీ॥ మృష వచింపక మునులచే • మెప్పుఁగాంచి
అఖిలశుభములఁ గాంచఁడే • అతఁడు పిదప

సాంద్రయశుఁడైన శ్రీహరిశ్చంద్రుఁ డటులె
(సత్యసంధుండు వర్ధిల్లు • సౌఖ్యముగను)

(సమస్య) పండితసార్వభౌములిల భాసిలుదుర్ విభవాభిరాములై.

ఉ॥ మొండితనమ్ము గల్గి ధనముం దనప్రాణముగాఁ జూచి భూ
మండలమందునున్న చెడుమానిసిపజ్జకుఁ బోక దానక
ర్ణుండని పేరుఁ గాంచిన జనుంగని యాతనియందఁ జేరి మా
పండితసార్వభౌము లిల • భాసిలుదుర్ విభవాభిరాములై.

అసమానకోదండుఁడైన రాజెవఁడు?

సీ॥ పసితనమ్మునె మౌని • వచ్చి పిల్చిన నేగి
యాగమ్ము కాచిన • యనఘుఁడెవఁడొ
భూమివల్లభులు సుంతఁ • గదలింపఁగాలేని
హరువిల్లువిఱిచిన • యధిపుఁడెవఁడొ
జనకునియాజ్ఞచే • వనసీమలకు నేగి
దనుజులఁ జంపిన • ఘనుఁడెవండొ
కోఁతులమూకచే • సేతువు నిర్మించి
వారాశిదాటిన • శూరుఁడెవఁడొ

గీ॥ రావణుం బరిమార్చిన • రాజెవండొ
యట్టి యసమానకోదండు • డైన నృపతి
దశరథేశ్వరసూనుండు • ధరణిసుతకు
వల్లభుఁడు రాముఁడే యింకెవ్వాఁడు గలఁడు.

ప్రాతఃకాలపు సముద్రతరంగములు.

చ॥ అలర సమీరడింభములు • నల్లన వీచుచునుండఁ జూడ నిం
పులు గులుకంగ నెమ్మదికి • మోదముగూర్చఁగఁ జాలుగాని యా
కలిమి నెలంత తాను కలకాలము చంచలతన్ జరించు న
ట్టులవడె చంచలత్వము తదంబుధిఁ బుట్టు తరంగపంక్తికిన్

దరిద్రము.

ఉ॥ చావుఁదలంప నొక్కనిముసమ్మున బాధనొనర్చుఁ గాని ధా
త్రీవలయమ్మునం గలుగు • తీవ్రపుబాధలలోని కెల్లఁ గ

ప్లావహమె మనోవ్యథ కజస్రము చేయనియాలవాలమై
జీవములుండుదన్క పెనుచింతలముంచు దరిద్ర మారయన్.

(సమస్య) సిరితోఁ బుట్టునకీ గుణమ్ములనఁగా సిద్ధమ్ము గావే భువిన్

మ॥ అరవిందమ్ముల నేచుచుండుటయు కామాంధమ్మునన్ జారుఁడై
గురుపత్నీగమనంబొనర్చుటయు లోకుల్ నిందసేయన్ నిశా
చరుఁడై పాంథులబాధపెట్టుటయు యక్ష్మవ్యాధి క్షీణించుటల్
(సిరితోఁ బుట్టునకీ గుణమ్ములనఁగా ♦ సిద్ధమ్ము గావే భువిన్.)

(సమస్య) స్వాగతమొసంగు మనకు నీచల్లగాలి.

తే॥ గ్రీష్మతాపమ్ము నెటులో భరించుకొనుచు
నుదయమాదిగ కష్టించు ♦ చున్న మనము
వనధితీరమ్మునకు నిటుల్ ♦ వచ్చియుంట
(స్వాగతమొసంగు మనకు నీ ♦ చల్లగాలి.)

అవధానమధ్యమున జెప్పినది.

చం॥ మఱపును జెందనీక యనుమానము సుంతజనింపనీక యే
నెరసులుగల్గనీక కడు ♦ నీరసధోరణిఁ గల్గనీక ధీ
వరులు సెబాసటంచు కవిపార్థివులెల్ల రయారెయంచు న
బ్బురముగఁజూడ నెంతయును ♦ పోఁడిమి నాకొనగూర్పు మీశ్వరీ!

అవధానాంతమునఁ జెప్పినది.

ఉ॥ గ్రామమునందు మేల్మణివకాండ్రను భూరిధనాఢ్యులైన భూ
స్వాములు వచ్చిరిడ్డ కవి ♦ వచ్చెనటంచిట నాలకించి యీ
ప్రైమరిపాఠశాలగురువర్యులుకూడ సహాయమైరి నా
కేమికొ అంత లోకజననీ! యొనరింపకపోరు సాయమున్

బెజవాడ పట్టాభిరామరెడ్డిగారు, బుచ్చిరెడ్డిపాలెం, నెల్లూరుజిల్లా.

సీ॥ కవినాథు శ్రీనాథు ♦ గౌరవించియుఁ గాంచె
వాసిని వేమభూపాలరెడ్డి
వందలు వేలుగఁ ♦ బ్రాజ్ఞులఁబోషించి
వన్నె గాంచెను వనపర్తి నృపతి

తిరుపతివేంకటేశ్వరులాది కవుల చే
కొని కొనెయశ మాత్మకూరుప్రభువు
కోప్రింపుకవులను ♦ గూర్మిచేఁగాంచుట
శోభగాంచితివి పట్టాభిరామ

గీ॥ ఇంక గద్వాలనృపుఁడు తా ♦ నింతమంది
కవులఁబోషించెననఁగ లెక్కయును లేదు
యాదినుండియు సుకవుల ♦ కరయ వేల్పు
గిడ్డుగారె మీవంశంపు ♦ రెడ్లవారు.

గీ॥ కవులపాలిటి కల్పవృక్షంబవనుచు
మహివరుల కెల్ల మస్తకమణివటంచు
వేడ్కవచ్చితి కవిత వినిపింపఁదలఁచి
శోభన గుణాభిరామ! పట్టాభిరామ!

మ॥ శరణన్నన్ బరిపంథినైనఁ గడువాత్సల్యంబునన్ బ్రోవ శా
స్త్రరహస్యమ్ము తెలుంగుపండితులకున్ ♦ సత్కారముల్ జేయ పే
దరికమ్మున్ గనుబంధుమిత్రులకు నాధారమ్ము కల్పింప నె
వ్వరు దక్షుల్ బెజవాడవంశజులెకా ♦ పట్టాభిరామాభిధా!

గీ॥ దూరదేశమ్మునాక యుదారగుణుఁడ
వనుచు నాలించి యిటకు ప్రయాసమనక
వచ్చినాడ నిఁకెట్టిసపర్యలిడెదొ
రమ్యగుణదీప! పట్టాభిరామభూప!

నివాసగ్రామము తెల్పుమనినపుడు.

సీ॥ నైషధకావ్య సంధానధౌరేయుఁడౌ
శ్రీనాథునినివాసమైన సీమ
ఆశుకవీశసింహము ♦ లంచుఁ బేర్వడ్డ
కుండిన కవిహంస ♦ లుండుసీమ
భక్తులు వేడ నైశ్వర్యయుక్తులఁ జేయు
అల్ల కోటీశ్వరుం ♦ డలరుసీమ
అరిభయంకరులౌచు ♦ నలరారు రెడ్లచే
పరిపాలన మొనర్పఁ ♦ బడినసీమ

గీ॥ వినుతిఁగాంచిన యాకొండవీటిసీమఁ
గలుగు బాపట్లతాలూకఁ గ్రాలుచుండు
వేదవిదులగు విప్రసంవిలసితంబు
మన్నవపురంబు నాది సంస్మార్యవర్య!

మీరు చెప్పినపద్యములోని మూఁడవచరణమునకు మీరు భక్తులుకారాఅని ప్రశ్నించినందుకు,

ఉ॥ సంచితలబ్ధదోష మది జన్మశతమ్ములకైన దాటరా
దంచువచించు ప్రాజ్ఞనివహమ్ము వచస్థితినో మరేటికో
అంచితమైనరీతి కడుపారగ నోగిరమారగించ తా
దంచు లిఖించె నాకు చతురాననమూర్తి యదేమిపాపమో!

ప్రసంగవశమునఁ జెప్పినవి.

మ॥ సరిగంచుల్ గలకండువాలఁబయి నాసల్ భాయఁగాఁజేసి మం
చి రుచుల్ గల్గిన పాయసాన్నములపై చిత్తంబు వోనీక యు
ద్దిర! జీవమ్మనుగల్గి లేనిదగురీతిన్ సల్పుచున్ దుఃఖసం
భరితున్ జేసెడిదేమి లేమిడియెనూ పట్టాభిరామాభిధా!

మ॥ చిఱుతప్రాయమునుండి సజ్జనులతో స్నేహమ్ములంజేసి శం
కరపాదాంబుజచింతలన్ మెలఁగు భక్తశ్రేణినింగూడ దు
ర్భరకష్టంబులలో మునుంగగ నొనర్పంజాలుచున్ దుఃఖసం
జ్వరసంపీడితుఁజేయు లేమిడియెనూ పట్టాభిరామాభిధా!

దొడ్లా వేంకటరామ.రెడ్డిగారు, బుచ్చిరెడ్డిపాలెం.

ఉ॥ అంచితలీల సత్కథ లహర్నిశలుం గడుభక్తితోడ నా
లించుచునుండి మాదృశుల లేమిడిఁబాపఁగఁబట్టి నిన్నుద
ర్శించ శుభోదయమ్మగుట చిత్రమె మత్కవితావిధాన మీ
క్షించఁ దలంపుమీ హృదయసీమను దొడ్లకులాబ్ధిచంద్రమా!

మ॥ అలగీర్వాణములోన నాంధ్రమున కావ్యమ్ముల్ పఠింపించి మం
జులవాణిన్ సమకూర్చి నాదు సుకృతస్తోమమ్మనం దానె యి
ట్టులఁ దోడ్తెచ్చెఁ గవిత్వపుందరుణి యొట్టోదీని ప్రేమించి కా
న్కలసంతోషమొనర్చి పంపుమిఁక వేంకటార్యభూపాలకా!

బ్ర॥ వేలూరి నాగయ్యగారు ఈపూరు, (నెల్లూరుజిల్లా).

మ॥ అలతెన్నాలిని యుష్మదీయకవితావ్యాహారదక్షత్వ మిం
పలరన్ వేంకటరత్నమెంతయును గొండాడన్ భవద్దర్శనం
బు లభింపంగలమార్గమెట్టని సతమ్మున్ యోజఁగావింపఁగాఁ
గలిగెన్ దావకదర్శనం బిటుల నాగయ్యార్య సుధీరత్నమా!

మ॥ అవధానంబొనరించి మామక కవిత్వాడంబరంబింత జూ
పి వినోదమ్మొనరింపనుంటి కవులై విస్తారభూస్వాములై
కవులం బాలనసేయకున్న నిఁక మాకష్టమ్ములాలించి గౌ
రవముంజూపెడువారలెవ్వరు? కవీంద్రా! భవ్యనాగేశ్వరా!

మ॥ కవులౌవారు కవీంద్రసన్నిధిని కాన్కల్ గొన్న నొఁగాక భూ
ధవదత్తంబగు విత్తముల్ గొనుట చిత్రంబౌనె యిట్టంట నే
నవలేపమ్మనఁగాదు; నీదయిన యవ్యాజానురాగంబు భా
గ్యవిశేషమ్ముఁగంగ సేయుటకె; నాగయ్యార్య! సుహృచ్చంద్రమా!

ముత్తుకూరు.

(శ్రీయుత పట్నం వేంకటసుబ్బారెడ్డిగారు తమబావమఱది యగు రామచంద్రారెడ్డిగారి వివాహసమయమున ఆహ్వానింపఁగా వెళ్లినప్పుడు చెప్పినవి.

మ॥ సరసత్వమ్మునుగల్గి గ్రంథరచనాసామర్థ్యముంజెంది భా
స్వరఁతన్మ కరుణాకటాక్షులగుచున్ వర్ధిల్లునీకోర్కె ని
త్తరి నేవచ్చుట నీదుస్యాలకుని సద్వైవాహికంబందు స
బ్బురమౌయాశుసభన్ ఘటింపుమముదమ్మున్ గాంత్రుమీబందుగుల్

మ॥ ప్రథమమ్మౌ తమ కీపురమ్మనను శుంభల్లీల మేస్త్రీటుగా
రధికారుల్ పలువురంది తత్సభను సేయంజేయ మీ కామనో
రథమింకేటికియంచుఁ బల్కకుమిఁకన్ ద్రవ్యంబునన్ లక్షకే
యధికారిత్వము గల్గియుండుట వయస్యా! మత్సభన్ గూర్చుమా!

(ఆశుసభలోని కొన్ని పద్యములు)

ఉ॥ చూడ విచిత్రమై నుడువ ♦ సూరిజనస్తవనీయమై కడుం
బోఁడిమిఁగల్గుధీరులకుఁ ♦ బుట్టిలునై సిరి కాలవాలమౌ
మేడ సమస్తపండితు ల♦మేయముదమ్మున నాలకింప నే
నీడ కవిత్వమల్లుటకు ♦ నెంచితియి వచ్చితి నీపురమ్ముకున్.

గీ॥ పారదపుబుడ్లు నక్షత్ర♦పంక్తిగాఁగ
గాలిగుమ్మటమ్ములు గ్రహ♦గణముగాఁగ
ప్రేక్షకావళి గీర్వాణ♦వితతిగాఁగ
ప్రథితగాయకి యీకాంత ♦ రంభ గాఁగ
సభకునాథుండు పాకశా♦సనుఁడుగాఁగ
పూలపాల్కి విమానమ్ము♦పోల్కిఁగాఁగ
వరలుచుండుటఁ జేసి యీ ♦ భవన విభవ
మింద్రభవనమ్ము నకుమించె♦ యెంచిచూడ॥

శ్లో॥ కరే ధర్మశైలః పదే శర్మరాశిః । స్వకాశే ధనేశ శ్శుభారోహం సుధాంశుః
సహాయో దపాయాచ్ఛివా యస్య జాయా । సదావ స్సభావ శ్శివశ్శాస్త్ర సామా॥

ఉత్పలమాలిక.

ఇమ్మహి శాస్త్రసమ్మతి న♦హీనగతిన్ యజనాది కర్మకాం
డమ్ము భజింపుచుండి నళి♦నచ్ఛదనస్థిదచ్ఛ మేఘపు
ష్పమ్ములఁబోలె తత్ఫలము ♦ బ్రహ్మము చేరిచినట్టివారు వే
దమ్ముల ధర్మశాస్త్రములఁ ♦ దాలిమి నేర్చి తదర్థ వేవచి
తమ్మున వేదమూర్తులయి ♦ తత్త్వమెఱింగినయట్టివారు ప
త్యమ్ము శమమ్ము సామ్యములఁ ♦ దాల్చినవారు రమేశ పాదప
ద్మమ్ముల కిమ్ముగాఁగ మది ♦ ధన్యతఁ బొందినయట్టివారు కా
వ్యమ్ములు నాటకమ్ములు మ♦హామతి నేర్చినవారు నూరు ప
ద్యమ్ములు నైన వేఁకమెయి ♦ సర్థఘటిన్ స్ఫురదాశుధారతో
ద్యమ్ముగఁ బల్కువారు ఘన♦తాపసతారిజనౌఘ కాంతుల
బ్రమ్ముగఁ దీర్చువారు సభ♦లందిటువంబడి వే శతావధా
నమ్ములొనర్చి యర్చనల ♦ నవ్యదుకూల చిరత్నరత్న హే
మమ్ముల నగ్రహారముల ♦ మాన్యములం గడునొందినారు మీ
రిమ్మని వేఁడఁబోరు మఱి♦యిచ్చినఁ గాదనఁబోరు శాస్త్రభా
వమ్ము నెఱింగి లోకము స♦వశ్యము వశ్యము జేయుశక్తులం

ఉ॥ కాంచుటచేత నేత్రములు ♦ గర్వముదాల్చె నదేలయన్న వీ
క్షించఁగలేదు మున్నెపుడు ♦ చెల్వల నింతటిసోయగమ్ము నా
లించుటచేత మచ్ఛ్రుతులు ♦ లీనము తచ్ఛ్రుతులందు నందె వ
ర్ణించఁదరంబె మాదృశుల ♦ కీజలజాక్షుల గాననైపుణిన్.

ఉ॥ సాధన చేసిచేసి విల♦సన్మృదుసంగతి పాడలేని వా
రీధరణిన్ సభాస్థలుల ♦ నెన్నిఁటనో కనిపింతురిగాని నీ
వో ధనకోటి! పిల్చినను ♦ నొయ్యన శ్రావదియేలయన్న వి
ద్యాధనకోటివీవు సరి♦యాదురె నీ కితరుల్ కళావతీ!

దిమ్ము! ప్రతాపవేంకటక♦వీశ్వర! మిత్రము వేంకటరత్నముక్త
రమ్మని మిమ్ముఁ బ్రార్థన మొ♦నర్పఁగ వేడుక ముత్తుకూరు గ్రా
మమ్మునకుండి నెయ్యమున♦మమ్ముఁ గనుంగొన సాధుపూర్వపు
ణ్యమ్మున మీ భవత్కృపనొ ♦ నాయిలుఁ బావనభూమిఁ జేసి మి
త్రమ్ముగ నన్నుఁ గైకొని స♦దబ్జలదస్ఫురదాశుధారప
ద్యమ్ములఁ జెప్పి నాపయి ము♦దమ్మున సత్సభ నేయు నంతరా
యమ్ము ఘటిల్ల నల్లనఁ బ్రి♦యామనుఁ దలంపు సహస్రయామ గా
నమ్మొయిపుచ్చి ప్రొద్దున న♦యమ్మున నమ్మతి ముత్తుకూరికిన్
బిమ్మటవోయి యచ్చటను ♦ బెండ్లిసభన్ నను బిల్చెదంచు స
త్యమ్ముగ నాడితప్పితిగ♦దా యది వేంకటరత్నమయ్య! దో
షమ్ముగఁగాక నీమదియె ♦ సఖ్యముఁగల్గినవార లెంతదూ
రమ్ముననున్ మనమ్ములఁగ♦లంగు; కురంగకలాంఛనుండు దూ
రమ్మున నున్నఁ దత్కళల ♦ తామరకంగనె అట్లుకాక ద్ర
వ్యమ్మున నైన చెల్మిగదు♦వమ్మున కిమ్ముగ గాని సుంత ని
త్యమ్మనరాదు మీమొఱఁగ ♦ వట్టివి నెట్టివి లేవు నాపయిన్
ఇమ్ముగ ప్రేమచేత లిఖి♦యించితి వార్యుఁడ సంతసించితిన్
కమ్మని నీదుకమ్మ వడిఁ ♦ గన్పడి నాదుమనమ్ములోని ని
క్కమ్ముగుకూర్మి సఖ్యమొస♦కమ్మున నమ్మఁగఁ జేసె నీదునే
మమ్ము కరమ్ము దల్పి గరి♦మమ్ము నవ్రాసిన యేకవింశప
ద్యమ్ముల జాడజాడ కవి♦తాపనితావుణి తానెనిమ్నఁ బ్రే
మమ్మునఁ బొందనున్న నిటు ♦ మాటకుమాటకు వృద్ధికావహా
కమ్ము రసం బలంకృతివి♦కాసము మాధురి శయ్యపొందు నం
దమ్మును గల్గునట్లుగ ము♦దమ్మున నిచ్చట నాదుమిత్ర ర
త్నమ్ములు నీదుకమ్మఁగని ♦ తద్దయు సద్దిరయంచుబల్కి చి
త్రమ్ముగ జద్విరయ్య అటు ♦ తావకబంధులు నాప్తమిత్రవ

మ॥ సమమై శారదకుంగుచంబులగు నా ♦ సంగీతసాహిత్యయు
గ్మమునన్ గానకళావిశేషమును వేడ్కన్ జూపి రాకాంత లిం
పుమెయిన్ సాహితి నేనుజూపితిని సభ్యుల్ మెచ్చ సత్కారమున్
ప్రమదంబొప్ప సమమ్ముగా నిడుమి సుబ్రాహ్మీ సుహృద్రత్నమా!

రమ్ము సుగమ్మైనమతి యా♦రాతులఁ గెల్వను విష్ణుఁ గొల్వ ధ
ర్మమ్ము ధనమ్ము గానము ది♦గమ్ముగ బల్వను కర్మ భక్తియో
గమ్ములనాది నెమ్మది యో♦గాదిగ గాక జనార్దనాంఘ్రిప
ద్మమ్మెద బాయకున్న యవ♦ధానమహోగ్రవనస్థలిన్ ప్రతా
పమ్మునఁ దేరి మార్దవపు ♦ భావములన్నియు లోనిమిడ్చి తీ
వ్రమ్మగు నాలుధారవడి ♦ ప్రాసగణమ్ముల ప్రాజ్ఞకుంభికుం
భమ్ములఁ జీరి శాకవిష♦మస్థల నేరికరమ్ము నందు దం
ధమ్మని గంట్రమోయ కవి♦తాపతియొప్పను లేక సౌకుమా
ర్యమ్ము గభీరభావము న♦లంకృతి సద్గుణరాజి సాధువృ
త్తమ్ములఁ గల్గి లక్షణయు♦తమ్ముగ నొక్కని పూరుషోత్తమున్
సమ్మతిఁ జేయుకట్టి బుధ♦సన్నుతయై సకలాతిథుల్ ప్రమో
దమ్మునఁ దేల దన్పెడు స♦దాస్యరుచిన్ సుపదార్థ హృద్యశా
కమ్మున నొప్పు నీ సమత♦గా నలుకొండు తెలుంగులందు శా
దమ్ములు మెట్టియున్నదని♦తల్చెద; నేనొక కార్యయోని స
ట్నమ్మున కేగి మాసమది♦నమ్ములు నచ్చటనుండి యున్న గే
హమ్మునఁ జేరినాడ నిట♦నందఱు బందుగు లాత్మమిత్రవ
ర్గమ్ము త్వదాశ్రితమ్ముల సు♦గమ్ముగ నిమ్ములనున్నవారు త
థ్యమ్ము భవత్కవిత్వ విన♦యత్వ సఖిత్వ గురుత్వ సంపదల్
మమ్ము క్షణక్షణమ్ము ముద♦మంద సుధాంబుధి వీచిజాలడో
లమ్మున నాడఁజేసె సఫ♦లమ్ముగదా యిది మైత్రికిన్ సుదూ
రమ్మవనున్న సద్గుణవి♦రాజితు సత్కవిపూజితున్ నినున్
నెమ్మదిఁ గాంచి భక్తిసువి♦నీతి నెయిన్ భవదంఘ్రినీరజా
తమ్ముల గొల్చుచున్ భవదు♦దారసుధారసధారలౌను ప
ద్యమ్ములవిన్కి యెన్నటికొ ♦ యంచు దలంచుచు నున్నవాడ కా
ర్యమ్ముల తొందరన్ నచట ♦ రామికి నన్ క్షమియింపుడయ్య వి
త్రమ్మ! మఱొక్కమాటటను ♦ రమ్మని వేడెదనయ్య దూరదే
శమ్ముగలాదె విద్దియలు ♦ చాలగ నేరిచి యారితేరి కా
వ్యమ్మవధానముల్ సలుపు♦వారికి సాదుకవిత్వమందు లో

మ॥ అమితోత్సాహమునన్ గవిత్వసభ సే♦యంజాలి విద్యావిధా
నములన్ జూపుటచే సదస్యులకు నా♦నందమ్ము కల్పించు నా
దు మనోభీష్టము దీరునట్టులుగఁ జే♦తుల్ మోడ్చి యీరీతి రా
ప్యము హేయంబని హేమమిచ్చితివి సు♦బ్రాహ్మీ! సుహృద్రత్నమా!

కొందఱు పరీక్షార్థము అత్యాశువులో కోరినది.

(నగరు, తగరు, తొగరు, వగరు, రామాయణార్థము.)

చ॥ *నగరులసౌరుమాని విపి♦నమ్ములకున్ రఘురాముఁ డేగుచో
తగరు మఱొక్క రీవిధము ♦ ధారుణిపాలనఁ జేయనంచు కెం
దొగరుచి కన్గవన్ గన వి♦నూతనబాష్పకణమ్ము లొల్కఁ బెన్
వగ రుచిలేని వాక్సమితి ♦ వాకొనుచుండె నయోధ్య నెల్లరున్.

పమ్ములు లెక్కకెక్కకను♦పట్టిన నాపయి కూర్మిచే క్షమా
హ్యమ్ములుగావె సత్కవిను♦తా! వినుఁ; తావకకీర్తి కాంతిపూ
రమ్ము చకోరికారసన♦లన్ మురపించి సుధాంశురుక్ప్రవా
హమ్మున నీప్రతాపము ద♦దాఖ్యరుముష్న చెలంగ దేశదే
శమ్ముల వైదుషీమహిమ ♦ సత్సభలన్ బుధులంగవంగ చి
త్రమ్ములుగాఁ జేయుదె ప్ర♦తాపకులార్ణవచంద్ర! నీదుపా
దమ్ములఁ గొల్చు నాగవసు♦ధావిబుధుం గరుణింపుమయ్య ని
క్షమ్మకు మారుకమ్మయిది♦గా మది నెంచకుమయ్య నీదుచి
త్తమ్మున నాపయిన్ గినుకఁ ♦ దాల్పకుమయ్య సతమ్ము నీదు నే
మమ్ము లిఖింపుమయ్య కవి♦మానితనీకు సహస్రశః ప్రణా
మమ్ములొనర్తునయ్య నను ♦ మర్వకుమయ్య హరిచ్చుగాత సౌ
ఖ్యమ్ము శుభమ్ము భాగ్యము చి♦రాయువు నిత్యము; చిత్తగింపుడూ!

ఈపూరు, నెల్లూరుజిల్లా,
26—8—1915.

ఇట్లు భవన్మిత్రుఁడు,
వేలూరి నాగశర్మ

కం॥ *ధీమంతుఁడ నీవిప్పుడు ♦ నీమమ్మున పల్పినట్టి నేర్పులకెల్లన్
యీమన సభవారలయెట ♦ హేమమ్మున పూజఁజేసి ♦ రెలమిన్ మిమ్మున్.
ఉ॥ ధారుణి జన్మమెత్తి మతి♦దార్ఢ్యము జూపఁదలంచి యెంతయున్
పారములేని వాక్సమితిఁ ♦ జాలఁగ బెంచి యశస్తులై తుదిన్

ఈమనిగ్రామం, గుంటూరుజిల్లా.

పృ॥ సీతారామయ్యగారడిగిరి. శీతాకాలములో సుఖ మెవఁడు?

మ॥ ఉరుసౌఖ్యప్రదవహ్నికీలకృతభా♦స్వన్మద్ధ్యాళితాంగాప్తి భా
స్వరయోగీంద్రమునీంద్రసంతతియు నై♦శ్వర్యాప్తి వారస్త్రీస్థబం
ధురకేళీగృహరా... కామినుల సం♦తోషమ్ములందేల్చు సుం
దరులౌ వారు సుఖింతురీ శీతమున సీ♦తారామ విద్వన్మణీ!

కృష్ణానదీ స్తవము.

మ॥ పతితుల్ పావనులై విరాజిలనొనర్పన్ దక్షయై కాంచన స
ప్రీతియై పంకవిహీనయై విమలయై ♦ భాగీరథీతుల్యయై
అతిగంభీరత నొప్పి రత్ననిలయుం♦డౌ భర్తఁగూడంగ సం
తతముంబాఱెడి కృష్ణవేణి సుమహా♦త్వంబెన్న సామాన్యమే.

పెద్దిరాజు వేంకటకృష్ణయ్యగారియింటిలో వివాహమునజెప్పినది.

సీ॥ రాజభవనము నా ♦ రమణీయగేహంబు,
విడిదిగా మాకుఁ జూ♦పించినావు
అంధకార మదృశ్య ♦ మై పోవఁగా పెక్కు
గ్యాసులైటుల దెచ్చి ♦ వేసినావు
షడ్రసోపేత భో♦జనమును సమకూర్చి
విందులొనర్చి మె♦ప్పించినావు
యెవరి నేరీతి గౌ♦రవమొనర్పవలెనో
చేసి సంతో♦షింపఁ ♦ జేసినావు

గీ॥ ఇన్ని పల్కులవేల దే♦వేంద్రపదవి
యబ్బె మీయింటిలో వివా♦హమ్మునందు
సంతసించిరి బంధుగుల్ ♦ స్వాంతములను
పెద్దిరాజ వేంకటకృష్ణ ♦ విబుధవర్య!

గౌరవలోప మందియును ♦ గర్వముచేదని యిప్పురంపు ని
స్పారపు వారలన్ గనుచు ♦ సంతసమందెద పండితోత్తమా!

కం॥ సకలము తెలిసినవారలు ♦ అకలంకముగాను ఘనబుధ♦రయ్యార్యా
సకలను తెలిసియు తెలియని ♦ వికలాత్ములు కూడ నున్నట్ట్ల ♦ విపరీతముగా!

కే. శ్రీనివాస అయ్యంగారు,
కాళహస్తి పురవాసి.

జగ్గయ్యపేట

(అష్టావధానము)

రాక్షససం॥ ఆషాఢ శు ౧౫ సోమవారము (26-7-1915)

ప్రార్థన.

ఉ॥ శ్రీనగజామనోహర! య♦శేషకృపాకర! మౌనిమాన సా
స్థానవిహార! మేరునగ♦చాపధరా! ఫణిహార! స్వర్ణదీ
మానిని మస్తకంబుపయి ♦ మక్కువ నిల్పిన చంద్రమౌళి దే
వా! నిను నెమ్మదిం దలఁచి♦యష్టవధాన మొనర్పఁ బూనితిన్.

చ॥ కవులు శతావధానులును ♦ గౌరవనీయులనైరి చెలంగు వై
ష్ణవులును వైదికోత్తములు ♦ సభ్యులుగా నలరారుచుంట మ
త్కవితకు వన్నెఁబెట్టి అవ♦ధానవిధానమునం జయంబు నా
కవిరళలీలఁగల్గఁగ స♦హాయ మొనర్పఁగదమ్మ శాంకరీ!

ప్రారంభము.

నలచరిత్ర యెనిమిదిపాదములలో పూర్తిచేయవలయును.

చం॥ అల నిషధాపురమ్మును స♦నంగసముండు నలుండు వైభవం
బలరఁగ నేలుచుండ దమ♦యంతివరించె తదీయహేతువన్
కలి కలుషాత్ముఁడై తనను ♦ గాంతునిగాఁ గొనదంచు నెంచి వా
రల కెడఁబాటొనర్చె; నటు ♦ రాజ్యవిహీనులఁ జేయ, నంతటన్
నలుఁ డొక సర్పదష్టత మ♦నంబునఁ జొక్కుచు బాహుకుండునా
నిలిచె నయోధ్య; భీమధర♦ణీపతి పుత్రిక నిల్లుఁజేర్చి వి
ప్రులదయ నన్నలుం దెలిసి ♦ పుత్రిక నల్లునిఁ గూర్చ వారలుం
బొలిచిరి పూర్వపుంగరిమ ♦ పుష్కరునోడఁగఁజేసి పెంపునన్.

తనకు భగవత్ప్రార్థన. [పృచ్ఛకుఁడు మేజస్ట్రీటు]

చం॥ దినదినమందు న్యాయమగు ♦ తీర్పులఁదీర్చెడి భారముంట అ
ప్పని నెఱవేర్చు ప్రాజ్ఞత ల♦వమ్మును నాకడ లేకయుంట నా
మనమున నిల్చి సత్యము స♦మంజసలీలవచింపఁ జేసి భ
క్తునిగ గ్రహించి బ్రోవుమి య♦కుంఠితసత్కృపఁజూపి యీశ్వరా!

అవధానము చెడినప్పుడు తత్కవి మనోగతి.

శా॥ నే నీరోజుమదీయభర్తనెటులేనిం గూడి మెప్పింతునం
చానందమ్మున పోకుఁజేసికొని శయ్యాగారముం జేరఁబోఁ
బో నావేళను కొంగుమాయ సతి యేపోల్కిన్ వ్యథన్ గాంచఁగా
నౌనో తద్గతియే వధాని కగు వ్యత్యస్తావధానంబునన్.

(సమస్య) తనుతాపమ్ము శమించుగాక తనుసంతాపమ్ము శాంతించునే.

మ॥ వనజాక్షీ! స్మరబాధ కగ్గమయి నిన్వాంఛించి గ్రీష్మంపు టెం
డను లెక్కింపక తాపమున్ గొని మహానందమ్మునన్ వచ్చినం
తనె నీకౌఁగిలి మాని దాహమిడినన్ లాభమ్మె దాహమ్ము చే
తను తాపమ్ము శమించుఁగాక తను సంతాపమ్ము శాంతించునే.

అవధానమధ్యమున అప్పటిసందర్భముననుసరించి చెప్పినది.

ఉ॥ నూతినిఁ ద్రిప్పువానికి మనోహరమౌ జలమున్ గ్రహింప సం
ప్రీతియు గల్గుగాని యొక పిట్టునబండలెకానుపించుచో
కౌతుకమందకుండని ప్రకారమునన్ మది బాధఁజెంద నీ
భాతి ప్రసంగముల్ సలుపవచ్చునె పండితులైనవారికిన్.

అవధానాంతమునఁ జెప్పిన పద్యములు.

మ॥ కవివచ్చెంగదయంచు మీరు వినివేడ్కంజెంది యీరీతి నా
యవధానమ్మొనరింపఁజేసి సభకధ్యక్షత్వముం బూని మ
త్కవితాకన్యకఖండగౌరవము కల్గంజేసి యున్నట్టి మీ
దు విధమ్మున్ సతమున్ ముదంబున నుతింతున్ గృష్ణరాయాభిధా!

ఉ॥ వీటికి ముఖ్యులై జనులు విన్నపముల్ వినుచుండి యిందు మే
ప్రీతులుగాఁ జెలంగు తమచెంగట నేఁ డవధానమిట్లు బా
హాటముగా నొనర్ప సముదంచితరీతిని సత్కరింపుమీ
నూటపదార్ల శాల్వల మనోజ్ఞత బారు కులాబ్ధిచంద్రమా!

మ॥ వివిధాంశమ్ము లెఱుంగువారలనియున్ విత్తేశులైమించి మం
చి వివేకమ్ముగలట్టి వారలనియున్ విభ్రాజితోద్యోగ ని
త్య విభూతిన్ జెలువారుచుందురనుచున్ ఖ్యాతిన్ భవద్వంశజుల్
సవిశేషమ్ముగ గాంచి రయ్యదియె కృష్ణారాయ నీవాందుమా!

మ॥ చటులస్ఫూర్తికళావిలాసముల ప్రజ్ఞంగల్గ నీయూరికో
మటులన్ వన్నెయువాసిఁగల్గె; కవిసన్మానమ్ముఁ గావింప ది
క్తటముల్ తావక సద్యశఃప్రభలు వ్యాప్తంబౌ యథార్థంబు వెం
కటరంగయ్య! వధానమందుఁగల నాకష్టంబు యోజింపుమా.

మ॥ ఉరుదారిద్ర్యభిధానభూత మవధానోద్యోగియౌనన్ను సు
స్థిరతం బాలనఁజేయుచుండె నిటులైపై శ్రీమించుజగయ్యపేఁ
ట రమావైభవులన్నమాంత్రికులమాటల్ విన్నఁబోకున్నె యే
లుగి రంగయ్య! యొసంగుకాల మిది యే లోపమ్ము రానీకుమా!

సీ॥ విద్యావినోదులు వెలయుచుండుటఁజేసి
ఖ్యాతిఁగాంచితివి జగ్గయ్యపేట
పట్టుమగ్గంబులు భాసిల్లుచుండుట
గణనకెక్కితివి జగ్గయ్యపేట
దానకర్ణులు వైశ్యధీనిధులుండుట
ఘనతఁబొందితివి జగ్గయ్యపేట
వాణిజ్యమెంతేని వరలుచుండుటఁ జేసి
గరిమ మందితివి జగ్గయ్యపేట

గీ॥ దేవతాగారముల్ పెక్కు తేజరిల్లఁ
గలిగియుండుట మహిమంబుఁ గాంచియుంటి
వీవధానమ్ము నీకీర్తి హెచ్చుఁ జేయు
కవులకనకంపుమూట! జగ్గయ్యపేట!

సీ॥ మనుజుఁడై పుట్టుట మహిదుర్లభం బద్దికాంచ విద్యను నేర్వ కష్ట; మటుల
నేర్చిన పాండితీనిపుణత ప్రజలను మెప్పించుటెంతయో మిగులకష్ట
మటుల మెప్పించిన నాహ్లాద మొనరింపఁ గవితరచించుట కల్ల; యటులఁ
జెప్పిన నాశువుఁ జెప్పుటొప్పదు; అట్టు లొప్పిన ధారణ యుండఁబోదు

గీ॥ ఇన్నియును నేర్చినాడవు చిన్నయయ్య! పంతిపంబునఁ దేర్చితి చాలకీర్తిఁ
గాంచితివి కాంచుచున్నావు కాంచఁగలవు; వేంకటేశ్వరకవివర్య! శంకలేక.

ఉ॥ చిన్నతనమ్మునందె గురుసేవనొనర్చి కవిత్వసంపదన్
గొన్నతదాది దేశములకున్ జని మీదవధాననైపుణిన్
మన్ననఁ గాంచుచుంటివి "కుమార! జయమ్మును గాంచవే, టా"
మ్మన్న జగన్నుతున్ గురుని యాదరణంగద వేంకటేశ్వరా!

మ॥ ఘనమాహాత్మ్యము నభ్యసించితివి లోకల్ ఫండు యుద్యోగులం
దున నొక్కండవుగాఁ జెలంగితివి మిత్రుల్ బాంధవుల్ మెచ్చఁగా
ధనమున్ గూర్చుచునుంటి వాపయిన యాంధ్రంబందు కైతన్ సుధీ
జనసుత్యమ్ముగఁ జెప్పనేర్చితివి కృష్ణా! మచ్ఛుహృత్తల్లజా!

మ॥ స్ఫుటమా నాంధ్రమెఱుంగకే యరవవైశోభిల్లి యాంధ్రమ్మునం
బటిమంగల్గు కవిత్వమల్లఁగల యప్పారావు స్నేహమ్ము చే
యుటచే నాంధ్రములో రుచింగని వధానోద్యోగినై నన్ను ము
చ్చట సమ్మోదపరీతుఁ జేసితివి శేషాచార్య ధీమన్మణీ!

చం॥ అవిరళమైన ప్రేమ హితులందఱిఁ గూర్చి సభన్ ఘటించి స
త్కవుల కొనర్చు గౌరవ మఖండఫలప్రదమంచుఁ బల్కి గౌ
రవమొనరించి ఛాయవలె రాత్రి, దివం బెడఁబాయనట్టి మ
న్నవహానుమంతరాయ! యొకనాఁటికి నిన్ మఱువంగఁజెల్లునే.

గీ॥ షడ్రసోపేత భోజనసరణి కేమి
కాని దోమలపోటుచే గాసియగుట
శీఘ్రముగఁ బంప మనవిని సేయుచుంటి
ధీరవరులార! యోసభాస్తారులార!

చం॥ గురువుల ధిక్కరించి రిపులోటుల హెచ్చఁగనిచ్చి యుచ్చటో
మఱుఁగునడాఁగియుండి యనుమానము మానము లేక యొన్నిరో
పరుషపువాక్కులన్ మిగుల వాదము చేసెడు వారిరీతి నీ
వరువును వీడకయ్య భువి పాయునికీర్తినిఁ గాంతు వెంతయున్.

గీ॥ మీదు కవితానుభూతికి సాదరమున । తగిన గౌరవమును సేయఁ దగను గాన
కరుణఁగొను మిత్తు నానమస్కారములను । చంద్రునకు నూలుపోగను సామ్యముగను.

తే॥ ఆయురారోగ్యముల మిము ననవరతము । బ్రోచుఁగావుత శంభుండు పొరులేక
అర్థకోదండుఁడు నీచెంత నడఁగియుండు । గాత! శ్రీభారతునికల కాలమెల్ల॥

ఇట్లు,
కొట్టిపాటి వేంకటకృష్ణారావు,
క్లర్కు, లోకల్ ఫండు ఆఫీసు, జగ్గయ్యపేట.

*

ముత్తుకూరు

(అష్టావధానము.)

రాక్షసనామసం॥ ఆశ్వీయుజ బ ౫ గురువారము (11-11-15)

ప్రార్థన.

ఉ॥ మున్నవధాన మిచ్చుట నమోఘునుగా నొనరించియుంట నా
తెన్నున నేఁడుగూడను ప్రతిష్ఠను సంఘటియింపుమమ్మ; నిన్
సన్నుతిఁ జేయుభక్తుఁడ లసత్పదజాలవిశేషమాచు వి
ద్వన్నుతమౌ కవిత్వము నెంబాసనఁ జెప్ప నొనర్పు మీశ్వరీ!

ప్రారంభము.

(సమస్య) చకితస్వాంతమ్ము తోడ సత్వరగతిరై.

కం॥ ఒకనడు రేయిని తనయత్తకుమామకుఁ బతికి నిద్రితలుచుఁగఁ బట్టన్
సకి విటునిఁగవయఁగాఁ జనె। (చకితస్వాంతమ్ము తోడ సత్వరగతిరై)

(సమస్య) కల్లుచేసీవ నిద్రయగ్గలమునయ్యె.

గీ॥ ఒక్కయధికారి కొలువులో నుండువేళఁ
జాలశ్రమఁ జెంది యింటికిఁ జని భుజించి
పాన్పునఁబరుండ నతని సేవకుఁడు విసన
(కల్లుచే వీవ నిద్రయగ్గలమునయ్యె.)

(సమస్య) సన్యాసికి కొడుకు పుట్టె సద్గురుకృపచే.

కం॥ అన్యాయావృత మాయను
విన్యస్తము నొనర్చు జ్ఞానవిషయముగలుగన్
ధన్యత బ్రహ్మము గనుటే
(సన్యాసికి కొడుకు పుట్టె సద్గురు కృపచే.)

(సమస్య) గరళమున కైన వికృతియుఁ గలదు గాని
దాని మాన్పఁగ భువి నౌషధమ్ము గలదె?

గీ॥ బ్రాహ్మణాశీస్సు శుభములఁ బడయఁజేయు
బ్రాహ్మణోగ్రశాపమ్ము దుస్స్వాస్థ్యలఁ గూర్చు
(గరళమున కైన వికృతియుఁ గలదు గాని
దాని మాన్పఁగ భువి నౌషధమ్ము గలదె?)

శ్రీ కృష్ణుఁడు

కం॥ మానీంద్రుల బాధించెడు
మానవభక్షకుల రూపుమాపుటకొఱకై
మానిత యాదవ కుల పా
థోనిధి చంద్రుండవగుచుఁ ♦ దోచవె కృష్ణా!

హరిశ్చంద్రుని గుణములు.

మ॥ తరమే యెన్నఁగ విప్రభక్తియు నమాత్యశ్రేణిపై రక్తియున్
పరనారీతతిపై విరక్తియు యశోవర్ధిష్ణుతాసక్తియున్
వరలన్ సూనృతమే మహావ్రతముగా ♦ భావించి వర్ధిల్లు స
చ్చరితున్ దైవసమానమూర్తిని హరిశ్చంద్రావనీనాథునిన్.

అవధానాంతమున పట్నము సుబ్బారెడ్డిగారిమీదఁ జెప్పినది.

చ॥ అలఘు మనీషివౌట కవితాతిశయమ్మును నాలకింప లో
దలఁచియె పిల్చినాడవు హితప్రకరమ్ము ముదమ్ముఁ జెందఁ గా
స్కులనిడి పంపనెంచినను ♦ గౌతుకమున్ వహియించుమీ సభా
స్థలుల త్వదీయనామము ప్రశంస నొనర్ప హితావతంసమా!

వేలూరి నాగయ్య గారు, ఈపూరు.

ఉ॥ ఆదరభావముం గలిగి ♦ యంచితవైఖరిఁ గాంతువంచు నీ
మీద తలంపుచే నిటకు ♦ మిక్కుటమౌ ముదమివచ్చినాడ భా
గ్యోదయులైన మీరు హితముంచుటచే ఘదివేలునాకు స
మ్మోదముఁగూర్చె మీరటుల ♦ మున్ను లిఖించిన లేఖ ధీమణీ!

చం॥ త్రిపురుఁడు వచ్చె నాగయను ధీమణి! యుత్కవితావధూటి నీ
కపితకుఁ జెల్మికత్తెనని ♦ కావున వేరొకరీతిఁ గాంచకే
అవిరళసత్కృపాకలితమౌ శుభదృష్టిని కింతఁ జూచి గౌ
రవమొనరించి పంపుము కరమ్ము ముదమ్మొ వహించి యుత్తరన్.

ఉ॥ వేలూరివారలన్ను పృథివీసురులన్ దలమానికంబులై
శ్రీలలనా సరస్వతులచే విలసిల్లుచు సత్కవీంద్రులన్
శీలురవలన్ బహూకృతుల ♦ సంతతమున్ దనియింతురంట త
ల్లీలనె మీరొనర్పఁగవలెన్ జూడి నాగయశర్మ ధీమణీ!

ముత్తుకూరులో ఫారెస్టురేంజరు చెయ్యేరు బాలయ్యనాయఁడుగారు

చం॥ చిఱుతతనమ్ము నుండి బుధసేవయుఁ గొల్చెడి సేవకాళిపై
కరుణయు సంస్కృతాంధ్రములఁ ♦ గల్గిన గ్రంథములన్ బఠించుటే
మురిపెమునున్ స్వభావముగ ♦ బొల్చెదు నిన్ గనుగొంటి నిప్పు డె
క్కరణిని గౌరవించెదవొ ♦ కాన్కలఁ జెయ్యేరు బాలయాభిధా!

ఉ॥ నిన్నవధానసత్సభను నీసుగుణమ్ముల, నీదుభక్తి, భా
గ్యోన్నతి, సత్కృపాగరిమ ♦ యున్ విని కౌతుక మందినాడ; వి
ద్వన్నుతులైన ప్రాజ్ఞుల యథామతిఁ బూజలొనర్పఁ జాలుటే
వన్నెకుమూలమై తనరు ♦ *బాలయనామ సుహృద్వతంసమా!

చం॥ వరగుణుఁడున్ యశోధనుఁడు బాలయనాయఁడుగారటంచు సం
బరమున వచ్చెఁ గాన నిఁక ♦ వస్త్రములిచ్చెదొ ద్రవ్య మిచ్చెదో
పరమ ముదమ్మునన్ మెలఁగు ♦ వైఖరిగా నొనరించి నేఁడు స
త్వరము కవిత్వపుందనయ ♦ బంపుమి శ్రేయములందు మింపుఁగన్

మ॥ ధనముంగూర్చెను విద్య నిచ్చెను కవీంద్రశ్రేణిపై మెండుగా
అనురాగమ్ము వహింపఁ జేసె నల ధర్మాధర్మవిజ్ఞానిగా
నొనరించెన్ సుఖవంతమైన ఘనమౌ ♦ సుద్యోగిగాఁ జేసె ని
న్ననయంబుం గృపఁ జూచుశంకరుఁడు బాలయ్యా! సుహృద్రత్నమా!

ఉ॥ ఎందఱొ నిన్న మత్సభ కహీనముదమ్మున వచ్చియున్న; వా
రందఱికన్న శ్రద్ధయు మహాత్ప్రమదంబు వహించియున్న నీ
చందమెఱుంగకుంటినె రసజ్ఞుఁడవౌటనె నిన్నుఁ గాంచ నా
నందముతోడ వచ్చితిని నమ్ముము చెయ్యేరి బాలయాభిధా.

---

* వీరు నెల్లూరుజిల్లా కందుకూరు తాలూకాలోని తెట్టుగ్రామమునందు గిరిపై వెంచేసియున్న శ్రీలక్ష్మీనృసింహస్వామివారి స్థలపురాణము నాచే వ్రాయించి తగురీతి వస్త్రములచేతను ద్రవ్యముచేతను సత్కరించి తద్గ్రంథమును ప్రకటించిరి. అంతియేగాక ఉత్తర మేను తెనాలి సంస్కృత కాలేజి విద్యార్థినై యుంటచే మాసమాసమునకు నాకు వలయు ద్రవ్యసహాయమును జేయుచు వచ్చిరి.

మన్నవ

(శతావధానము)

నళనామ సం॥ ఆశ్వయుజ శు ౯ గురువారము (5-10-1916)

ప్రార్థన

ఉ॥ శ్రీసతితో విహారమొన ♦ రించుచు మాపురినిన్ వసించి త్వ
ద్దాసులమైన మమ్ము సత ♦ తమ్మును బ్రోచుట లో నెఱింగి నే
నీసమయమ్మునన్ విహిత ♦ లెల్లరుఁ గోర శతావధాన ము
ల్లాసముగా నొనర్పఁగఁ ద ♦ లంచితి బ్రోవుమి చెన్నకేశవా!

ప్రారంభము

పరీక్షకు వెళ్లు విద్యార్థి మనసు.

సీ॥ బంధుమిత్రులఁ బాసి ♦ స్వగ్రామమును వీడి
యొంటినై పెరచోట ♦ నున్న ఫలము
సతతమ్ము రూపికల్ ♦ జనకుండొసంగఁగ
వ్రయ మొనర్చిన దాని ♦ వలన ఫలము
రేయును బవలు ప ♦ రిశ్రమ మొనరించి
కష్టించి చదివినఁ ♦ గల ఫలంబు
కడుపార నన్నంబుఁ ♦ గన్నార నిద్రయు
నెన్నక పరియుంచి ♦ యున్న ఫలము
గీ॥ ఈదినమ్ము పరీక్షలో ♦ నెట్టులేని
జయముగనకున్న నాకుని ♦ ష్ఫలము కాదె
దైవమే యింక దిక్కని ♦ తత్తరపడు
నల పరీక్షకు నేగు వి ♦ ద్యార్థి మనము.

ఇంగ్లీషునాటక ప్రదర్శనమున ఫలమా? నిష్ఫలమా?

సీ॥ హూణవిద్యాభ్యాస ♦ మొక్కటమ్మడి నొనర్ప
భాష స్వాధీనమై ♦ వరలుచుంట
పదుగురులోన నొ ♦ ప్పుగిది నైనను నిల్చి
వక్తృత్వమును జూప ♦ వలసియుంట
తన్నాటకమ్ముల ♦ నున్న నైపుణినెల్ల
బాగుగ గ్రహియింప ♦ వలసియుంట

మిం ఉదగ్రులై ♦ నేరని పౌరుల
ప్రౌఢిమై నాడించ ♦ వలసియుంట
గీ॥ ఆంగ్లమున నాటకములాడ ♦ నగుఫలమ్ము
నింతయంతని వాకొన ♦ నెవరి వశము?
పెద్దలెవరేని మిమ్ము కో ♦ పింతురనుచు
అడలఁగాఁబోకుడయ్య వి ♦ ద్యార్థులార!

మనదేశ మెందుకు చెడె? యెట్లు బాగుపడును?

శా॥ వమ్మైపోయినజ్ఞానభాగ్యగరిమన్ ♦ వర్ణాశ్రమాచార ధ
ర్మమ్ముల్నాశము జెంద దేశము దరి ♦ ద్రంబై ప్రభన్ బాసెడిన్
నెమ్మిన్ ధర్మములాచరించి కృషి వా ♦ ణిజ్యమ్ములం జేయ దే
శమ్మౌన్నత్యముఁ జెందు నిక్కము రమా ♦ సంవాసమై భవ్యమై.

పుస్తకభాండాగారము.

శా॥ త్యాగుల్ ధీరులు పల్వు రిప్పురమునన్ ♦ స్థాపించి రీ గ్రంథభాం
డాగారమ్మును మీరలెల్లరును ని ♦ త్యం బిచ్చటం జేరి వి
ద్యాగంధమ్మును లేనివారల కుప ♦ న్యాసమ్ములన్ దేశపున్
యోగక్షేమము లెల్లఁ దెల్ప భళిరే ♦ యుక్తంబుగాఁ జెల్లదే!

(సమస్య) భీరుఁడు యుద్ధమందు పటుభీకరుఁడై చెలరేగు టబ్రమే.

ఉ॥ కూరిమిల రాక్షసాధములఁ ♦ గూల్చి మునీంద్రులఁ బ్రోవఁజాలె; దు
ర్వారనగంబు వ్రేలిపయి ♦ వారక నిల్పె; సురల్ నుతింపఁగా
ద్వారకలో వసించి రిపు ♦ పంక్తినడంచెను కృష్ణుఁడన్న యా
(భీరుడు యుద్ధమందు పటు ♦ భీకరుఁడై చెలరేగు టబ్రమే)

(సమస్య) అప్పాశర్మకు పప్పుకూడు దొరకెన్ అట్టిట్టు పోర్లాడఁగన్.

శా॥ తప్పో యొప్పొ యెఱింగి చెప్పఁగల యం ♦ తర్వాణియౌనంచు నే
నిప్పట్లన్ గవితాసభన్ గనఁగ ర ♦ మ్మిమ్మయ్యంచు పిల్వంగఁ దా
నప్పర్యంకము వీడిరాడు గద యా ♦ ర్యా! సోతువేరున్న యా
(అప్పాశర్మకు పప్పుకూడుదొరకెన్ ♦ అట్టిట్టు పోర్లాడఁగన్)

(సమస్య) కలహంసల తప్పుగాక కాకులతప్పా

కం॥ చెలిమిని ఘనత నెఱుఁగక
కలహంసలు వాయసములు ♦ కానకు నేగన్

వలఁగొని బోయఁడు వేయఁగ
(కలహంసల తప్పుగాక ♦ కాకులతప్పా)

విద్యవలని లాభములు

సీ॥ ఉద్యోగ మొనరించి ♦ యున్నతి వహియించి
విత్తమార్జించి గర్వింపవచ్చు
అవధానము లొనర్చ ♦ నవనీశులే వచ్చి
మ్రొక్కంగ మోదమ్ము ♦ బొందవచ్చు
వేదాంతభాష్యముల్ ♦ వేడ్కమైపఠియించి
పరమాత్మ నెట్టిదో ♦ యెఱుఁగవచ్చు
ఆత్మవిజ్ఞానమ్ము ♦ నందఁజికినిఁ జాటి
జనవశీకరణమ్ము ♦ గొనఁగవచ్చు
గీ॥ ఫలము లింతని వర్ణింప ♦ వలనుపడునె
చదువుకొనినట్టి మనుజునే ♦ జనుఁడనంగఁ
జెల్లు లేకున్నఁ బశువని ♦ చెప్పవచ్చు
కాన విద్యను పఠియింప ♦ మానరాదు.

సంస్కృతకాలేజిలో చదువుటవలని ఫలములు.

చం॥ ఘనమగు నాటకమ్ములును ♦ కావ్యము లాపయి శబ్దశాస్త్రముల్
వినుతినిఁగన్న చంపులును ♦ వేయివచింపఁగ నేల యాంధ్రభా
షను సురభాషనుంగలుగు ♦ సంస్తవనీయములైన గ్రంథముల్
పనివడి నేర్వవచ్చు హితవర్యుఁడ! సంస్కృతపాఠశాలలన్.

చీకుమల్లు.

మ॥ అరయన్ హస్తగతిన్ పథమ్మున నదృశ్యంబై పదాబ్జమ్మునన్
జొరి పోటుంఘటియించు చీకుములు నెంచో పాదరక్షా ప్రయో
గరతిన్ నాశము చేయనీలగుట మార్గంబంటి పోవన్ సదా
ధరియింపందగు చెప్పులన్ విగతచింతన్ చీకుముండ్లుండినన్.
(సమస్య) పందిపటుక్కునన్ గొఱికె పంకజలోచని మోవిఁగ్రుక్కునన్.
ఉ॥ బందరులో విటుండొకఁడు ♦ వారవిలాసిని పజ్జఁజేరి "నీ
యందము చందమున్ గని స్మరార్తుఁడనై చనుదెంచినాఁడ నీ

కెందు కొఱంతలేని ధన ♦ మిచ్చెద" నంచును నచ్చఁజెప్పి కో
(ప్పంది పటుక్కునం గొఱికె ♦ పంకజలోచని మోవిఁ గ్రుక్కునన్)

కమలము.

ఉ॥ శ్రీతరుణీలలామ నివసించెడు భవ్యగృహాంగణంబు, వా
శ్వేతకు కొలువుఁదీర్చుటకు ♦ నిస్తులమైన సుఖాసనంబు, సు
ద్యోతరవిప్రకాశమున ♦ మోదమునన్ వికసించుచుండి సం
ప్రీతి నొసంగుతావులను ♦ వెల్గు సరోరుహ మీధరాస్థలిన్.

టఫ్టు

ఉ॥ ప్రాకటలీల వేఁడిమి శిరమ్మున కంటఁగ నీయదన్న యూ
హాకలనమ్ము చేత దొర ♦ లందఱు పెంచుట వారి మెప్పుకై
నాకరులుంచుచుండుట ఘనమ్మని సర్వజనమ్ములుంచ 'మీ
యాకృతిఁ బోయె'నంచు బుధులందురు విప్రులు టఫ్టు పెంచినన్.

(సమస్య) దండ మొనరింతు నాపొట్టనిండుకొఱకు.

గీ॥ నాల్గుదినములనుండి యన్నమ్ము లేక । క్షుత్పిపాసార్తుఁడై చాల ♦
క్షోభఁగాంచు । బీద, దాతను వీక్షించి ♦ వేఁడె నిటుల। (దండ మొన
రింతు నాపొట్టనిండుకొఱకు)

బచ్చలకూర.

మ॥ కలవన్నో భువి శాకరాజములు కాంతున్ వానికొండాడఁగాఁ
దలపంబోవక శ్వాసకాసలను బాధం గాంచు యావాతరో
గులకున్ మృత్యుసమానమై మిగులయోగ్యున్ సల్పఁగాఁజాలు బ
చ్చలకూరన్ సభలో నుతించు మన చిత్రంబయ్యె మద్బుద్ధికిన్.
(సమస్య) జారులొనర్చు కృత్యములు చాలవినోదములయ్యె నియ్యెడన్.
ఉ॥ కోరినయన్ని క్షేత్రము లకుంఠితభక్తి శివార్పణమ్ముగా
ధారుణినాథులీయఁ గొని ♦ తాము శివార్చన మాచరించుచున్
గౌరవమందుచుండియును ♦ కాలమహాత్త్వమదేమొ నేఁడు పూ
(జారులొనర్చుకృత్యములు ♦ చాలవినోదములయ్యె నియ్యెడన్.)

గీ॥ ధారణాశక్తికిం దోడు ♦ ధోరణియును । ధోరణికిఁ దోడు శబ్దసం ♦ దోహమిటుల
పాయ మొనరింప నవధాన ♦ సౌష్ఠవంబు । సలుపఁ జూచితి వేంకటేశ్వరకవీంద్ర!
మన్నవ నరసింహ కవి, అగ్రాసనాధిపతి.

రేమిడిచర్ల (రమణీచర్ల)

(అష్టావధానము)

నళనామసం॥ మార్గశిర శు॥ సప్తమీ శుక్రవారము. (1-12-1916)

ప్రార్థన

కం॥ శ్రీకాళీ! త్వత్పదనా
లీకములకు భక్తి నెఱఁగి లీలగ నిచటన్
నాకవితా సభఁ జేసెద
నీకృపఁ జూపింపుమమ్మ నిస్తుల రీతిన్.

మ॥ సమయంబియ్యదె మ్రొక్కెదన్ జయముకూర్చన్ జూడుమీసాకుశ
స్తముగా నొప్పు తెనాలి సంస్కృతకళాశాలన్ బఠించంగ ద్రి
వ్యము సాయమ్మొనరింపనౌనని మదిన్ భావించి యష్టావధా
నము వీక్షింపఁగ వీరు కోర నొనరింతున్ సిద్ధమల్లేశ్వరా!

ప్రారంభము.

సిద్ధమల్లేశ్వరస్వామి.

ఉ॥ శశ్వదుదారబుద్ధిఁ గల సజ్జను లీపురవాసు లెల్లరున్
విశ్వమయుండవైన నిను నిత్యము మ్రొక్కి భజించువాంఛచే
శాశ్వతమౌ ప్రతిష్ఠనిట సల్పిరి రేమిడిచర్ల సిద్ధమ
ల్లేశ్వర!వీరికోర్కెల నహీన ఫలమ్ముల నొందఁజేయుమా!

అయోధ్యాపురవర్ణన

సీ॥ షట్శాస్త్రముల నేర్చి శారదాధవులనఁ
బ్రబలిన బాడబవర్గ మొకట
పరశురామసమాన బాహువిక్రమవృద్ధి
వరలెడు క్షత్రియవర్య లొకట
వాణిజ్యవృత్తిచే బహుధనసంపదల్
బడసియుండిన వైశ్యపంక్తి యొకట
సెలకు ముక్కారు పంటలు కల్గుటఁ జేసి
భాగ్యవంతులలైన బలిజ లొకటఁ

గీ॥ గలిగి దేవతాగారముల్ గలిగి రాము
మూర్తిపాలితమగు చిహ్నములను గల్గి
నయనపర్వమ్ముగాఁగ నీనాఁడు కూడ
నలరుచున్నది యల యయోధ్యాపురంబు.

ధ్వజస్తంభము.

ఉ॥ కుంభినిలోన దేవతలకున్ సకలంబగు ప్రాణికోటికిన్
దంభము లేక వాంఛల సతమ్మును దీర్పఁగఁ జాలుశక్తి యా
శంభునికే కలట్టిదని చాటఁగ గంటలమ్రోఁతచే ధ్వజ
స్తంభము నిల్పుచుందురు యథావిధి శూలిసమక్షమున్ జనుల్.

(సమస్య) +అమ్మా రమ్మని జీరి భార్యను ప్రియుం డర్పించె శోకమ్మునన్.

శా॥ సొమ్ముల్ పెట్టఁడు చీరలివ్వఁ డనుచున్ శోకించుచు న్నిత్య మ
స్నమ్మున్ వండక గేహకృత్యముల సుంతన్ గాని తానంటకే
కుమ్మన్ దుమ్మగనుండు భార్యయగు యాకూళిన్ విలోకించి పె
(ద్దమ్మా రమ్మని చీరి భార్యను ప్రియుం డర్పించె శోకమ్మునన్)

సంఘ సంస్కరణము

క॥ వరుఁడు గతించిన తరుణికి
పరిణయ మొనరించుచుంట పంచముతోడన్
సరిపంక్తిభుజించుట యీ
సరణిని కొందఱు యొనర్తు సంస్కరణమ్ముల్.

+ఈ సమస్య నొసగిన కవిగారు కథానాంతమున నీపద్యము చదివిరి.

చ॥ పరముఁడు వేంకటేశ కవిసత్తముఁ డష్టవధాన మాంధ్రగీ
ర్వరణమునందొనర్చె సుమసారమనోహర మాధురీ ధురా
భరణములైన పద్యములు వర్ణన లింపుఁ జెలంగ ధారణా
గరిమ యనన్యసాధ్యమయి గ్రాలఁగ చాలఁగ మేలుగాఁ దగన్.

కుమ్మరగుంట్ల వేంకటాచార్యులు, రేమిడిచర్ల.

"సైదాపురయిలాకా మధిరతాలూకా రేమిడిచర్ల గ్రామంబున సిద్ధమల్లేశ్వర ఆంధ్ర భాషానిలయమున నీనెల 1 వ తేదీని తెనాలి సంస్కృత కాలేజిలో విద్వాన్ పరీక్షకు చదువుచున్నటువంటి ప్రతాప వేంకటేశ్వరశాస్త్రిగారిచే అష్టావధానము చక్కఁగ నిర్వహింపఁబడెను." 1916 సం॥ డిసెంబరు 5 వ తేదీ ఆంధ్రపత్రిక.

అవధానాంతమునఁ జెప్పినది.

సీ॥ శ్రీ సిద్ధమల్లేశు ◆ భాసమానాగార
మనియెడి మేటి బ్ర◆హ్మాండమందు
శ్రీకృష్ణమూర్తియు ◆ శ్రీయుతుండగు సత్య
నారాయణయుఁ బెద్ద ◆ నావగాఁగ
రమణిచర్ల అనంత◆రామయ్య కోటయ్య
గార్లు నడిపెడుచు◆క్కాణిగాఁగ
పృచ్ఛకుల్ ప్రేక్షకుల్ ◆ ప్రియభావమున నన్ను
పరికించుటయె గాలి◆వాలుగాఁగ

గీ॥ ధారణాగరిమ యష్టావ◆ధానమనెడు
చిన్నసంద్రంబు దాటితిఁ ◆ జెలువుమీఱ
మార్గశిరశుద్ధ సప్తమీ ◆ మాడ్కిగాను
సిద్ధమల్లేశు సత్కృపా◆సిద్ధివలన.

12-12-1916 తేదీన తెనాలిలో సూరిగుచ్చి రామయ్యగారు
శృంగారముగాఁ బూర్తిఁజేయుమని నన్ను కోరఁగాఁ జెప్పినది.

(సమస్య) "విధవనాగన్న కాఁబోలు వెలఁది మగఁడు"

సీ॥ నిరుపమసౌందర్యంపు ◆ నెత్తావి వెదఁజల్లు
పలుతెఱంగుల పువుల్ ◆ వాడలేదు
తళతళమనెడు కాం◆తుల నీను సొబగైన
చెక్కిళ్ళపై నొక్క ◆ నొక్కు లేదు
నిదురలేమినిఁగాని ◆ మదనకేళినిఁగాని
రవ్వంతయైననీ◆రసము లేదు
నిక్కి పైఁగప్పట్టు ◆ చొక్కెంపు చనులపై
మకరికాపత్రముల్ ◆ మాయలేదు

గీ॥ కురుల చీకాకు లేదు క◆స్తురిస్రవింప
లేదు తొలినాఁటి సరసమీ ◆ లీలనుండె
పడఁతి వీక్షింప కన్నుల◆పండువయ్యె
(విధవ నాగన్న కాఁబోలు ◆ వెలఁది మగఁడు.)

❁ కొత్తరెడ్డిపాలెం

(శతావధానము.)

ప్రార్థన.

గీ॥ శ్రీనివాసంబు చెలువంబు ◆ రెడ్డి జనుల
కాలవాలంబు దివ్యంబు ◆ నైచెలంగు
రెడ్డిపాలెమ్మునందు పే◆ర్వినుతికెక్కఁ
జేసి సీతమ్మ తల్లి ర◆క్షింపుమమ్మ.

ఉ॥ అష్టవధానముల్ మును బు◆ధాళినుతింపనొనర్చినార; మే
కష్టము లేక యింక శత◆కంబులు నాటకముల్ రచించి సం
తుష్టినిఁజెందినారము హి◆తుల్ మము మెచ్చుటఁజేసి; నేఁడు ని
ర్దుష్టశతావధాన పరి◆తోషులమైతిమి దేవి! కావుమీ!

కం॥ రామేశ్వర కవులంచును
భూమిని విఖ్యాతినొందఁ ◆ బూనిన మాపై
ప్రేమమ్మును బరపించుచు
రామా! ఘటియింపు జయప◆రంపర; సభలన్.

శా॥ ఏకీభూతము నొందె సద్గుణగణం ◆ బీప్రాజ్ఞునందంచు ధీ
లోకంబెల్ల నుతింప నైహికసుఖా◆లోలుండు కాఁబోక వి
ద్యాకల్పుండగు కొమ్మరాజకుల వి◆ఖ్యాతుండు దుదారుండు ల
క్ష్మీకాంతుండు సభాధిపత్యము వహిం◆చెన్ మాకు మోదమ్ముగన్.

ప్రారంభము.

ఉత్సవము యొక్క పందిలి.

సీ॥ శ్రీరామమూర్తిని ◆ సేవించ నేఁటేఁట
కళ్యాణమును సేయఁ◆గలిగియుంట

ఉ. శ్రీమతులెల్లఁజూచి తమ◆దిత్థవిశాలతనొంది బాపురే
శేముషియంచు మెచ్చుకొనఁ ◆ జేసిన కావ్యసముద్రులైన శ్రీ
రాముని వేంకటేశ్వరునిఁ ◆ బ్రిమ్మిన పెద్దను జూచి జానకీ
రాముఁడు వేంకటేశ్వరుఁడు ◆ ప్రాభవమొప్పఁగఁ బ్రోచుఁగావుతన్.

ఉ. వింటిని శ్రావ్యమౌ మృదుక◆విత్వము చెప్పెద రంచు ముందు; కే
గంటిని నేత్రపర్వమిదఁ ◆ గల్గినమీరల శక్తినేఁడు; రా
జంటకవీశులార! మిము ◆ శాంకరి సత్కరుణార్ద్రదృష్టిచే
కంటికి రెప్పలట్లుఁగని ◆ కాచుత నిత్యము కోర్కి లిచ్చుచున్.

యుత్సవాలోకనో • ద్యుక్తులై యరుదెంచు
భక్తాళి నివసించ • వలసియుంట
శతవధానంబాది • సత్సభలెన్ని యో
స్వామిసన్నిధి సల్ప • వలసియుంట
నెండగాడ్పుల నించు • కేనిఁ జెందఁగనీక
సౌఖ్యంబొసగఁగాఁ • జాలియుంట
గీ॥ బహువిశాలమ్ముగను నేత్ర • పర్వముగను
తాటియాకుల పందిరిఁ • దగఘటించి
యుత్సవమొనర్చినార ల • హోయనంగ
రెడ్డిపాలెమ్ము వారలు • ప్రేమమీర॥

(సమస్య) తల్లినిఁగూడి చిత్రముగ తామరసాక్షులఁగాంచె ముప్పురన్.

ఉ॥ ఎల్లజగమ్ము శూన్యమయి • యేమియుఁ గన్పడనట్టివేళఁ దా
నల్లన సృష్టిసేయఁగను • నయ్యది పెంపొనరింపఁ ద్రుంపఁగా
బల్లిదులన్ ద్రిమూర్తులను • బ్రహ్మమయుండు జగమ్ముకెల్లనున్
(దల్లినిగూడి చిత్రముగ • తామరసాక్షులఁగాంచె ముప్పురన్)

(సమస్య) గోవులఁజంపు గొంటులకె కూడుచునుండు సమస్తమోక్షముల్

ఉ॥ భావమునన్ సతమ్ము భగ • వంతుని నామము సంస్మరించుచున్
గావరులైన వారి కొఱ • గాని పనుల్ గని హేయమందుచున్
బావనులై మెలంగుచు ప్ర • పంచమునంగల మాయలన్న బల్
(గోవులఁజంపు గొంటులకె • కూడుచునుండు సమస్తమోక్షముల్॥

కృష్ణా, విష్ణు, సర్వోత్తమా, అనునవి పాదముల తొలుతఁగల సీసము.

సీ॥ కృష్ణానదీస్నాన • మింపుమై కావించి
సద్భక్తి సైకత • స్థలికిఁ జేరి
విష్ణుని ధ్యానించి • విపుల సంధ్యాద్యను
ష్ఠాన విధులనెల్ల • సరగఁ దీర్చి

ఉ॥ ఎట్టిసమస్యగాని విసు • గేమియు నొందక తత్క్షణంబె యు
న్నట్టులనుండి పృచ్ఛకుల • యాశనఁ బూర్తిగఁ జేయుచునట్టి మీ
దిట్టతనంబుజూడ వశమే • చెప్పిన లాభములేదు కాని యి
ప్పట్టునఁ దెల్పినాడ నిఁక • భారముదాల్చిన వాఁడ నౌటచేఁ!

సర్వోత్తమా విప్ర • సత్తమా యని మ్రొక్క
జనుల దీవెనలచేఁ • దనుపఁజాలి
కనకదుర్గాదేవి • ఘనతరాష్టోత్తర
శతనామములు ప్రీతి • సంస్మరించి
గీ॥ బ్రహ్మతేజంబు నల్దిశల్ • పర్వ నాత్మ
మందిరమ్మున కేగెడు • ధర్మపరుండు
విజయవాడను నివసించ • వేడ్కఁగంటి
మతని పుణ్యమదెట్టిదో • నగునె తలఁప?

రాములవారు

గీ॥ రాక్షసుల రూపుమాప నా • రాయణుండు
దశరథేశుని పుత్రుఁడై • తగజనించి
మానితగతిఁ బోర్చి దైత్యుల • మ్రిందఁజేసి
నట్టి రాముని సేవింప • నగును మనకు.

పద్యమునకు మారు పద్యము (అచ్చతెనుఁగు)

సీ॥ బత్తిమై తాము గు • బ్బలిపట్టినిం గూర్చి
కేల్ మొగిడిచి పరి • కించి నంత
మెచ్చి చెంగటనిల్వ • నచ్చటివారెల్ల
పెల్లుబ్బి కొండాడ • పేరిమమూని
మిత్తిగొంగనెలంత • మీతలంపుల నెల్ల
పండింతుపొమ్మని • పలికి యంత
పొడగానుపంపకే • పోవంగ వారెల్ల
క్రచ్చరను తమయి • క్కలకుఁ జేరి

ఉ॥ కమ్మనిద్రాక్షపండ్లు కల • కండయు నిక్షురసంబు దెచ్చి ప
ద్యమ్ములఁ గూర్చి తృప్తిగ మ • నమ్మగు విందును సేయనెంచి దా
నమ్మును జేసి పద్యశత • మందితి రాజ్యులు మెచ్చ రెడ్డిపా
లెమ్మున రామసన్నిధిని • లీలగ మీరు శతావధానమున్.
మ॥ కవితల్ చెప్పుట మాటలా? పరవశమై • గంభీరమై శ్రావ్యమై
చవులం జిప్పిల సాహితీ మహిమచే • సత్సారభూయిష్ఠమై
భువి సుజ్ఞానులు చూచి మెచ్చి స • మ్మోదమ్ము నొందన్వలెన్
అవురా! మీయెడ యున్నదీ గద బ్ర • హ్మానంద మాసల్లుగన్.

గీ॥ మనికితముమాని కొమరు కొ♦మారితలును
ఎలమి గేస్తులు గేస్తురాం♦ డ్రింపుమీర
సామిసామేను గైకొన్న♦ చాఁదలఁచు
కొనుచు పెద్దలువుచ్చిరి♦ కొమరు మిగుల॥

పూర్వపు సన్యాసి యిప్పటి సన్యాసిభేదము

సీ॥ శ్రీరమావరుని సం♦సేవనాసక్తుఁడై
కాపురంబొనరించఁ♦ గాంతమాను
పరులను మోసగిం♦పఁగ నెంచి భక్తిత
త్పరుడటుల్ దేశముల్♦ దిరుగుచుండు
తీర్థయాత్రలొనర్చి♦ తీరని పాపముల్
తొలఁగింప నెమ్మది♦ దలఁచుచుండు
కాషాయములఁ దాల్చి♦ గడ్డమ్ములను పెంచి
కల్లలనాడంగ♦ గడఁగుచుండు

గీ॥ వారివీరల భేదమ్ము♦ నారయఁగను
హస్తిమశకాంతరంబౌట♦ నార్యులార
నేటికపటసన్యాసుల♦ బూటకముల
నమ్మి భ్రమఁగనఁ బోకు డె♦న్నండుగాని.

(సమస్య) కన్నులలో చన్నులమరె కాంతామణికిన్.

కం॥ అన్నా చేపలఁ బట్టగ
క్రిన్నన చనుదెంచు బెస్త♦కన్నె బుజముపై
తిన్నఁగ వ్రేలాడెడు వల
(కన్నులలో చన్నులమరె♦ కాంతామణికిన్.)

ఉ॥ ఒక్కరు సంస్కృతంబు మరి♦యొక్కరు ఆంధ్రము రెంటిసిద్ధులున్
గ్రక్కున చిప్పకుండ విను♦ కోవిదు లెల్లరు సంతసింపనా
పక్కల నిల్చి పద్యముల♦ భావరసమ్ములు చిల్కు నట్లుగన్
జక్కఁగఁ జెప్పినారు భువి♦ సత్కవులంచు నుతమ్ముఁ గాంచుడీ.
కం॥ ధీనిధులగు మీరట నవధానము సేయంగ వేడుఁ♦ దగు వని యనుచున్
ఏనగ్రపీఠినిల్వఁగఁ। బూనటఁ గన సాదు పూర్వ♦ పుణ్యముగాదే!

దశావతారములు కందము.

కం॥ మీనము కూర్మవరాహము
లై నరసింహమయి వడుగు♦ నై రాముఁడు నా
తానే ముమ్మారొప్పుచు
భూనుతహరికల్కియయ్యె♦బుద్ధుండయ్యెన్.

కృష్ణుఁడు, కర్ణుఁడు, కుంభకర్ణుఁడు పోలికలతో నభిమన్యునిపరముగ
మత్తకోకిల.

మేనమామను కృష్ణమూర్తిని♦ మీరియుక్తి వహింపుచున్
బాణముల్ సడలించి వేసెడి♦పట్ల కర్ణునిఁ గేరుచున్
మేనెఱుంగని కుంభకర్ణుని♦ మించి వ్యూహములోన స
న్మాననీయతఁ జొచ్చె నాయభి♦మన్యుఁడూర్జితశక్తుఁడై.

గోలకొండ, పూలదండ, కొత్తకుండ, మాలముండ భాగవతార్థము.

గీ॥ ఏటి కీగోల కొండ నే♦ నెత్తఁగలను
పూలదండలె యగు నాదు♦పొంత నింద్రుఁ
డూచు బాణమ్ము లిడుము మా♦కొత్తకుండ
మనుఁడనె హరి యొండ యొకో త♦మాలముండ.

(సమస్య) పండును పండుకోర మదిమండగఁ జొచ్చె విచిత్రకైవడిన్.

ఉ॥ అండ్రను జేరె నంచు నిటు♦ లాడుట న్యాయమొ? పాపమెంచవో?
దండధరుండు కల్గుట నెం♦దం దలపోయవొకో వరూధినీ!
దుండగి వోచు కోరుదువె♦ దుష్టుఁడె యాప్రవరుండు! పాపముం
(పండును పండుకోర మది♦మండగఁ జొచ్చె విచిత్రకైవడిన్)

పరసతి వలదనుట.

గీ॥ రామచంద్రునిసతిఁ గోరి♦ రావణుండు
ద్రౌపదినిఁ గోరి కీచకా♦ధముఁడు పడిన
పాటుల నెఱింగి యెవ్వారు♦ పరసతులను
పొందనెంతురు యమబాధ♦ లందుటకును॥

గీ॥ శైలి ధారణ పాకంబు♦ శయ్యరీతి। యచ్చుఁబోసిన భంగి మీ♦ యందునొప్పె
బ్రాహ్మి కృపతోడ నిహపర♦ భాగ్యమిచ్చి। మిమ్ము రక్షించుగావుత♦ మిత్రులార!
కం॥ అడిగినది మరలయనుగక। అడిగిన భావంబుతోచ♦ కాంక్షల్ యనకే
అడిగినతోడనె పద్యము। గడగడఁ జెప్పితిరి యాశు♦కవిశను ఘనులై.

(సమస్య) రతిరాజగృహమ్ము మీఁద రవి యుదయించెన్

కం॥ కుతుకమున నాటక మొకయు
వతి రాతిరి యెల్లఁ గాంచి వడి నిదురించన్
స్మృతి లేమిఁ జీరతొలఁగెను
(రతిరాజగృహమ్ము మీఁద; రవి యుదయించెన్.)

యౌవనునికి సన్యాసికినిఁ గలభేదమేమి?

సీ॥ ఉవిదల కెమ్మోవి చవులెఱుంగఁగ నెంచు
యౌవనమందున్న యట్టివాఁడు
ముక్తికాంతాధరంబున కాసపడియుంచు
సన్యాసియై ప్రొద్దు జరుపువాఁడు
పరుల ద్రవ్యంబు నెప్పగిది నైనను తానె
యనుభవింపఁగ నెంచు యౌవనుండు
పెరవారిరొక్కంబు పెడఁద్రోచి గవ్వగా
నరయును సన్యాసి యైనవాఁడు

గీ॥ అతులసంయోగ మానంద మను నతండు
అరసి యోగంబె యానంద మను నితండు
కాన యౌవను, సన్యాసి యైనవానిఁ
బోల్చి నుడువంగ రవ్వంతఁ బోలదెందు॥

ఉత్సవము.

సీ॥ వైభవోపేతమై వరలు శ్రీరామ క
ల్యాణమ్ము వీక్షింపనౌనటంచు

చ॥ ధనకనకాదుల న్నిడి ముదంబొనఁగూర్పఁగ లేక మీకు సా
మనమలరార పద్యముల యూపతి సమ్ముఖమందు నీయ కా
దనక యొ స్వీకరించి నను ధన్యునిఁ జేయుఁడు మిత్రులార! స
జ్జనమతిపాత్రులార! గుణసాగరులార! విచారదక్షులై.

ఇట్లు
సకల సుజన విధేయుఁడు,

కొత్తరెడ్డిపాలెం,
1—4—1917.

కొమ్మరాజు లక్ష్మీకాంతరావు.

పొన్నమ్రాఁకున నిల్చి యున్నకృష్ణుని మున్ను
జూడకున్నను నేఁడు చూతమనుచు
శతవధానవిధాన చతురులౌ రామేశ
కవియుగ్మమును గాంచ నవునటంచు
భోగాలవారియూరేగింపుతో నేగి
ప్రమదమ్ము జెందఁగ వచ్చుననుచు

గీ॥ పలువిధమ్ముల నిటుల భావములఁ దలఁచి
పరిసరమ్ముల పురముల వారలెల్ల
సుతసతీబాంధవానీకయుతు లగుచు
వచ్చియుండిరి యీ యుత్సవమ్ము కనఁగ.

మూర్ఖగ్రామాధికారి

సీ॥ ఒకని హక్కు మరొక్క డుట్రవడియముగఁ
గైకొనుచో కుతుకమ్ము గాంచు
నెవరేని కలహించి యెపు డరుదెంతురా
యనుచు సతమ్మును నరయుచుండు
తనకు ధనమ్మిడు జనుని పక్షము జేరి
పెరవానిఁ బ్రత్యర్థి భంగిఁ గాంచు
సదసద్విశేషముల్ విదితమ్ముగాకుంట
చెడుత్రోవలనె పోవ గడఁగుచుండు

కం॥ ఇచ్చినసమస్యలెల్లను । నచ్చెరువగు భంగిఁ దోప నానందముగా
విచ్చలవిడి రచియింపక । హెచ్చగు భావమ్ము లందు నిముడుచునుండన్॥

సీ॥ అష్టశతావధా నాదికమ్ముల నొ । ప్పింపఁ జేసితిరి సుధీవితతి నెల్ల
దేశదేశములందుఁ దిగ్విఖ్యాతిని । గడియించుచున్నారు కౌతుకమున
ఆంధ్రమందునె కాక అల సంస్కృతముకూడ । నభ్యసించితిరి దివ్యమ్ముగాను
కడుచాకచక్యంబు గల్గినారు శతమ్ము । కవితల చించఁగా గలిగినారు

గీ॥ చూడ నేర్తు మెటులఁబలె చోద్యమైన । శతవధానమ్ము వేరొక్క స్థలమునందు
పరసమతులార! పండితచంద్రులార! । ఎలమి బొల్చు రామేశకవీంద్రులార!

సీ॥ కవిసింహములటంచు కవులచేఁ బేర్కొనఁ । బడినట్టి మేటి విద్వాంసులార!
విద్వచ్ఛిరోమణి విద్యలఁ బరియించు । సమప్రాయము లైనట్టి సరసులార!
దశదిశలందున యశముపాటిల్లఁగ । జయము గైకొన్న ప్రశస్తులార!
పసిప్రాయమునఁ బండి భాషాభిమానత । గ్రంథముల్ చూచు ధీశాలులార!

గీ॥ పన్నులిడువేళ మామూలు • వలయుననుచు
పొలము సరిజూపరమ్మన • వలవదనుచు
పలుకు; పౌరుల గగ్గోలు • పఱచు; మూర్ఖుఁ
డైనగ్రామాధికారి యొం • డైన నున్న.

(సమస్య) అంటియు నంటకుంటి మది నల్లకుమీ నవకుంద రాజమా!

ఉ॥ తుంటరియై చరించు నొక • తుమ్మెద కుందమునంటి యిట్లనెన్
"యొంటరియాచు నిచ్చటనె • యుండెను నా చెలియంచు నెంచి నా
జంటను కోరి వచ్చితిని • సైపుమి త్వన్మకరంద మాన నే
(నంటియునంటకుంటి మది • నల్లకుమీ నవకుంద రాజమా!")

కోటప్పకొండ

సీ॥ మంత్రియుక్తమ్ముగా • మాహేశ్వరున కభి
షేకమొనర్చి పూ • జింతమనుచు
మ్రొక్కుఁబడిని సామి • ముంగట దిబ్బెంబు
నందు నర్పించి రా • నౌనటంచు
శతసహస్రమ్ముల • మితి కెక్కు వైవచ్చు
ప్రభలను వీక్షింప • వచ్చుననుచు
బహుమనోజ్ఞములౌచు • వాంఛితార్థములైన
వస్తువుల్ గైకొన • వచ్చుననుచు

గీ॥ క్రొత్తరెడ్డిపాలెమ్మున • గ్రామరుమిగుల । పలిషితిరిమీర అవధాన • చర్యసొంపు
మిమ్ము నుతియింపఁదర మెయా • బమ్మకైన। బళిర! రామేశకవులార! • దలఁచిచూడ॥

మ॥ అవధానంబున పూరిపుల్లవలె మీ • యాత్మన్ విలోకించి ధీ
నివహం బెల్లనుతించునప్పగిది యొం • తేసొంపుమై నిత్యమున్
గవితల్ వేరచియించి యెల్లెడల వి • ఖ్యాతిన్ విడంబించుటన్
బవమానాత్మజుఁగొల్చు మిమ్ముఁగృపచేఁ • బాలింప సత్రాంతమున్॥

ఉ॥ పండితులార! భవ్యగుణ • పావనులార! కృపాళులార! మీ
దండను నన్నుఁజేర్చుకొని • తాల్మిని నంగ్రహఁజూచి ప్రోవుఁడీ
ఖండితమొప్పఁగాఁ జదువఁ • గావలె నంచును గోర్కెయుండె మీ
యండను చేరి యెట్లయిన • అంచితలీలను పంచకావ్యముల్॥

ఉ॥ చూడఁగ లేదు కావ్యములు • చూడఁగ లేదల నాటకంబులన్
జూడఁగ లేదొకించుకయు • సూరిజనస్తవనీయ గ్రంథముల్
చూడఁగ లేదు నావలలు • చూడను దేశచరిత్ర లేమియున్
జూడఁగ లేదు మీకృపను • జూపుడి నాయెడ చేర్మినింపుడీ!

గీ॥ పావనంబైన శివరాత్రి • పర్వమునను
యిసుము రాల్చిన రాలఁగ • నెడము లేని
కరణి భక్తులు తదితరు • లరుగు దెంతు
కోట్లకొలఁదిగ; కోటప్ప • కొండ కడకు.

(సమస్య) భల్లూకము కడుపులోన భానుఁడు కుంకెన్

కం॥ తుల్లకుఁడగు నొక బోయం
డల్లన నినుఁ డస్తగిరికి • నరిగెడు వేళన్
విల్లుఁ గొని వ్రేయఁ జొరఁబడె
(భల్లూకము కడుపులోన; • భానుఁడు కుంకెన్॥

ఇంకా కొన్ని పద్యములు కలవు. కనుపడ లేదు.

క॥ శ్రీ విఘ్నేశ్వరుకృపచే । యీవిధమున వ్రాసినాడ • నింపులుగుల్కన్
నావిన్నపమాలించుడి । యీవిధమున మీకు నేను • యెంతయు మ్రొక్కన్॥

గీ॥ తప్పులున్నను మన్నించి • యొప్పుగాను । కృపనుజూపుడి మీకిదే • కేలుమోడ్తు
చంద్రునకునూలుపోగను • సామ్యముగను । యిచ్చితిని మీకు పద్యమ్ము • లింపుగాను॥

సీ॥ అగ్రాసనంబున • కధికారమెవ్వాని । యందున వతికాంచు • యతియుదయమున
పండితవరులంచు • పదుగురు నెవ్వాని । కీర్తించుచు రెప్పుడు • కేలుమొగిచి
తనవారు పెరవార • లనుభేదము నులేక । యొక్కటే భావంబు • నొవరఁజూపు
దైవకార్యములందు • భావమ్ము నిల్పుచు । విమలవర్తనుఁడౌచు • విలయు నెవరు

గీ॥ తాల్మియందు ధర్మజుని వి • ధమ్ముగాను । విద్యయందున శారదా • పీఠకంబు
అట్టి శ్రీలక్ష్మీకాంత రా • యాభిధాన! । వినుతి యొనరింతు మిమ్ము నే • వేడ్క మీర॥

పింగళసం॥ చై॥ శు. ౯ ఆ॥ వారం

ఇట్లు భవద్విధేయుఁడు,
చెన్నుపల్లి బ్రహ్మయ్య.

తెట్టు

(అష్టావధానము)

పింగళనామ సం॥ ఆషాఢ శు॥ దశమి శుక్రవారము (ది 29-6-1917)

ప్రార్థన.

గీ॥ శ్రీకినిరవు బోచర్ల వంశీయులగుచు
నలరు దత్తప్ప, వెంకన్న ♦ యనుసుకవుల
స్థానమౌ తెట్టు యష్టావధాన మిటుల
సేయ కృపయుంచు మిపుడు లక్ష్మీనృసింహ!

ఉ॥ రాణదలిర్ప నీ స్థలపురాణ మొకండు రచించి దాన నెం
తేని భవచ్చరిత్రి లిఖియించితి నింతకుమున్నె; నేఁడు వి
ద్యానిధులుల్లసిల్ల నవధాన మొనర్చెదఁ దెట్టులోన ల
క్ష్మీనరసింహ! నాకొసఁగుమీ జయముల్ భవదీయసత్కృపన్.

ప్రారంభము.

ఆంజనేయుఁడు రాముని గౌరవించుట.

ఉ॥ కాననసీమయందు దశకంఠుఁడు మైథిలిఁ గొంచుఁబోవఁగా
పూనికలంక కేఁగి దితిపుత్రుల గీటడఁగించి రామ భూ
జానియుదంతముం దెలిపి ♦ జానకిజీవము నిల్ప, మారుతిన్
జానకిభర్త గౌరవ మొనర్చెను దాసునిగా గ్రహించుచున్.

లక్ష్మీనృసింహస్వామి.

ఉ॥ ఈనగరమ్మునందు ప్రజలించుక యేనికొంతలేక వి
జ్ఞానత, నిందిరావిభవ ♦ సంపదలొంది త్వదీయనామమున్
ధ్యాన మొనర్చుచుండి సతతమ్మును సౌఖ్యములొందుచుండ్రి; ల
క్ష్మీనరసింహ! యిట్టులె నమేయకృపం గను మెప్డు వీరలన్.

కుమారస్వామి

సీ॥ తారకుం డనియెడి ♦ దైత్యనాథుఁడొకండు
త్రిదశగణమ్ముపై ♦ తీవ్రమైన
వైరభావంబూని ♦ ఘోరమౌ సమరముల్
గావించి వారల ♦ గాసిపరుప

వానిని గీటడంపఁగ శక్తిలేకుంట
సురసమూహమ్ము శంకరునిఁ జేరి
దేవ! తారకుఁడు ప్రాణావశిష్టులఁ జేసి
మమునొంచెననుచును ♦ మనవి సేయ

గీ॥ దేవతాళికి సేనానియై వెలింగి
తారకాసురు మ్రిందింప ♦ దక్షుఁడైన
నొకకుమారు, కుమారుని ♦ నుజ్జ్వలముగు
శూరవర్యుని గనెను త్రిశూలధారి.

అభిమన్యుఁడు

సీ॥ జనకుండు మామయు ♦ సంశప్తకులఁ జంప
వేరచోటనున్నట్టి ♦ తరినిఁ గాంచి
తమ్ముమొగ్గరము సుంతయునైన భేదించు
నైపుణు లిచట కొప్పడరటంచు
సత్ప్రగుణుఁడు తదీయవ్యూహమును బన్న
ధర్మజుఁడు మది తత్తరముఁ జెంద
బాలుఁడం చెఱిఁగియు ♦ బహుపరాక్రమమూని
దానిభేదింప నెవ్వానిఁ బిలిచి

గీ॥ పంపఁగనె, మదగజమ్ముల ♦ పైకి దుమికి
చీల్చిచెండాడు సింహకిశోర ఘటుల
కౌరవుల నెల్ల నాజి చీకాకుపరచె
నట్టిసౌభద్రుఁ గొనియాడ ♦ నగును కాదె.

అవధానాంతమునఁ జెప్పినవి.

ఉ॥ మానసమందు నెవ్వఁ డసమానపుభక్తినిఁ గొల్చునేని య
వ్వానిమనోరథంబు ఫలవంత మొనర్తునటంచుఁ దెల్ప నా
దైనసభన్ జయమ్ము గనునట్టొనరించిన యట్టిస్వామి ల
క్ష్మీనరసింహుచే యశముఁ జెందుమ! తెట్టుపురీలలామమా!

ఉ॥ శ్రీయుతులై చెలంగి, బుధశేఖరు లెవ్వరుగాని వచ్చుచో
ఆయతభక్తి వారిఁ గని ♦ యాదరణమ్మొనరింప నాడి నా

రాయణ, శ్రీనివాసులు మహాత్ములఁ గొందఱొ కల్గిరందుచే
యీయెడ సద్యశమ్ము వహియింపుము! తెట్టుపురీలలామరో!

చ॥ స్ఫుటతరలీల విద్యలను ♦ శోభిలి సత్కవితల్ రచించు ధీ
పటిమముగల్గు సత్కవులు ♦ వచ్చిన, వారు నిరాశఁజెంది వే
సటపడకుండఁ గాన్కల భృశమ్ముగ వారల కందఁజేయు వేం
కటరమణయ్యచే గణుతిఁ ♦ గాంచుము! తెట్టుపురీలలామరో!

చ॥ వనితయె యైననేమి నిజ ♦ భావమునందు నృసింహమూర్తినే
అనిశము సంస్మరించుచు మహాముదమూని యనేకధర్మముల్
బొనరుచుచున్ విశేషయశముంగను శ్రీ మహాలక్ష్మమాంబచే
తను గనుమమ్మ కీర్తి సతతమ్మును తెట్టుపురీలలామరో!

ఆయూరినుంచి వచ్చునప్పుడు చెప్పినది.

మ॥ కరణీకమ్ము ధనమ్ము గల్గుట మదిన్ ♦ గర్వమ్ము లేనట్టి, యీ
శ్వరసేవా విషయమ్మునన్ మఱపులేశం బేని లేనట్టి మీ
దరి సన్మత్సభ చేసి స్వామిపయి పొత్తం బొందు నేసల్లి సు
స్థిరకీర్తిన్ గొనినాడ నింక సెలవా? ♦ శ్రీరామమిత్రాగ్రణీ!

ఒకచోట మాచే నొక...రావుగారు సభ సేయించి
సత్కరింపనప్పుడు చెప్పినవి.

ఉ॥ ఎక్కడ దాపరించెనొకొ ♦ యీదురితాత్ముఁడు నీకు మాకడన్
టక్కరు మాటలాడియు బడాయిలుపల్కియు మాకవిత్వమ్మిం
పెక్కగ నాలకించి తనయీవి హుళక్కిగ నొనర్చి దుర్యశం
బక్కట నీకుఁజుట్టె మెడయందు భరింపుము; కాంపుపల్లెరో!

ఉ॥ కోఁతులలోన శ్రేష్ఠుఁడనఁగోఁదగువాఁడు మృషల్ వచింపఁగా
భీతిరవంత లేక సుకవిద్వయినే పారపెట్టువాఁడు నీ
ఖ్యాతిని గంగలోఁ గలుపు కాపురుషుండొకఁడుండియుండె నే
రీతిని వానిసైచుచు భరించితివోకదె కాంపుపల్లెరో!

ఉ॥ రోఁచెలు లన్నమాత్రినె జరూరుగ రొక్కములిచ్చువారి మా
పై చలమూనువారిని భవన్నికటమ్మున నిల్పితేని యా
నీచత నీకునిల్పుచు ననేకపురమ్ముల నిన్ను దెప్పు మా
దౌ చతురత్వమీ వెలుఁగవా? తగవా యిది? కాంపుపల్లెరో!

ఉ॥ ఎవఁడు ధనమ్ముసంగ సతఁడే ప్రియుఁడంచును సేవఁజేయు రో
యువిదల పజ్జ నాతఁ డెవిడో పారకోఁతలు కోయుఁగాక, వా
జ్ఞివహముచేత రూపడఁచు ♦ నేర్పువహించి చరించునట్టి మా
కవుల సమక్షమందున ప్రగల్భము లేలనొ కాంపుపల్లెరో!

ఉ॥ రెడ్డికులీను లుంటవిని ♦ ప్రేముడి మాకవితా వధూటి యే
యడ్డువచింప కిట్టుల సమాగతయై నటనమ్మొనర్ప యే
యెడ్డెయొ శక్తిలేక తన ♦ యీవినిమానును మానుగాక, నే
రెడ్డి ప్రమోదమందఁడో యెఱింగితె నొక్కని? కాంపుపల్లెరో!

శ్రీ త్రిపురసుందరీ పుస్తకభాండాగారము

కాకుమాను (గుంటూరుజిల్లా) 26- 9- 1917

ఉ॥ శ్రీ మదిఁ గోరిరేని సిరిచే విభవమ్ము వహింపఁజేయు; వి
ద్యామహిమమ్ముఁగోర నది ♦ తక్షణమే ఘటియించు; నింక తా
మేమి యొసంగుమన్న నవి యెల్లను భక్తుల కీయఁజాలి యి
చ్చో ప్రముబ్రోచు శ్రీత్రిపురసుందరినిన్ మదిసంస్మరించెదన్.

ఉ॥ పౌరులు జ్ఞానవంతులయి ♦ భాసిల పుస్తకమందిరమ్ము లే
కారణమంచు నెంచి కుతుకమ్మున నీపురవాస్తులైన యీ
సూరిజనంబు యీత్రిపురసుందరి! పుస్తకమందిరమ్ము నీ
పేరున సల్పి నార లభివృద్ధి నొనర్పుము దీనినిన్ గృపన్

గీ॥ దేశచారిత్రములఁ గాంచి తీరవలయు
కావ్యముల నెల్లఁ బఠియింపఁ గడఁగవలయు
పత్రికారాజముల్ జదువంగవలయు
తెలివితేటలు జ్ఞానమ్ము ♦ గలుగుటకును.

మ॥ ప్రతినిత్యమ్మును ప్రాలుమాలకయె వార్తాపత్రికల్ గాంచ నే
స్థితికిన్ దేశము వచ్చెనో ప్రముఖులే చేతల్ బొనర్పన్ మదిన్

గుంటూరుజిల్లా బాపట్లతాలూకాలోని కాకుమాను గ్రామములోని కొందఱు శ్రీ మహా త్రిపురసుందరీ పేర నొక పుస్తకభాండాగారము ది 28- 9- 1917 సం॥ తారీఖున

గుతుకంబందెదరో యెఱుంగ నగుటం గూపస్థమండూక ప
ద్ధతికిన్ బాహ్యులమౌదుమట్లగుట యేతన్మాత్రమే కాందుడీ!
ఉ॥ మందులమాటచే బయిసిమాలిన వస్తువులెన్నొ పంపి యు
క్తిం దగ మోసగించి పరదేశనివాసులు దేశవిత్తముల్
వందలువేలులక్షలు ప్రవాహముగాఁగొనఁ దెల్ప, దేశ మా
చందమధోగతిన్ గన విషాదమునైన వహింపనౌనుగా.

శ్రీయుత దేవభక్తుని సీతారామయ్యగారి యొద్దకు
వెళ్ళినపుడు చెప్పినవి. చేబ్రోలు. ది 3- 2- 1918

శా॥ మీవంశమ్ము పవిత్రమైనదనుచున్ మీపెద్ద లత్యంతమున్
దైవమ్మున్ ఘనభక్తితోఁ గొలిచి రంతర్వాణు లగ్గింప యం
చావృత్తమ్ము భవద్గృహాభిధ జగద్వ్యాప్తమ్ము గావించె; శ్రీ
దైవాభక్తుని వంశవార్నిధికి చంద్రా! సీతరామాహ్వయా!
చ॥ గడచిన వత్సరమ్ము కుతుకమ్మున మేమల రెడ్డిపాలెమం
దడర శతావధాన విజయమ్ము వహించినవేళ మాచెవిం
బడె భవదీయనామము; భవాదృశులేకద మమ్ము బోంట్లకున్
ఉడుగరలిచ్చి ప్రోచుట మహోన్నతరీతిని సీతరామయా!
మ॥ అవధానంబొనరింప నాశుకవితావ్యాపారముంబూని ప్రా
జ్ఞవితానమ్ము ముదమ్ము జెందునటులన్ సల్పంగ మాకావ్యక
న్య విలాసమ్ముగ నేర్చివచ్చినదికానన్ వేగఁ దత్ప్రజ్ఞ మం
త విలోకింపుము కాదటంచనకె సీతారామయా చౌదరీ!

కాపుమానుకరణం యడ్లపాటిహనుమంతరాయుఁడుగారి యాజమాన్యము క్రింద సభజ
రిపి 253 పుస్తకములతో పుస్తక భాండాగారమును స్థాపించిరి. ఈసభకు మన్నవగ్రా
మవాస్తవ్యులగు బ్రహ్మశ్రీ ప్రతాప వేంకటేశ్వరకవిగారు దయచేసి విద్యనుగురించి
యుపన్యసింపుచు చతురుగా కవిత్వమును జెప్పిమా పురవాసుల కమితానందమును గలిగించిరి.
వారిదయ యీ పుస్తక భాండాగార పోషకులు కృతజ్ఞులు. కార్యదర్శి.
—1917 సం॥ అక్టోబరు 4వ తేది ఆంధ్రపత్రిక.

ఖోస్లే పుస్తకభాండాగారోత్సవము చేబ్రోలు 19.2.1918

శా॥ నీనామమ్మున పుస్తకాలయమిటన్ నిర్మించియున్నారు మి
త్రానీకమ్మని వచ్చి యిందు భవదీయంబైన చారిత్రముల్
వీనుల్ విందుగ వీరువారొసఁగ నాలింపం బ్రమోదమ్ము నా
కే నిక్కమ్ముగ మెండుగాఁగలిగె ఖోస్లే ధీరచూడామణీ!
శా॥ నీకున్ భక్తులు నాకుమిత్రులు కళోస్నేహమ్ముచే ప్రోల్తు ల
క్ష్మీకాంతుండు కుటుంబరాయఁడలకామేశుండు వెత్తైయ్యయున్
జోకన్ దావక దివ్యవిగ్రహము నిచ్చోటం బ్రతిష్ఠించి నీ
కే కన్నీళ్లిడుచుందు రెల్లపుడు ఖోస్లేప్రాజ్ఞచూడామణీ!
ఉ॥ అగ్గలమై శుభోదయము నై శ్రుతిపేయమునై చెలంగు నీ
వాగ్గరిమమ్ముఁజూపి పరిపాలకవర్గమువారినెల్లరిన్
గగ్గురుపాటు జెందునటుగా నొనరించియు వైరివర్గమున్
బెగ్గిలజేసి నేఁడు మముఁ బెగ్గిలఁజేసితె! ఖోస్లధీమణీ!
ఉ॥ దేశహితమ్ము నర్పఁగ మదిందలపోసియు శాసనంబులన్
గౌశలమొప్పఁజేసి యధికారుల యస్సనిపించి సౌఖ్యవా
రాశిని హైందవాళి సుకరమ్ముగ నోలల నాడఁజేసి పై
యాశ లడంచిపోయితె మహాశయనాయక! ఖోస్లెనామకా!
శా॥ ఏయేచోటులఁ గాంచనెంచినను లేనేలేదు బ్రహ్మాలయం
బీయొక్కంగల పుణ్యమే మొకద బ్రహ్మనాథుఁ డిందుండె, వా
ణీ యోషామణికూడ నిట్లలరుటన్ వీరిర్వురిం గాంచు శో
భాయత్తంబున విశ్వమం దలరుమమ్మా! యింక చేబ్రోల్పురీ!

బాపట్లతాలూకా చేబ్రోలు గ్రామమున గోపాలకృష్ణ గోక్లేపఠనమందిర
కార్యాలయమున 19 వ తేదీ సాయంకాలము 5 గంటలకు దేశిరాజు హనుమంతరావు
పంతులు బి. యె. బి. యెల్ గారి అధ్యక్షతక్రింద గోఖ్లేవర్ధంతి జరుపఁబడినది......
వాసిరెడ్డి మాదయ్యగారు ఐకమత్యమునుగూర్చియు ప్రతాప వేంకటేశ్వరకవిగారు
గోఖ్లేనుగూర్చి(పద్యములు)యు నుపన్యసించిరి.
—1918 ఫిబ్రవరి 25 సోమవారం ఆంధ్రపత్రిక.

❀ చేబ్రోలు (గుంటూరుజిల్లా)

(శతావధానము)

పింగళ సం॥ మాఘ బ॥ త్రయోదశీ ఆదివారము ది 10-3-1918

ప్రార్థన

శ్లో॥ కంఠే కించి దశుభ్రమస్తి భవత స్తస్యాంగ మానీలకం
గోరాజ స్తవవాహనం భవతి పత్న్యారోహణం తస్యచ
నేత్రాణాం త్రయమస్తి తే భగవత శ్రీనాయకస్య ద్వయం
తస్మాత్ త్వాం ప్రణమామ్యహం మనసి శ్రీ నాగేశ గౌరీపతే!

మ॥ పదియాఱేడులు గాకమున్నె కవితా ప్రావీణ్యులం జేసి యి
ర్వదియేండ్లైనను బూర్తిఁ గాకమునుపే రాజా భుజంగాగ్రణీ
సదసిన్ నిల్పి త్వదీయ సత్కరుణ నిచ్చల్ నీవు బ్రోవంగ నే
డొదవెల్ గల్గు శతావధానమున మాకున్నేఁడు నాగేశ్వరా!

సీ॥ నెల్లూరిప్రాంతమం దల్లరెడ్లదరిని
విపులయశమ్ము కల్పించినావు
ఓర్వలేని జనమ్ము నొకసభసమకూర్చి
భేదభావమ్ము కల్పించినావు
నైజాముసీమ నున్న హితాళిచేఁ గోర్కెఁ
దీరంగ కాన్క లందించినావు
కవితను జెప్పించి కాన్కలీయఁగలేని
చెడుగులదూషింపఁ జేసినావు

గీ॥ విషమునేత్రుఁడవౌట తద్విధముగానె
స్నేహ వైషమ్యములఁ గల్గఁ జేసినావు
స్నేహమిత్తూరిదౌట చెచ్చెర హితంబు
నెలమి ఘటియింపుమయ్య! నాగేశ్వరయ్య!

ప్రారంభము.

(సమస్య) స్త్రీ స్త్రీయొక్క యురోజమర్దనము చేసెన్ మోహవిభ్రాంతిచే

శా॥ శస్త్రిన్ విదళించి మించఁగల చంచన్నేత్రదృగ్జాలమున్
వస్త్రంబున్ కుబుసంబునున్న తెఱఁగున్ భావించి మోహింప సూ
నాస్త్రుం డంతట బాణముల్ విసరివేయన్ కృష్ణుఁ డెట్లోర్చు శా
స్త్రీ! స్త్రీయొక్క యురోజమర్దనము చేసెన్ మోహవిభ్రాంతిచే.

నాగేశ్వరస్వామి.

శా॥ భక్తుండై తగు సీతరామయ సమాహ్వానంబునన్ వచ్చి మేల్
వక్తల్ సత్కవులెందఱో యిచట నిల్వన్ మావధానమ్ము నా
సక్తిం జేసితి; మెల్లకాలమును యుష్మద్దివ్యపాదాబ్జసం
సిక్తాత్మన్ దయచేసి ప్రోవుము నినున్ సేవింప నాగేశ్వరా!

ప్రకృతసభ.

సీ॥ నిమ్నజాత్యభివృద్ధినిం గోరు శ్రీసోమ
నాథరావు సభాధినాథుఁడౌట
శతవధానమ్మును సల్పెడివారు గా
మేశ్వరులను సుకవీంద్రులౌట
ఏతాదృశ విభవ మెల్లఁ గావించు సీ
తారామచౌదరి కూరుచుంట
సదసద్విశేషముల్ సరిగ గుర్తించెడు
పండితు లెందఱో వచ్చియుంట

గీ॥ స్వామిసన్నిధియందు విశాలమగుచుఁ
జనెడు పందిరియందు నీ సభనొనర్చి
విశ్రుత యశంబుగంటిమి పింగళయను
వత్సరము శివరాత్రి మహోత్సవమున.

ఓంకారము (ప్రణవము)

క॥ సకల జగత్కారణునకు
నికటమును సమస్తమంత్రనిధులకు మూలం
బకలంక మకలుషము ము
క్తికి తెరువు ప్రణవమెఱుఁగ ధీరవరేణ్యా!

అవధానము జరుగదని కొందరనిరి ఏలోపమువలన?

(సంవత్సరము, మాసము, తిథి, వారము యుండవలెను.)

సీ॥ *కార్యక్రమంబు వేగము మాకుపంపఁగాఁ
బడమియు నొక్క లోపంబుగాఁగ

---

* 6—3—18 (a) Sathavadhanam of Ravuri Sriramulu, Pratapa Venkateswara Kavulu Sathavadhanees. From 7-A. M. etc.,
Yours Sincerely,
D. SITARAMAYYA.

అరుదెంచియునుగూడ నావంత జాగొన
ర్వంగఁజాలు టొక్క లోపంబుగాఁగ
వేంకటశర్మయు విచ్చేయ ననికొంత
పరికించు టొక్క లోపంబుగాఁగ
పైపెత్తనంబులు వాటించువార లొ
ప్పరికించు టొక్క లోపంబుగాఁగ
గీ॥ ఎవఁడొ సభకు విఘ్నమ్ము నూహించెనేమొ
కాని, పింగళాబ్దంబు మాఘబహుళమునఁ
జను త్రయోదశీ రవివారమునను లోప
ములను బోఁద్రోలి సభసేయఁ గలిగినాము.

(సమస్య) (చందురులోనిట్టి నేల చంగలి మేసెన్)

క॥ మందాకినిలో స్నానము
నందముగ నొనర్చి శంభు డంఘ్రులుతుడువన్
గ్రిందికి వంగినతరి వా
(చందురులోనిట్టి నేల చంగలి మేసెన్.

(సమస్య) ఎంతయు వింతగాను జనియించెను సూర్యుఁడుపశ్చిమంబునన్

ఉ॥ కాంతికరప్రసారములఁ గ్రాగఁగఁజేసి జగమ్ము మాడ్చి వి
శ్రాంతినిఁజెంద రాహువటు గ్రక్కున సర్వము మ్రింగివేసీ యె
క్కింతకుఁ గ్రమ్మఱన్ విడువ నెల్లరు విస్మయమందికాంచఁగా
(నెంతయువింతగాను జనియించెను సూర్యుఁడు పశ్చిమంబునన్.)

(సమస్య) కురుకుల రాజనందనులు క్రూరత భాగమునీక బాధలన్
(ఈ సమస్య ప్రథమచరణముగ నుండవలెను.)

చ॥ కురుకుల రాజనందనులు క్రూరత భాగమునీక బాధలన్
దొరలఁగజేసి యంతపరితుష్టివహింపక కాననంబునన్
దిరుగఁగఁజేసి యింక కసిదీరక యమ్మకచెల్ల! యుద్ధమున్
జరిపెదరంట! పాండవులు శాంతివహించుటఁజేసి మిత్రమా!

హంతవ్యుఁడు, మంతవ్యుఁడు, రంతవ్యుఁడు అనుపదములు రావలెను.

క॥ హంతవ్యుఁడు దుర్మార్గుం! డెంతయుఁ గష్టములుదీఱ నెడలేకున్నన్
మంతవ్యుఁడు ధీమంతుఁడు । రంతవ్యుం డాత్మభర్తరమణీమణికిన్.

సాధువులను కనుఁగొనుట యెట్లు?

శా॥ భావంబందున నున్నరీతిగ వచోవ్యాపారమందున్ క్రియన్
బ్రావీణ్యంబుగఁ జూపుచుండి జగమెన్నన్ మిథ్యయంచెంచుచున్
దైవమ్మున్ స్మరియించుచున్ సతము యుక్తంబైన కార్యంబులన్
గావింపంగలవాని సాధువని పల్కన్ వచ్చు తథ్యంబుగన్.

(సమస్య) జనక! నాదేశజనులు తత్ స్వర్గమునకు । మేలుకొందురుగాక నీమూలమునను

సీ॥ పరిపాలనము సౌష్ఠవమె యంచుసుతియింప
పెరవారియిచ్చాను సరణమయ్యె
రాజనమ్మానవిరాజితమానన ,, ,,
విద్యాభివృద్ధియై విలసిల్లితిమటన్న ,, ,,
మతవినాశక్రియల్ మాసిపోయెనటన్న ,, ,,
గీ॥ నీవుస్వారాజ్యమే స్వర్గనిధనమనుచుఁ
దగవచించియు పోయితే దాదభాయి
జనక! నాదేశజనులు తత్ స్వర్గమునకు
మేలుకొందురుగాక నీమూలమునను.

అవధానమువలన నష్టములు.

సీ॥ ధారణాశక్తి విస్తారమైయుండుట
బుద్ధి విశేషము పూజ్యమగును
ఆశుకవిత్వ విహారమైయుండుట
కల్పనాప్రౌఢిమంగళమెయగును
శబ్దసౌష్ఠవము యోజనసేయఁగా నెంచ
ధీవరామోదమా తెన్నుఁగాంచు
సతత మాలోచనాసరణి నుండుట మది
శోఁడిమిఁ గన పరిపూర్ణమగును
గీ॥ అట్టియవధానమొనరించుయలఘుమతుల
ప్రమదవార్నిధి ప్రబలభంగములుకావె
యీతెలుంగులు మిత్రమా! యెట్టులనిన
స్వానుభవమాటఁ జెప్పఁగఁ జాలినాము.

పరధనాపహరణమువలన నష్టసుఖలు.

క॥ పలువురు నిందలొనర్తురు
తెలిసినశిక్షించికాని ♦ తీరరుప్రభువుల్
కలిగినరీతి భుజింపక
అలసులు చౌర్యమ్మొనర్చి ♦ యుందురు కిడుమల్.

పద్యము మొదటవరుసగ కరి, హరి, గిరి, సరితునియు చివరలు వరుసగ, గ్రుడ్డై, బునన్, బుతో, త్రుడ్డైఅనియుండవలెను(భాగవతార్థము)

చ॥ కరిమకరావిలుండయి వ♦గంబడి రోషముతో నుదగ్రుఁడై
హరిహరి!నన్నుఁ బ్రోవ దగ♦దా కృప లేదొకో నీ మనంబునన్
గిరిధర! యంచు వేడఁగ నె♦కృష్ణుఁడు చక్రమునన్ బ్రియంబుతో
సరి మకరిన్ వధించియు గ♦జమ్మును బ్రోచెను చాల దక్షుఁడై.

ఆంగ్లేయభాషవలన నష్టములు.

సీ॥ దేశభాషాభ్యాస♦కౌశలమ్ము వహింప।నాటంకమగునన♦ యగును గాదె
వేదమంత్రార్థ కో♦విదులయి వరలఁగ ,, ,,
నైష్ఠికవృత్తి జ♦న్మంబెల్లగడుపంగ ,, ,,
నౌకరిసేయ ను♦న్నను దేశసేవకు ,, ,,
గీ॥ తెనుఁగుమాటాడలేనట్టి ♦ స్థితికిఁదెచ్చి
యాంధ్రభాషను నామమా♦త్రావశిష్ట
ముగనొనర్చు టెఱుఁగమె ♦ భుక్తికొఱకు
గాక పూర్ణభాషను నేర్వ ♦ గడఁగ డెవఁడు.

తిక్కనకవిత్వమును పాలసముద్రముతో పోలిక.

సీ॥ ధ్వనివిరాజితమౌచు♦వనరుచుండుట జేసివిబుధజనస్తోత్ర♦ వేద్యమగుచు
అతిగభీరంబౌచు ♦ నలరుచుండుటఁ జేసి ,, ,,
మథియించుకొలఁదిని ♦ మాధుర్యమగుచుంట ,, ,,
సరసమైయెంతేని ♦ చవులూరుచుండుట ,, ,,
గీ॥ గమనవైఖరి యందమై ♦ గ్రాలుచుండ
ప్రాజ్ఞజనుల కాదర్శక ♦ ప్రాయమగుచు
పాలసంద్రంబు కైవడి ♦ స్వచ్ఛమగుచు
తిక్కనకవిత్వ మీభువి ♦ తేజరిల్లె.

స్వామి ఉత్సవము. కవిరాజవిరాజితము.

సగముశరీరము ♦ చానకొసంగుట ♦ చాలకొకప్పుడు సంతసమున్
దగవహియించియు ♦ ధారుణిభక్తుల ♦ ధన్యులఁజేయు విధమ్మునకై
నగసుతతో మృగ♦నాథునివాహము♦నన్ దగఁగూర్చొనితాఁ దిరుఁగన్
విగళితశంకను ♦ వెల్గెడిశంభుని ♦ వేడుకఁగాంచ లభించెనుగా.

యరలవశషసహఅను అక్షరములతో శరదృతు వర్ణన.

క॥ విరు విరిసియు
సరసులుశోషిల్లు,రేయి ♦ శశిలలి వెలియా
వరవారివాహశయ్యయు
సరసర వెలియా శరత్తు ♦ శ్వాశ్రీయసమై.

ఆంధ్రదేశస్థితి - లయగ్రాహి.

ఇంపలరుదేశ మను♦కంపమేయి రాజులని♦లింపులవిధంబు తిల♦
కింపుచునునుండన్।సొంపుగను భాగ్యము వ♦హింపఁదగి గొప్పగ గ♦ణింపఁ
బడి సద్యశము ♦ నింపుకొనఁజాలన్। మంపుగను నన్యులు స♦హింపకయె
సర్వము న♦శింపునటు చేయుచును♦ పెంపుగన; వారిన్। గంపితులఁ జేసియు
ను ♦ జంపియును జార్జిప్రభు ♦ వింపితముగా శుభ వ♦రంపరను కూర్చున్.

పరపతిసంఘములు. మంగళమహాశ్రీవృత్తము.

శ్రీయుతుల చెంతకును ♦ జేరి ఋణమిమ్మన దరిద్రులను గాంచుచు
ను వార।న్యాయమగు వడ్డికి ధ♦నమ్మిడుచు నిత్తురిన♦హాయము నొసంగుచితి
మిరానన్। జేయవలె దాస్యమని ♦ చెప్పుచును బాధల న♦శేషమిడుచుం
డు రవిపోవన్। శ్రేయములు బీదలకుఁ ♦ జేయుటకు జార్జిప్రభు♦సింహ
మిటు సంఘములునిల్పెన్॥

రోగముకుదిరిన వానిమనస్సు.

సీ॥ ఒడలెఱుంగకయుండి ♦ యుండువేళను బంధు
జనమెంత పరిచర్య ♦ సలిపెనొక్కొ
నాజీవమును గూర్చి ♦ నమ్మకమ్మును లేక
ఆప్తులు కేరితి ♦ యడలిరారొ

సారవంతములౌచు ♦ జనునౌషధమ్ముల
వైద్యులెన్నెన్నని ♦ వాడినారొ
దేవదూతలు నాదుజీవమ్ము లోఁగొనిపోవ
గడఁగియున్నారని ♦ కతమదేమొ.

గీ॥ కాని, దైవమ్ము నన్ను సత్కరుణతోడఁ
జూచియుండుట నిక్కమి ♦ చూడనాయె
ననుచుఁ దలపోయుచుండు తం డాత్మలోన
నామయవిముక్తుఁడౌచు నున్నట్టిజనుఁడు.

సావిత్రికథ (సీసములోఁజెప్పుడు ముందు గీతము చెప్పవలెను.)

గీ॥ దెట్టకేలకుఁ గృపఁబూని ♦ యేమికోరు
కొనెదొ వరములు మూఁడిట ♦ కోరుమనిన
జనకునకుసంతతియు, మామ ♦ కనులచూపు
భర్తజీవమ్ములను గోరి ♦ వడసె నామె.

సీ॥ ప్రథమమ్ము నని సత్యవంతుని. నాహ్వాద
యేళునిఁగా వరించునంత
బ్రహ్మపుత్రుఁడువచ్చి ♦ స్వల్పాయువగువాని
వరియింపకుమటంచుఁ ♦ బల్కినంత
శంకింపకయె శీల ♦ శమదమాదిసుగుణ
పరిపూర్ణుఁడనుచు వివాహమైతి
భర్తనుగోల్పోత ♦ బ్రదికింపుమంచు ప్రా
ర్థించుసావిత్రిని ♦ గాంచిశమనుఁ

ఆంధ్రకవిత—యౌవనశ్రీ

సీ॥ లలితమౌ చక్కకోమలగుచ్ఛములరీతిఁ
జనువృత్తములసౌరు ♦ కనఁగవలయు
సరళమైనగుళుల్సముదాయమునుగల్గి
పలుకుల నమ్ముతింబు ♦ చిలుకవలయు
నవరసాలంకృతుల్ ♦ నవిశేషముగఁగల్గి
శయ్యలరీతి సౌర్యంగవలయు

రసికావతంసుల ♦ కనమానమైతోచి
ప్రౌఢభావంబు గన్పడఁగవలయు
గీ॥ గమనమందు నిదానంబుఁ ♦ గాంచవలయు
సంధియగుచో నుపేక్షింప ♦ జనదు; నియమ
హైన్యమంది రసాభాస ♦ మందరాదు
తెనుఁగుకవితయు యౌవన ♦ శ్రీవిధమ్ము.

(సమస్య) కావున రామచిత్రఫలకంబునుగోరియు వ్రాయకుంటిగా

ఉ॥ భావజుఁ డుక్కుమీరి నిజబాణములన్ వడివేయుచుండ బా
ధావిశుండనౌచుఁ బరితాపము వాయునటంచునెంచి చం
ద్రావతిరూపువ్రాయఁదొడఁగన్ మది తాపము హెచ్చఁజొచ్చెడిన్
(గావున రామచిత్రఫలకంబునుగోరియు వ్రాయకుంటిగా)

అవధానాంతమునఁ జెప్పినది.

సీ॥ నాగేశ్వరస్వామి ♦ భోగమ్ములనుగొంత
బ్రహ్మలయంబుంట ♦ వలనఁగొంత
గణసీయులౌద్విజుల్ ♦ కల్గుటచేఁగొంత
కమ్మవార్నివసించు ♦ కతనఁగొంత
దానకర్ణుండు సీతారామునింగొంత
ప్రాజ్ఞుఁడు వెత్తైయ్య ♦ వలనఁగొంత
గ్రంథాలయమ్ములు ♦ కల్గుటచేఁగొంత
యూనియనైయుండి ♦ యుంటఁగొంత

గీ॥ భూరియశమును గాంచు చేబ్రోలుపురమ!
అస్మదవధాన మొనరించి ♦ నందువలనఁ
గోవిదజనంబు మెచ్చ యాకొంతగాని
పూర్ణయశమబ్బె నివుడు సమ్ముదముగనుమ!

ఇనగల్లు

(అష్టావధానము)

కాళయుక్తినామసం॥ చైత్రశుద్ధ ౮ ఆదివారము. ది 14-4-1918

ప్రార్థన.

క॥ శ్రీ వాణీ! నీయుత్సవ
మీవిధమున వైభవమున • నేమొనరింపన్
దావక దాసుల మగు మా
పై వాత్సల్యమ్ము నుజూప•వలయును తల్లీ!

మ॥ నవలల్ నాటకముల్ రచించి కవితా•నైపుణ్యముంగన్న కే
శవరావున్ మరివేంకటప్పయయు యుత్సాహమ్మునన్ నేఁడు మా
యవధానమ్మొనరింపఁ జేయుటను ని•న్నర్థించు మా కిందు గౌ
రవముంగూర్పుము సత్కృపాగరిమ దు•ర్గా! దేవి! కాత్యాయనీ!

ప్రారంభము.

భారతయుద్ధము-వడగండ్లవాన.

గీ॥ పైకిఁజల్లఁగఁగన్పడి • బహుళకఠిన
మగుచు భీష్మనినాదమ్ము • లతిశయిల్లు
భారతాజి నా వడగండ్ల • వానసల్పె
కృష్ణుఁడొక్కఁడె తలఁప స•హిత్తుఁడయ్యె.

క్రొత్తగొడుగనిచినిగినగొడుగుకొనినతరువాత వానిపరితాపము.

చ॥ అరయఁగనైతినో మ్మ వ్యయ•మయ్యెను వర్తకునొద్దఁగాంచకే
పొరఁబడినాఁడ పెద్దలిఁకఁ • బ్రువ్వగఁడిట్టిగలార లింక యే
సరణినినచ్చపల్కెదను • జానయుఁగూడదనునవ్వునంచు లో
కాఱఁతవహించె తుంగుగొడు•గుంగొని యొక్కరుఁడింటికేగుచున్

(సమస్య) బంధురబంధురమ్ము రతి బంధురమై తనుబంధకమ్ముగున్

ఉ॥ గంధవతిన్ ధనాంగనను • గాంచి యొకానొకపోచికోలు కా
మాంధతఁజెందికుంది అకటా సుఖమందక దాఁచు నా ధనం
బింధనమేయటంచు మది•నెంచి ధనమ్ముడి దాని కూడుటన్
(బంధురబంధురమ్ము రతి•బంధురమై తనుబంధకమ్ముగున్)

(సమస్య) పచ్చనిరాచిలుకమీఁద పచ్చికమొలచెన్.

క॥ హెచ్చైనవింతలుగల శ్రీ .
లోచ్ఛ్రయమునకేగి వింత • లోజను గనఁగా

నచ్చటఁగల నొకగుహలోఁ
(బచ్చనిరాచిలుకమీఁదఁ • బచ్చిక మొలచెన్.)

ఆంధ్రవాణీగ్రంథభాండాగారము.

సీ॥ మల్లేశ్వరస్వామి • యెల్లప్పుడిద్దానిఁ
గరుణతో వీక్షింపఁ • గలుగుచుంటఁ
బ్రోధి సద్భక్తుఁడౌ • రత్నాకరము వేంక
టప్పయ్య ప్రేమచే • నరయుచుంటఁ
గార్యదర్శియును స•త్కవియుఁ గేశవరావు
సతము వృద్ధికిఁ గృషి•సల్పుచుంట
భాషాభిమానులౌ • పౌరులుమాసమా
సమ్ము చందాల నొ•సంగుచుంట

గీ॥ వార్షికోత్సవములఁ బ్రాజ్ఞ•వరులఁ బిలిచి
పూజలొనరించుచుంటచే • భూరియశము
నంది యభివృద్ధిఁగనుచుండె • నాంధ్రవాణి
గ్రంథ భాండార మీయిన•గల్లులోన.

ఆంధ్రరాష్ట్రవిభాగము.

మత్తకోకిల॥ సన్నుతమ్ముగ నాంధ్రదేశము • సంపదన్ దులదూఁగఁగా
వన్నెవాసివహించి విద్యలఁ•బ్రౌఢమై విలసిల్లఁగా
నన్నెమో మఱిపున్నెమో యిక • నాంధ్రరాష్ట్రవిభాగమున్
గన్నినన్ బొనరించుటే తగు•కార్యమంచుఁ దలంచెదన్.

శరత్కాలవర్ణన

మ॥ అవనీనాథులు సర్వదిగ్విజయ యా•త్రార్థంబు నుత్సాహులౌ
టవలోకింపఁగనౌను; నిర్మలపయో•వ్యాప్తిన్ ఝరుల్ గన్పడున్
ధవళాకారతఁ జంద్రచంద్రికలు ప్రోం•ద్యత్ప్రీల భాసిల్లు; ను
త్సవమై యొప్పునుగాదె చూడ్కికి శర•త్కాలంబు మిత్రోత్తమా!

సత్య వైకుంఠ కైలాసము లనఁనేమి? ఎచ్చటనున్న వి?

మ॥ సొరిదిన్ వాక్పతిజీవసృష్టిని నొన•ర్చున్ సత్యలోకస్థుఁడై
పరిమన్ శౌరి తదీయపోషణము గా•వించున్ వికుంఠేశుఁడై
గరిమన్ తల్లయమున్ బొనర్చు శివుఁడున్ • కైలాసకూటస్థుఁడై
వరుసన్ భాసిలుమూఁడులోకములు దే•వస్తుత్యమై ధీమణీ!

అవధానాంతమునఁ జెప్పినది

సీ॥ అష్టావధానమ్ము ♦ లాచరించుటయందు
ప్రథమమ్ము దీతె యీ♦వరకె మాకు
శతఘంటకవనమ్ము ♦ సల్పు నైపుణియందు
బాల్యమ్ము దీతె యీ♦వరకె మాకు
సద్గ్రంథములు వ్రాయు ♦ సరణియందును గూడఁ
జౌరవయ్యెనెంతో యీ♦వరకె మాకు
దేశాటనమ్ము ప్ర♦తిష్ఠకై చేయంగ
బాహాటమయ్యె యీ♦వరకె మాకు
గీ॥ తర్కకోటీతల దీక్షఁడీ ♦ దయ దలిర్పఁ
గ్రీడియుం గృష్ణుఁ డెలమి ♦ వర్తించునట్లు
లధికమై ప్రీతి చరియించు ♦ నట్టి మాకు
వేంకటప్ప కేశవరాయ ♦ విహితులార!

సత్కారానంతరముఁ జెప్పినది.

సీ॥ కవికిశోరాదిగ ♦ ఘనమైన బిరుదమ్ము
లందఁగఁ బ్రథమ మి♦య్యదియె మాకు
ప్రౌఢులెయని చాటు ♦ బంగారుపతకముల్
లందగఁ బ్రథమ మి♦య్యదియె మాకు
నిరువుర మొకచోట ♦ నెలమి నాశుకవిత్వ
మల్లుటఁ బ్రథమ మి♦య్యదియె మాకు
నుత్సవమ్ముగ సిట్టు ♦ లూరేగుటయు కూడ
నాకమౌఁ బ్రథమ మి♦య్యదియె మాకు
గీ॥ కోటితలన్నియు దీతె మీ♦పురమునందు
మీర లిరువురు మైత్రిచే ♦ మెలఁగుచుండి
అస్మదాదులఁ బూజింపఁ ♦ దయ్యె సతము
వేంకటప్ప! కేశవరాయ ♦ విహితులార!

గీ॥ మాదుర్ణ్యవశంబున ♦ మాపురంబు। కౌతుకమ్మున రామేశ♦కవులు వచ్చి
ఇ మామనంబుల ఖల్లాస ♦ మమర జేసి। ధన్యులం జేసియుంట వం♦దనము నొనర్తు.

ఇనగల్లు, 14-4-18. —రత్నాకరం వెంకటప్పయ్య.

చుండూరు

(అష్టావధానము) ది 4—6—1918.

ప్రార్థన

ఉ॥ శ్రీరమణీవణీకృపను ♦ జెందినవారికి శారదాపదాం
భోరుహముల్ భజించదు♦వుల్ కను నేర్చినవారి కున్కికై
భూరియశోవిలాసమునఁ ♦ బొల్చు పురీతిలకంబునైన చుం
డూరునఁ జేయు మత్సభ క♦నూనజయం బిడుమమ్మ యీశ్వరీ!
మ॥ ఒకమై వాహినివున్న మిత్రమున సీ♦యూరున్ బ్రవేశింప బం
ధువులో మిత్రులు నష్టవధానమున కు♦ద్యోగింప, కాదంచు ప
ల్కక యష్టావధానిని సేయఁబూని సభ నీ♦ల్వన్ జాలి నేనిందు తా
వక కారుణ్యసమృద్ధిచే జయము గూ♦ర్పన్ మ్రొక్కెదన్ శంకరా!

పాపవినాశేశ్వరస్వామి.

సీ॥ సిరుల కావాసమై ♦ చెన్నారు చుండూరు
పురసమీపస్థమై ♦ వరలునట్టి
తుంగభద్రానదీ♦తోయంబులను నిత్య
మభిషేకముం గాంచు ♦ విభవమంది
గంగయు గౌరియు ♦ ఘనభక్తియుక్తలై
సతతమ్ము సేవలు ♦ సలుపుచుండఁ
దను గొల్చు భక్తుల ♦ దయతోడ వీక్షించి
వారికోర్కెల నెర♦వేరఁ జేసి
గీ॥ వారణాసిగంగానదీ♦తీరమునను
వెలయు విశ్వేశ్వరస్వామి ♦ విధముగాఁగ
అల్ల పాపవినాశేశుఁ ♦ డనెడునభిధ
జెలఁగుసాంబుండు మనల రక్షించుగాత.

కొడుకులు లేక తుదకు నీశ్వరుకృపచే సుతుఁడు కల్గి విద్యకు ధనవ్యయమయిన పిదప దత్పుత్రమరణము గలిగిన తలిదండ్రులస్థితి—

చ॥ కొడుకులు లేక లేక శివుఁగూర్చి తపం బొనరింప సత్కృపన్
బుడుతనొసంగ సర్వధన♦ముల్ వ్యయపెట్టియు విద్య నేర్ప నా
తఁడు మృతిఁ జెందినంతఁ దలి♦దండ్రులకయ్యెను ముల్లువచ్చి కొ
ట్టడచినరీతి యింక దర♦మా వచియింపఁగ వానిదుస్థితిన్.

(సమస్య) దుగ్ధపయోధిమధ్యమున దుమ్ములు రేగ నదేమిచిత్రమో

ఉ॥ ముగ్ధయటంచు నెంచి పరిపూర్ణముదమ్మున లక్ష్మిఁ గాంచి సం
స్నిగ్ధము నైన గంధవహ ♦ చేతులఁ దాల్చి మురారి చల్ల సం
దిగ్ధము లేక నిర్జరులె ♦ నెమ్మదిలో వెలిఁగంది యెంచఁగా
(దుగ్ధపయోధిమధ్యమున ♦ దుమ్ములు రేగ నదేమిచిత్రమో.)

సిరాబుడ్డియు—కలము.

ఉ॥ దాతలు దానపత్రములు ♦ తద్దయు వ్రాయ సుధోపమానమై
ఘాతకు శిక్ష వ్రాయు యధికారుల యొద్ద హాలాహలంబునై
ఆతతరీతి వాణికృప ♦ నందినవారి కపేక్షణీయమై
భూతిదమౌ మషీరసవు ♦ బుడ్డియు లేఖిని స్రష్టకూర్పెడిన్.

అవధానాంతమునఁ జెప్పినవి.

ఉ॥ బందుగులెల్ల నిండిన సభన్ ఘోరపాటు ఘటింపనీక నా
యందు కృపన్ వహించి విజయమ్ము ఘటించి యశమ్ము నించ నా
నందము జెందినాఁడను మనమ్మున; నీపదముల్ భజించినన్
మందునిఁ గూడఁ బ్రాజ్ఞుని నొనర్తువు నిక్కువమమ్మ పార్వతీ!

పెండ్లిలోఁ జెప్పినవి.

సీ॥ అత్తరు సెంటుల ♦ నమితమ్ముగను దెచ్చి
యిల్లు గుమగుమ జేయించినారు
అడిగిన కానుక ♦ కధికమ్ముగ నొసంగి
వియ్యాలవారి మెప్పించినారు
బందుగులెల్లరు ♦ పరితోషమును వహింప
గౌరవమ్ముల నొసఁగ ♦ గలిగినారు
భక్ష్యము లెన్నియో ♦ పలురకమ్ములఁ జేసి
వచ్చు యర్థుల దృప్తిపఱచినారు
గీ॥ గుడ్డివారలు కుంటులు ♦ కోరురీతిఁ
గూరనారలన్నంబును ♦ కొఱఁత లేక
పెట్టి వారల సంతోషపెట్టినారు
పిట్టువారింట జరుగు నీ పెండ్లిలోన.

వల్లూరు(గుంటూరుజిల్లా)లో కాళయుక్తి సం॥ వైశాఖశుద్ధ విదియ మ॥ రా॥ శ్రీ॥ చేబ్రోలు సుబ్బయ్యగారి గృహమున వారి కుమారుని వివాహసమయమున ఆయన యొద్దఁ జెప్పినవి.

సీ॥ అతిదయాశాలి వియ్యంకుండు చీదెళ్ళ
వీరయ్య యిచ్చోటఁ ♦ గూరుచుండ
ఆప్తబంధువులైన ♦ అక్కయాదిబుధులు
పరిణయమ్మును గాంచి ♦ ప్రమదమంద
లౌక్యధుర్యుండు విలాసాభిరతుఁడు వి
స్సమురాజు తగుకార్య ♦ సరణిఁ దెల్ప
నీమీఁది ప్రేమచే ♦ నామోదమున వచ్చి
విహితులెల్లరు కడు ♦ వేడ్కఁ గనఁగ
గీ॥ మానివాసంబు నా భవన్మందిరమ్ము
పండితాళి సదస్సునఁ ♦ బ్రబలియుండ
సుతునకు వివాహముం జేయు ♦ శోభఁ గాంచి
అలరుమయ్య! చేబ్రోలు సుబ్బయ్యగుప్త!

ఉ॥ హాటకమిచ్చినన్ మణులహారము నిచ్చిన భక్తియుంట వే
నూటపదారులిచ్చినను ♦ నూతన చేలములిచ్చియున్న నా
కేటికియంచు నిత్యము రమేశునిఁ గొల్చెడు నీగురుండు నా
కోటయశాస్త్రిగారి కొడుకున్నను గాంచుము సుబ్బయాభిధా!

శ్రీ॥ చీదెళ్ళ వీరయ్యగారిమీఁదఁ జెప్పినవి.

సీ॥ రావించినాఁడవు ♦ రామయజ్ఞ మొనర్చి
ధన్యుఁడైతగు అప్పదాస విబుధు
వినఁజేసినాఁడవు ♦ వీనులవిందుగ
వేంకటప్పయగారి ♦ వినుతగాన
మాలించినావు శతావధానినగు మ
త్కవితావిలాసినీ ధాటి కొంతఁ
బెట్టించినాఁడవు ♦ విప్రజనాళికి
మృష్టాన్న మెలమి సంతుష్టిఁ గాఁగ
గీ॥ కొఱఁతనేమియు లేక దిక్కులకు నిండెఁ
దావకయశమ్ము పుత్రకోద్వాహమునను

అల్ల శ్రీరామచంద్రుని ♦ యనుజులటుల
ననుజవర్గమ్ము గొల్వ వీరయ్యగుప్త!
గీ॥ నిస్తులమ్ముగ నొనరించు ♦ నీదుపుత్రి
పరిణయముగాంచ మాకు కన్పండువయ్యె
బంధుసంతతితోడ నీభవనమెల్ల
రమ్యమైపొల్చె నేడు వీరయ్యగుప్త!

పెండ్లికుమారునిపై చెప్పినది.

మ॥ అనయంబున్ వినయస్వభావమున నార్యశ్రేణి సేవింపుచున్
నినుసేవింపుచునున్న యర్థిజనమున్ ♦ నిత్యంబు పోషింపుచున్
ధనసంపాదనమాచరించుచును మోదంబందుచున్ నేర్పుచే
హనుమయ్యా! సతిఁబ్రేమ నేలుకొనుమయ్యా మేల్ చిరంజీవివై.

పెండ్లికుమార్తెపై చెప్పినది.

సీ॥ అత్తమామలయాజ్ఞ నతిభక్తినొనరించి
తలలోనినాల్కవై తనరుమమ్మ
బంధుజాలముల సపర్యలఁజేసి పూ
సలనుదారమువలె ♦ మెలఁగుమమ్మ
స్వామిపై ఘనభక్తి ♦ నోములనాసక్తి
బిడ్డలననురక్తిఁ ♦ బెంచుమమ్మ
పతికిసేవలొనర్చి ♦ ప్రేమదంబునింపుచు
సంతోషమునఁబ్రొద్దు ♦ జరుపుమమ్మ
గీ॥ మీరలిరువురుమైత్రిచే ♦ మెలఁగుచుండి
పెద్దవారలసంతోస ♦ పెట్టుడమ్మ
ఆయురారోగ్యభాగ్యమ్ము ♦ లందుడమ్మ
సద్గుణవిశాల! లక్ష్మినరసమ్మ! బాల!

సత్కరించినప్పుడు చెప్పినది.

మ॥ తొలుతన్ మేల్సరిగంచుచేలముల నత్యుత్సాహివై యిచ్చి యా
వల స్వర్ణాదిక రౌప్యపూజలొనరింపన్ భావమందెంచి కా
సుల, రూప్యమ్ముల నిచ్చియుండుటను నిచ్చో నీదుదాతృత్వమున్
బలుకన్ శక్యమె యస్మదాదులకు సుబ్బయ్యా! సుభావోదయా!

చెఱుకుపల్లి

(శతావధానము) ది 31-6-1918

ప్రార్థన

శా॥ శ్రీ కాత్యాయనికిన్ మదీయసభలన్ ♦ జేమోద్పులందీయ నా
పై కారుణ్యముదాల్పుచున్ జయములన్ ♦ వాటించుచుండన్ భళీ!
ఆకాత్యాయనితోడనున్న నిను నేనర్థింప మీ రిర్వురున్
జేకూరం గరుణింపరొక్క జయమున్ ♦ శ్రీబాలకోటీశ్వరా!
మ॥ కరముంబ్రేముడిజూపి మత్సభను నెగ్గన్ జేయుదీవంచు ని
త్తరి నస్మత్సభ త్వత్సమితమున నుత్సాహమ్ముగాఁజేయఁగాఁ
దొరకొంటిన్ మరియెట్టులో మెదా బుధస్తోమమ్ము వాటించువా
క్సరణిన్ నాకొసగంగదయ్య యనుకంపన్ బాలకోటీశ్వరా!
మ॥ వెఱగొ యష్టశతావధానములు గావింపంగ మున్నెంతయున్
జిఱుతప్రాయమునుండియున్ విహితుఁడౌ ♦ శ్రీరామునింగూడ నే
డ్తెఱఁదోడ్తోఁ గొనిపోవుచుంటినతఁ డేతేరంగ లేదిప్పుడా
కొఱతన్ మాన్పి జయమ్ము కూర్పవలె నాకున్ బాలకోటీశ్వరా!
గీ॥ ప్రాజ్ఞవర్యుఁడైన కోదండపాణిగారు
తొలుత నష్టావధానమ్ము ♦ సలుపుమనియు
జనసమితిఁ గని వాంఛించె ♦ శతవధాన
మెటులగనియెదొ బాలకోటీశ్వరుండ!

ప్రారంభము

(సమస్య) పుటములుఝల్లనెన్ మఘవపుత్రిన వౌదశనామసంస్తుతిన్
చ॥ పటుతరమైనసంగరము ♦ భారతవీరుఁడు ఫల్గుణుండు తా
కటికతనమ్ము తాల్చి రిపుకాండము నాశమొనర్చుచుండ ను
త్కటముదమూని పాండవ వితానము సంస్తుతిఁ జేయ వైరిహృ
(త్పుటములు ఝల్లనెన్ మఘవపుత్రిని వౌదశనామ సంస్తుతిన్)

బాలకోటీశ్వరస్వామి.

మ॥ నిరతం బిప్పూరి నీదుభక్తులు నినున్ ♦ నిష్పన్నమౌభక్తి నే
మఱకే కొల్పుటఁజేసి నిత్యమును యుష్మద్దర్శనం బీయఁగా

వరకారుణ్యత నిష్ఫూరంబున వసింపన్ జాలియున్నట్టి నిన్
స్మరియింతున్ దురితాపహమ్ము సకుమేశా! బాలకోటీశ్వరా!

(సమస్య) దుర్వాసునికన్న లేడు ధూర్తుఁడుభువిలో

క|| ఉర్వీశుఁ డంబరీషుఁడు। సర్వేశుని హరినిఁగొల్వ సహనరహితుఁడై
దుర్వాక్కుల నిందించిన। (దుర్వాసునికన్న లేడు ధూర్తుఁడుభువిలో)

బాలికాపాఠశాలలు.

చ|| వనితలువిద్యనేర్చి ఋజువర్తనులై మగవారిరీతి ధీ
ఖనులయికీర్తిఁగాంచమి వగన్ మనపాలకులిప్డు బాలికా
మణులకుఁ బల్లెపల్లెను క్రమంబుననిల్పెడి పాఠశాలలన్
గనుగొన వారొనర్చుయుపకారము సంస్తుతిసేయఁ జెల్లదే!

(సమస్య) కన్నఘనుఁడో భార్యగాదతనికి

ఆ|| వె|| చేదిభూమిపాలు చేఁబట్టురుక్మిణి
యనుచుదలఁపకుము త్వదాత్మలోన
శౌర్యరూపసుగుణ సంపదలనుశౌరి
(కన్నఘనుఁడో భార్యకాదతనికి)

ప్రస్తుతయుద్ధము.

ఉ|| వందలువేలులక్షలు ప్రవాహముగా జనమెల్లఁజచ్చుటన్
గొందలమందెపాలకులగుండెలు; క్షామముచేత బీద లా
నందముదక్కి పూట కశనమ్ముసులేకయె మాడుచుండి గే
మందును ఘోరయుద్ధమిది యంతముగాంచుట లెన్నఁడోకదా!

నందిమెడలోనిగంట

క|| కటుకంఠుని వాహనమై। అరయం బ్రమథగణమునకునధ్యక్షుండై
వటులెడు నందికిగళమున। నురళిం చెడిగంటమ్రోయునోంకారమ్మున్||

సీ|| పదపద్ధతి లాలిత్య పద్ధతిఁజూడంగ। దండినివేఁడుగాఁ దలఁపనేల
అనవద్యహృద్య పదార్థగౌరవమెంచ। భారవియనిపేర్చి పల్కనేల
అసమానలసదుపమాశయంబదియున్న। కాళిదాసుఁడటంచు గణననేల
మహనీయవాగ్ఝరీ మాధుర్యమదిగ్రోల। బాణునివేఁడుగాఁ బలుకనేల

(సమస్య) చెలువుగ రామలక్ష్మణులుసీతకుతమ్ములు శంభుఁడన్నయున్.

చం|| అలరుచు గాధినందనుని యజ్ఞముగాచిన వారలెవ్వ? రే
లలనకు భర్తరాముడు? తలంప శశాంకుని వైరులెవ్వ? రా
పల ధరియించు నెవ్వఁ? డలఘల్గునుఁ దేమగు మాద్రిపట్టికిన్
(చెలువుగ రామలక్ష్మణులు సీతకు తమ్ములు శంభుఁడన్నయున్)

పంచముఖాంజనేయ స్తవము.

మ|| తననుం జిత్తములో స్మరించునెడ విద్యాబుద్ధులం గూర్చి నె
మ్మనమందుంగల చింతలెల్లఁ దునిటిలో మాయమ్ముగావించి ద
ర్శనభాగ్యమ్ము నొసంగి యంత్యమున మోక్షంబిచ్చి రక్షించు దే
వుని శ్రీ పంచముఖాంజనేయుని సతంబున్ ధ్యానముంజేయుడీ.

స్టౌండు - ఉత్సాహవృత్తము.

ఎంత తమముగల్గియున్న నించుకేని కష్టమున్
స్వాంతమందు గల్గనీక సౌఖ్యదాయకం బగున్
గాంతితోడ వెల్గునట్టి గ్లాసుగల్గు స్టౌండు నీ
వెంతవెలయు నైనఁగొనుమి యేడ్తెరన్ హితోత్తమా!

(సమస్య) కాపురమేది నీది కపిగా సరిజూపుడి కాపురమ్మికో

ఉ|| లోపములున్నవారు తమలోపములన్ గ్రహియింపలేక యా
టోపము జూపియెంతయును టొంపు వహించెదు వారిరీతి మా
జూపుడి హైన్యమైనదనుచున్ వచియించెదె! యోజసేయఁగా
(కాపురమేది? నీది; కపిగా! సరి జూపుడి కాపురంబొకో)

గీ|| యని సభాస్థాత్సు జనులందఱధికముదము। నొంది నుతియింప నవధానమొప్పఁజేసి
తిక్కపురిలోనఁ గోటీశు నెదుటనీవు। వినుతకుదనాళ! ప్రతాప వేంకటేశ!

ఉ|| మీ సరసంపుసాహితియు మీపదవైఖరి మీకవిత్వమున్
మీసుకుమారకల్పనయు మీదగు ధారణ నిల్పుకొంటయున్
మీసవిలాసభాషణము మేమిటుచూడఁగ వేంకటేశుఁడో
యా సుకవీశమాళి యగు నందపు తిర్పతియో యనందగున్.

ఉ|| ఇట్టి శతావధానమున కీదుమనీయుఁడు కర్తయౌట నా
కెట్టి మనఃప్రమోదముల నేర్పడఁజేసెనొ మీరెఱుంగరే
గట్టిగ నేనుజెప్ప మరి గాఢహృదంతర ప్రేమయందు రే
పట్టునసైఁగాని కవిపార్థివుభాషణముల్ ప్రమాణముల్.

ఇట్లు సుధీజనవిధేయుఁడు
ఆకొండి సుబ్రహ్మణ్య శాస్త్రి, అగ్రాసనాధిపతి, గుండ్లపల్లి.

(సమస్య) ఉన్న వాసన వాయునే యుల్లిగడ్డ

గీ॥ గుణవిహీను నిరక్షరకుక్షు సుకవి
దూరు సభలోన నుంచుచో నూరకోను నె
వ్విల్లదుడుగాక; సెంటులోపలనుముంచ
(నున్న వాసన వాయునే యుల్లిగడ్డ)

రిజిస్ట్రరువారి ఆఫీసు.

సీ॥ భోగముల్ వారిపై మోహమ్ము నుం జెంది
కొంపగోడిని నమ్మి కొనెడివారు
వృద్ధులై తామింక పెండ్లిండ్లకై కల్లు
మాన్యమ్ములమ్మి దుర్మార్గచరులు
సారాయికై పుకై శత సహస్రంబులు
ఋణములు గావించు హీనమతులు
ఆదాయమును మించి అధిక వ్యయమ్ముల
నాచరింపగ నెంచు నీచమతులు

గీ॥ కానుపించెదరే కాని కర్షకునకు
కవులొసంగగవచ్చు గౌరవపు జనులు
కానుపింపరు సుమ్మి యీ కాలమునను
వెదకిచూడ రిజిస్ట్రరాఫీసులోన.

చలిజ్వరము - ఉత్సాహవృత్తము

ఒక్కదినమునందుమాని యొక్కదినము వచ్చుచున్
మిక్కుటముగ వాంతులెపుడు మేరమీఱియాటయున్
సురిక్కజేసి మనుజులను కురూపులుగ నొనర్చెడిన్
అక్కటకటచలినిఁగూడి నట్టి జ్వరముగల్గినన్.

తిలకము

శా॥ జుట్టుందువ్వితి బొట్టుకట్టితిని బల్ షోకుగా వహింపంగ నిం
కెట్టో భూషలుకొన్ని దాల్చితిని కానీ లోటుగాఁదోచె ని

ఉ॥ శ్రీలసదప్రమేయ సంసీరుహరీతి సుధాంశుదివ్య రా
కా లలితేందుభాతి సురకాండజయావహమై మనోజ్ఞమై
బాలురు పండితుల్ కవులపార ముదమ్మునఁ దేలియాడఁగా
గాలు భవత్కవిత్వము జగన్నుతవరా మనా వేంకటేశ్వరా!

ఇట్లు భువనగిరి కోదండపాణి, సబురిజిస్ట్రారు, చెఱకుపల్లి.

ప్పట్టుంగావున వర్ణముం దెలిపి శోభన్ గూర్చునం చెంచితాఁ
బెట్టెన్ మేల్ తిలకంబు మోమునను;నిట్లన్ వీక్షింపఁగా నేగుచున్.

చెఱకుపల్లిసంత

సీ॥ కుళ్లుకాయలుదెచ్చి గుట్టలుగనువైచి
అంత్యక్రియమ్మన కమ్మువారు
మృతప్రేతములను తాము మెండుగఁదెచ్చి సా
యంతనంబగుదాక నమ్మువారు
కాయధాన్యము తెచ్చి క్షామమ్ముగానుంట
అధిక క్రియమ్మన కమ్మువారు
పలురకమ్ముల మిఠాయిలను గావించుచు
బాలుర సంతోషపఱచువారు

గీ॥ పూసలును కుంకుమముపూనమ్మ దాసరులును
సర్వముం గొనవచ్చిన జనమువలన
ఇసుముజల్లిన రాలఁగ నెడములేక
పంచముఖకు వింత చెఱకుపల్లిసంత.

గోపాలస్వామి - మత్తకోకిల

కేళికీలుఁడవౌచు నందుని గేహమందున బాల్యమం
దాలఁగాచెడివేళ వేణువు నంచితమ్ముగ నూదుచున్
హాళిఁగొల్పితి వెల్లవారికి నట్టి నిన్మదిఁగొల్తు గో
పాలదేవ! మదీయపాప నివారణం బొనరింపుమా!

నవరత్నములు

శా॥ నానా వేదనికాయ భూషితము శుంభద్జ్ఞానవిద్యాప్రభా
ధీనోల్లాస సుధీజన ప్రకర నిర్దేశస్ఫురద్వాక్య వి
జ్ఞానానందసుమాధురీ రసము సజ్ఞానాంధకారాగ్యముం
బౌ నీసత్సభ కేగుదెంచిన మహావ్యశ్రేణి నర్చించెదన్.

మ॥ పరసత్వంబును మహోపశాంతియు సుదంచద్వాగ్విలాసంబునన్
గరమొప్పంగ విపుంగవుండనఁగఁ బ్రఖ్యాతిన్ మహింగాంచు నీ
పురుషశ్రేష్ఠు ప్రతాపవంశజా ముఖాంభోజాతముం గంటిరే
యరవిందాననరాణి కాపురము సేయన్ భక్త వాత్సల్యయై.

(సమస్య) రాముండంతట రుక్మిణీసతి కరగ్రాహమ్ము చేసె న్వడిన్

శా॥ శ్యామాబ్దప్రతిమానదేహుఁడు సమ♦స్తార్థీశుఁడౌ కృష్ణుఁ డు
ద్దామప్రౌఢిని దుష్టభూపులవడిన్ ♦ దార్మ్రరు గావించి 'తా
నే ముమ్మాటికి వత్ప్రియుం'డనుచు లో♦నెంచంగ్నృపన్ గోపికా
(రాముండంతట రుక్మిణీసతి కర♦గ్రాహమ్ము చేసెన్ వడిన్)

ఉ॥ దేవతలెల్ల రక్కసుల ♦ తీండ్రపు బాధలకాగలేక గౌ
రీవరుతోడ మొఱ్ఱయిడఁ ♦ బేర్మిముడిఁదాల్చి ప్రసన్నుఁడయ్యు దే
వావనదక్షుఁడౌచు మహి♦మాన్వితుఁడైన కుమారుఁగాంచ దై
త్యావళి రూపుమాపి సుర♦లందఱఁ బ్రోచె నతండు శూరుఁడై
చంద్రుఁడు—యమధర్మరాజు. ఉపమానము.

సీ॥ జారవృత్తిఁజరించు ♦ జనుల దినాంతమ్ము
నందు వేసటఁబెట్టు ♦ చందురుండు
జారవృత్తిఁజరించు ♦ జనుల ప్రాణాంతమ్ము
నందు వేసటఁబెట్టు ♦ నంతకుండు
స్వైరులైచోరులా ♦ జనులను భటదృష్టి
పథమునఁబడజేయుఁ ♦ బద్మవైరి
స్వైరులైచోరులా ♦ జనులను భటదృష్టి
పథమునఁబడఁజేయుఁ ♦ బాశధారి

గీ॥ రాజొకండౌటచే యమ♦ధర్మరాజొ
కండుగానుంటచే బల్మి♦ఖలులబాధ
వఱచి సత్పథచారులా ♦ వారిఁగాంచి
అలరుచుంద్రశీతాంశుండు ♦ యముఁడు సమత.

చ॥ చేఱకుపురమ్ము నందధివ♦సించు ధరామరకోటిచే శుభో
త్కరముగఁ గల్పితంబగుచుఁ ♦ గాంచు సభాస్థలిలోన వేంకటే
శ్వరకవిరాజశేఖరుఁడు ♦ భాసిలఁజేసె శతావధానముల్
నిరుపమవాక్చమత్కృతులు ♦ నిల్పి సుధారసధారలేర్పడన్.

శా॥ కత్తుల్ బూని సమస్యలిచ్చినను వీ♦క్షన్ దృష్టిసారించి యా
దాక్షిణ్యంబునకించుకేని వగ లేం♦దంబోక పూరించుచున్
సాక్షాత్కారమొనర్చు వాణి మది న♦శ్రాంతంబు ధ్యానించుచున్
దీక్షంబూనిన వేంకటేశ్వరుని కెం♦దే సాటివారుందురే?

పోలేరమ్మ

సీ॥ ఆటలమ్మయు మాకు నలముట లేకుండ। కారుణ్యమున మమ్ము కావుమమ్మ
తడపరయమురోగ♦దశవహింపఁగనీక " "
వంచలనెడివ్యాధి ♦ వశముగాకుండంగ " "
కలరా యనెడి భయం♦కరజాడ్యమును లేక " "

గీ॥ భూరికృపతోడనీవు మ♦మ్ములను సతము
కాంచితివి కాంచుచున్నావు ♦ కాంచగలవ
టంచు కేల్మోడ్చుచుండెద ♦ మధికభక్తి
లిప్పలిడుకల్పవల్లి! పో♦లేరుతల్లి!

(సమస్య) శశ్వల్లీల వెలింగె తారకలు భాస్వద్బింబమధ్యంబునన్.

శా॥ విశ్వంబెల్ల సృజించు ధాత యొకత♦స్విన్ రూప లావణ్యశో
భాశ్వశ్రీయసమైన లీల సృజియిం♦పన్ వక్త్రబింబంబునం
దైశ్వర్యప్రదమౌచు తారకలు శో♦భాయత్తమై యుండుటన్
(శశ్వల్లీల వెలింగె తారకలు భా♦స్వద్బింబ మధ్యంబునన్)

(సమస్య) ఆకాశముకఱచె నక్క అమరులు మెచ్చన్.

కం॥ ఆకాంద్రవేయు లడుగఁగ। పీఁక సుధాపాత్ర కుశల♦వేయిడెఖగమున్
పాకారిదానిఁగొనఫణు।(లాకాశముగఱచెనక్క!♦అమరులు మెచ్చన్)

జడతలక్షణము

గీ॥ కార్యనిర్వహణాసక్తి ♦ కలుగకుంట
బుద్ధియందు వికాసమ్ము ♦ పొడలకుంట
నిద్ర,యలసట, మాంద్యమ్ము ♦ నిరతముంట
జడతలక్షణమై యొప్పు ♦ సత్కవీంద్ర!

సీ॥ పోటిపోటు మనుమాట ♦ మామాట గాదంచు। నిచ్చవచ్చు సమస్య ♦ లిచ్చువారు
ఏబాటఁబోయిన ♦ నీబాపఁ డడలునో। ఆబాట దీయుద ♦ మనెడివారు
ఏచోటఁ గృతిలోనఁ ♦ దోఁచక యుండునో। ఆచోటు నిమకుద♦మనెడివారు
ఏవంక నవధాని♦ప్రావీణ్య మడఁగునో।అవంకఁ బోయెద ♦ మనెడివారు

గీ॥ వివిధవిధముల నవధాని ♦ వేలువేలఁ। బృచ్ఛకులుగొంద రీ సభ♦నిచ్చవచ్చు
నట్టులడిగిన ప్రశ్నల ♦ కన్నిటికిని। నుత్తరంబుల నందిచ్చె ♦ యుక్తిమీర.

(సమస్య) ఏతవుకొమ్మమీఁద నొకయేనుగు సింగము వేటలాడఁగన్.

ఉ॥ ఆతతరీతి వైరమున • నయ్యవి యొక్కెడఁ జేరియున్నచో
నేతరినైన తాము కల • హించుదునుగాక వనమ్మునందు; నీ
చేతము సంభ్రమించెనొ యిఁ • కేసి కలఁగంటివొ లేక కంటివో
(ఏతవుకొమ్మమీఁద నొక • యేనుఁగుసింగము వేటలాడఁగన్.)

ఉ॥ ఇన్నిటి కొక్కమాట వచి • యించెద నీవిఁదొలంగ కెంచు వాఁ
డెన్నికలోనఁ దన్నును • యింపఁగవచ్చి విలాసవైఖరిన్
బన్నగడల్ దురంతగుణ • భావములుం గవనిచ్చి యంతటన్
గ్రన్ననఁ జేచి కేల్మొగిచి • కాదని తిన్నని సున్నఁజుట్టెడున్.

సీ॥ గోపాలరత్నంబు • ప్రాపు జెన్నలరార । నీపాలఁ గరుణను • నెఱపుగాక
అనువంద నీదు జి • హ్వాగ్రంబునందున్న । నలువరాణియు సదా • నిలుచుగాక
వివిధ దేశములందు • నవధానములు సల్పి । నీకీర్తి దిశలెల్ల • నెగడుగాక
కమనీయ సౌందర్య • గాత్రంబు వహియించి । రేబవళ్ళును తేజ • రిల్లుగాక

గీ॥ సిరియు శోభనమెప్పుడు • జెందుగాక । చిరతరాయుష్యవంతమై • చెలఁగుగాక
పుత్రపౌత్ర కళత్ర స • న్మిత్రవితతి । అంతకంతకు నభివృద్ధి • నందుగాక.

ఉ॥ ముం దొక పండితుం డిచట • మోదమునన్ సభ వేగఁగూర్చియున్
బందుగులున్ సుహృజ్జనులు • బల్మరు విస్మయమందుచుండఁగా
కొందలమందు డెందమునఁ • గూర్చుడుపట్ల విశేషకాలమున్
సందియమున్ గనంబడఁగఁ • జాచెనుబో వివిధావధానమున్.

ఉ॥ ఆ యవధానవైఖరుల • నారసి యీయవధానమం దులం
దోఁచియుచు తూచఁబోకఁ గనఁ • దోఁచెడు బెండులు కొండలం బలెన్
న్యాయము కొద్దిగొప్పలను • న్యాపరీక్ష నొనర్చి పంచెఁబో
ప్రీతుని నిమ్మహామహు క • వీశ్వరు జిహ్వపయిన్ వసింపఁగన్.

ఇట్లు సుధీజనవిధేయుఁడు,
చెలుకుపల్లి వేంకటకృష్ణయ్య,
అసిస్టెంటు కరణం.

చెలుకుపల్లి;
31—6—1918.

ది 28—10—1918. నర్సాపురములో శ్రీ కొప్పర్తి యజ్ఞన్న గారికి రావుసాహెబు బిరుదు నిచ్చుసమయమున శ్రీ క్యాంపుబెల్ కలెక్టరువారి సభలో చెప్పినవి.

ఉ॥ ధీపటిమమ్ముఁ గూర్చియును • దేశములెల్లఁ జరింపఁజేసి మా
ప్రాపయి తోడునీడయయి • బాయకమమ్ములఁ బ్రోచుచుండి యే
దోపగిదిన్ యశమ్మునకుఁ • దోవనుజూపుచు నేఁటికిట్లు న
ర్సాపురిఁ జేర్చియుండిన వి • శారద శారదఁగొల్తు మాత్మలన్.

ఉ॥ సందియ మేమిలేక విల • సద్గతి విష్ణునియంశచేత మా
బందరుమండలమ్మునకు • భవ్యకలక్టరువై చెలంగు నీ
ముందర నేఁడు మాకవన • మున్ వినుపింప నగణ్యమైన యా
నందముకాదె క్యాంపుబెలు • నామ ప్రసిద్ధ మహాశయాగ్రణీ!

చ॥ తమరు ననుజ్ఞనీయఁగ ము • దమ్మునఁ గోరెదమిప్డు తొల్లి యాం
గ్లమునను షేక్స్పియర్ మొదలు • గా గల సత్కవులున్నరీతి యాం
ధ్రమునను సత్కవిత్వము క • రమ్ము ముదమ్మునఁ జెప్పనేర్చి మీ
సముఖత నిల్వఁగంటిమి ప్ర • శస్తతనమ్ముగ కల్కెటర్ ప్రభూ!

ఉ॥ నూతనులంచు నెంచుచు మ • నోజ్ఞకవిత్వము కాదటంచు మీ
చేతములన్ దలంపకుడు • చేడియతో తొలినాఁటి వాక్యముల్
ప్రీతివహింపఁ జేయకయె • వెక్కసమానొకొ అట్లె మత్కవి
త్వాతిశయమ్ము నూత్నమయి • నందున లోపములేదొ కింతయున్.

శా॥ సత్యాసత్య విచక్షణక్షమత వి • శ్వాసమ్ము లేకుండుటన్
వ్యత్యాసమ్ముగ యోజనల్ సలుపు నే • వ్వారైన మాయీసభన్
నిత్యానందము లేదుపొమ్మనిన మ • న్నింపంగ మాకెట్టులో
ప్రత్యక్షమ్మునఁ జూడఁగావలయు మ • త్ప్రావీణ్యగాంభీర్యముల్.

ఉ॥ కీర్తిగడింప వచ్చును నొ • కించుక, కాని ధనాఢ్యులైన భూ
భర్తలకైనఁ బొందఁగ ల • నస్సును శక్యముగాని బిర్దునై
వర్తిల 'రావుసాహె'బని • పాలకులిత్తురి నిచ్చిరాయె; కొ
ప్పర్తికులాబ్ధిచంద్రుఁడయి • భాసిలు యజ్ఞనమంత్రిగారికిన్.

ఆధునిక విద్యయందు ప్రఖ్యాతివహించిన రామేశ్వరకవులు సభికులెల్లరు విస్మయానంద పరవశులగునట్లు ఒకరితరువాత నొకరు లెక్కకుమించిన పద్యరత్నముల సభికుల శ్రవణభూషల నొనర్చిరి.—4వ తేది నవంబరు సోమవారం 1918 ఆంధ్రపత్రిక.

*మొగలితుర్తి

(అష్టావధానము)

కాళయుక్తి ఆశ్వయుజబహుళ ద్వాదశి గురువారం 31-10-1918.

ప్రార్థన

ఉ॥ ఔనని యెల్లవారు గొని • యాడఁగఁ బల్లెలఁ బట్టణంబులన్
బూనవధాన సత్సభలఁ • బ్రోచితివైనను నేఁడు రాజసం
స్థానమునం బొనర్చుటకు • సాహసమూనిన యట్టివార మ
మ్మా! నిపుణమ్ము మాకొసఁగు • మా మముబ్రోవుమ! వాగ్వధూమణీ!

ఉ॥ నాటికి నాటికిన్ విబుధ • నాయకులన్ దనియించునట్టి వా
క్పాటవమిచ్చి నేఁడు మహి • కాంతుని సత్సభలోన నిల్పినన్
ఓటమిఁగల్గనీయక జ • యోన్నతిమాకు ఘటింపుమంచు ము
మ్మాటికి నింకనిన్ను బ్రతి • మాలుట మానము బ్రోవు మంబికా!

ప్రారంభము.

విఘ్నేశ్వరుఁడు

గీ॥ విఘ్నములడంచి రక్షించు • వేల్పవనుచు। స్వర్ణదీపార్వతుల ముద్దు • పట్టివనుచు। భక్తజనులకు నికటక • ల్పకమ వనుచు। వినుతిఁగావింతుఁ బ్రోవు మో • విఘ్నరాజ!॥

జార్జి- మేరీ.

సీ॥ అర్కబింబం బెప్డు • నస్తమింపఁగరాని
క్ష్మాపాలన మొనర్చు • చక్రవర్తి
ఆంగ్లేయులట్టుల • హైందవులనుగూడ
సమభావమునఁ జూచు • చక్రవర్తి
మనదేశమునకు స • మ్మతివచ్చి ఢిల్లిని
సామ్రాజ్యపతియైన • చక్రవర్తి
గణనకమేయమౌ • కరణిని మనకెల్ల
సౌఖ్యమ్ము లొడఁగూర్చు • చక్రవర్తి

గీ॥ కవిత నెఱుఁగుట రామేశ • కవులెఱుంగ। రంతిసమ్మునఁ జెప్ప నా • స్వాంతమందు
దలఁచినాడను గాన నీ • ద్దానిలోన। తప్పులను మాని యొప్పుల • దలఁపుఁడయ్య.

చ॥ తిరుపతి వేంకటేశ్వర సు • ధీవరు లాది నొసర్చినార ల
బ్బురముగ నేఁడు వారిటు ప్ర • [illegible]

గీ॥ కమలయును వాణి రూపమే • కమ్ముగాఁగ। మేరి రాణిగ భువిని జ • న్మించె ననఁగ। చెలఁగు మేరినిఁగూడి సు • శ్రీవహించి। సౌఖ్యమొందుత! శ్రీజార్జి • చక్రవర్తి॥

గోపాలస్వామి

చ॥ సకలము త్వన్మహత్వమున • సంభవమౌటయు వృద్ధిఁబొందుటల్
వికలతఁగల్గు భక్తులొగి • వేఁడినయంతనె ప్రోచుచుండుటల్
సుకముల కాటపట్టగుచు • శోభిల నీపురిఁ జేయునిన్ను ను
త్సుకతను గొల్తు మో మొగలి • తుర్తి పురాధిప! గోపబాలకా!

(సమస్య) తల్లికి మగఁడౌటకన్న ధన్యతఁగలదే.

కం॥ ఉల్లము రంజిల సేయుచు। వల్లభునకు సాయపడుచు • వర్తిలుచుదగన్
వెల్లుగ సుఖమిడు సుగుణము (తల్లికి మగఁడౌటకన్న • ధన్యతఁగలదే)

ఆంజనేయుఁడు- మత్తకోకిల

వారిధి న్నిజ శక్తిచే నొక • పల్వలంబుగ దాటి త
త్తీరముంగని లంకలోఁగల • దేవి జానకిఁ గాంచియున్
శ్రీరఘూత్తము శంకదీర్చి య • నేకరీతుల సాయ మే
పార రామునికిం బొనర్చిన • యాంజనేయు నుతించెదన్.

(సమస్య) అడుసు త్రొక్కఁగనేల కాల్గడుగనేల?

గీ॥ అర్థఘటికా సుఖమ్మున • కాసఁజెంది। కులటలం గూడి వ్యాధుల • నలయనేల! వైద్యులను జేరి పలుపాట్లు • పడఁగనేల? (అడుసు ద్రొక్కఁగనేల కాల్గడుగనేల?)

మొగలతుర్తి పురవర్ణన

శా॥ శ్రీరాజన్యుల వాసభూమియయి వా • సింగాంచి యీనాటికిన్
శూరుల్ పూర్వుల సచ్చరిత్రముల ని • చ్చోఁ జాటు చిహ్నంబు లెం
తే రాజిల్లెడు కేతకీపురి సదా • దృక్పర్వమై యొప్పదే
శ్రీ రాజా నరసింహ భూపతులు వా • సిన్ వాసముం జేయుటన్.

తెలిసితి రివధానమును • సంతసమ్మొటను వారు [illegible]
[illegible] • [illegible]

అవధానము జరుగు స్కూలు.

సీ॥ ప్రాకారములతోడ పరిఘవిల్లెడిపూల
తీవెల యందంబు తెలుపఁదరమె
తళతళమనెడు కాంతులనీను భిత్తికా
పంక్తుల చెల్వంబు పల్కఁదరమె
ద్వారగవాక్షముల్ తఱచౌట వాయుప్ర
చార సౌఖ్యంబును చాటఁగలమె
బల్లలు కుర్చీలు పటములు బహుళమై
కూర్పు మోదమ్ము పల్కుటకు వశమె

గీ॥ మావధానంబు వీక్షింప మక్కువమెయి। బంధువులతోడ పండిత। వరులతోడ। అప్పల నృసింహభూపతి యరుగుదెంచ। నేఁటి స్కూలు వైభవము వర్ణించనగునె?

రాజాగారి గృహము

సీ॥ ప్రాకార వేష్టిత ప్రాభవంబై యందు
గున్న మామిళ్ళచే చెన్నుదనరి
గమగమ యనుతావి కడలెల్ల పఱపంగ
పుష్పాల తోటల పొల్పుఁజెంది
పల్కు పల్కులనెల్ల వడిపల్క నేర్చిన
శుకసంతతులతోడ శోభఁదాల్చి
కనుసన్నలనె పనుల్ గావించు దాసీజ
నంబు కిక్కిరియంగ డంబుమీరి

గీ॥ భళి! పితామహ వైకుంఠ భర్గసభల। ననుకరించుచు బహుళభోగ్యమ్మనగుచు। లలితమగుచు 'శ్రీకృష్ణ విలాస'మన దనరెను శ్రీనారసింహరాణ్మందిరమ్ము.

ఉ॥ పూలను దేనియల్ మధుపముల్ దమిఁదీఱఁగఁ ద్రాగునట్లుగా
మేలగు ముద్దుమాటలను మీరలొసర్చెడి యీ యవధానమున్
జాల ముదమ్మునం జదివి సంతసమొందరె యీ పురంబునన్
బాలురు బాలికామణులు పండితవర్యులు రాజపుత్రులున్.

గీ॥ ఖ్యాతిఁగాంచిన రామేశకవులు నేఁడు। పూజితంబైన యవధానమును బొనర్చెఁ
గాన సంతోషపెట్టఁగఁ గలమె వారి। నెన శశికిని నూలుపో గనుట వినమె
మలపాక శేరిగా[illegible], ఆస్థాన సిద్ధాంతి, మొగలితుర్తి.

ఈపురబాలికాపాఠశాల

సీ॥ బోధనాశక్తిని ముక్కాకలను దీఱి
తగిన ప్రధానబోధకుఁడు దనర
సత్కళాయుతులౌచు సన్నుతిఁ గనఁజాలి
దక్షులై యితర బోధకులు మెఱయఁ
బుటభేదనములోని భూరి ధనాఢ్యులు
దీనివృద్ధికిఁ గాంక్షఁ బూనుచుండ
ప్రతిమాస మరుదెంచి పాఠకోద్యోగియు
లరసి పెంపొందింప నలరుచుండ

గీ॥ అపరవాణీస్వరూపలై యలరునట్టి। బాలికలువచ్చి విద్యలఁ బ్రీతిఁదినంబు। బడయు యీ పురిబాలికా పాఠశాల। నోముమీ కృపఁజూపి వాణీ!మదంబ!

శ్రీ కాకర్లపూడి అప్పలనరసింహరాజుగారు తమ మందిరమునమమ్ము సత్కరించు తరిని శ్రీరాజాగారికోరికపై నొక చిత్తరువును గూర్చి చెప్పినది.

మ॥ ఒక హస్తంబది సంతసించితిమి నో హెూయంచు వాకొంట, వే
రొకహస్తంబది యీవిచూపుటకునై యున్నాగమే యంటయై
ప్రకటంబయ్యె భవన్మనోగతము చిత్రింపైన జంత్రమ్ముచే
సకలామోదముగాఁగ నీ తరిని రాజా నారసింహప్రభూ!

మ॥ అరయం దిర్పతివేంకటేశ్వర వధానాప్తిన్ స్మృతిం గల్గఁగా
యిరువై నాలుగుసత్సరమ్ములకు నేఁడేతెంచి రామేశ్వరుల్
గరిమం జేసిన యీ వధానమిఁక విఖ్యాతమ్ముగా నూపదే
సరసాగ్రేసరులార! సత్కవుల చర్చన్ శ్రీమొగల్తుర్తినిన్.

శా॥ రాజా అప్పలనాగసింహ బహదూర్ రంజిల్లగా వచ్చుట
వ్యాజప్రేమ పురీనివాసులు వధానౌత్కృత్యతం జేరుటన్
తేజస్ఫూర్తులెసంగ నీ మొగలితుర్తిన్ సత్కవిశానులా
మీ జంటన్ హరిప్రోచు సోదరత రామేశాఖ్యతన్ వర్ధిలన్.

గీ॥ ఎలమి శాఖాభిమానము నెంచుకేసి। పాటినేయక స్నేహభావంబు చేత
సోదరులవంగనుండుట చూడఁబాడి। వైదిక నియోగివైరముల్ బాసిపోయె.

గీ॥ ఎఱిగిఁ రెూఱుంగకో నిచ్చితి। మరయం బ్రశ్నంబు లిటుల నవధానమునన్
సరకుగొనకుండు డంచును। మతిమతి ప్రార్థించుచుంటి మాన్యుల మిమ్మున్.
నారపరాజు సీతారామయ్య, కరణం, మొగలితుర్తి.

*పెంటపాడు

(అష్టావధానము)

కాళయుక్తి సం॥ పుష్య శుద్ధ ఏకాదశి ఆదివారం (12-1-1919)

ప్రార్థన.

శా॥ శ్రీమంతుల్ సుకవుల్ బుధుల్ గలిగి వాసింజెందఁగాఁ జాలి యు
ద్గ్రామంబైతగు పెంటపాటిని సభం • గావింపఁగా నిత్తరిన్
ఆమోదమ్మునఁ జేరియుంట మహనీయంబైన యుష్మత్కృపన్
మామీఁదం గనఁజేసి మాకు జయమిమ్మా తల్లి! కాత్యాయనీ!

శా॥ అప్పారాయ సుధీవతంసుఁడును శేషాచార్య ధీవర్యుఁడున్
యిప్పట్లన్ సభసేయఁ గోరుటనిటన్ • హేరాళమౌ కైతనున్
జెప్పన్ మమ్ముకృపం గనందగును; నిన్ • సేవించువారల్ సభన్
మెప్పుం జెందుటకేది చిత్రమగు వాణీ! భక్తసంరక్షిణీ!

ప్రారంభము.

కోపము మంచిది.

ఉ॥ పాపుల దుర్మదాంధులను • బాపి జగమ్మును రక్షసేయఁగా
లోపము లున్నచోట్లు లవలోకనముం బొనరించి దండమున్
జూపఁగ, సత్యధర్మ పరిశోధనఁ జేయఁగ, జ్ఞానహీనమౌ
కోపముగాక ధర్మమగు • కోపముదాల్పఁగ శ్రేయమౌ జుమీ

(సమస్య) ఈశనిభార్యమీసముల కింతనిదానమె లెక్కపెట్టఁగన్.

ఉ॥ ఆశ సుయోధనుండు భవదర్థ మహీతలమీక సర్వమా
పోశనముం గొనందలప • భూరిబలాఢ్యులరయ్యుమీకల
త్యాశకుఁబోక పట్టణము • లైదిటిఁగోరితి వంటు! ధర్మజా!
(ఈశనిభార్య! మీసముల • కింత నిదానమె లెక్కపెట్టఁగన్)

(సమస్య) భల్లున తెల్లవారెనన భానుఁడు పొల్చెను పశ్చిమాద్రిపై

ఉ॥ పిల్లలు కూయఁగాఁ దొడఁగె • మీరలు లెండని వారివారలున్
తల్లులు మేలుకొల్పుటలు • తద్దయు యూరపులోఁ జెలంగఁగా
నెల్లరు ప్రొద్దుగ్రుంకెనని • యిచ్చటివారనఁగా క్రమంబునన్
(భల్లున తెల్లవారెనన • భానుడు పొల్చెను పశ్చిమాద్రిపై)

ప్రస్తుత యుద్ధము వలని లాభములు

ఉ॥ ఏచినజర్మనీ నివహ • మెల్లనశింపఁగఁ జేయుపట్లమై
దాఁచక యాంగిలేయులకు • తద్దయుసాయము జేసియుంట సం

కోచము లేక రాజు మనకున్ దయసేయు స్వరాజ్య మందు రీ
యోచన నిక్కమేని ఫల • మొందమె యుద్ధముచేత ధీమణీ!

శివ కేశవుల కభేదము-శ్లేష

క॥ గిరిధరుని భుజగ సంగతు।నరయఁ ద్రిలోకముల నేలు • నట్టిమహాత్మున్
దరణి శశినేత్రు ముని సం।స్మరణీయు ననంతు నేను • మాధవుదలఁతున్.

బ్రాహ్మణేతరోద్యమము.

మ॥ కలకాలమ్ముననుండి బ్రాహ్మణులు సఖ్యంబూని శూద్రాళితోఁ
జెలఁగం గొందఱు నూతనోద్యమములన్ • సృష్టించి వైరమ్ములం
గలుగం జేసిరి దాన నిర్వురకు సౌఖ్యం బేమియున్ లేక వ
ర్తిలగాఁ జొచ్చిరి దేశదుస్థితికి వీరే మూలమై యొప్పఁగన్.

(సమస్య) స్మరాలయమ్ము మూతువా సమర్త పెండ్లికూఁతురా!

ధరామరేంద్రులెల్ల శంభు • దర్శనం బొనర్పఁగాఁ
గరమ్ము భక్తితోడ వచ్చి • కాచియుండి రిచ్చటన్
హరార్చకా! యిదేమి చోద్య • మౌనొకో యిటుల్ జిత
(స్మరాలయమ్ము మూతువా స • మర్త పెండ్లికూఁతురా)

మత్సహాధ్యాయియగు శ్రీరామకవి తానొక్కఁడే 'సిద్ధాంతము' గ్రామములో నవధానమొనర్చెను, ఒక్క సమస్యమాత్రము జ్ఞాపకము కలదు:—

చ॥ ఇది యొక పెండ్లికార్యమె మఱేమి శుభావహ ముండె నింట నో
ముదితరో! కట్టఁబెట్టఁ, బెడమూర్ఖమె చుట్టఁపుఁ జూపువచ్చుటం
గొదువఁగ నెంచునే పసుపు • కుంకుమ తోడుత నిచ్చితేని యా
(మదగజయానకున్ రవిక • మాత్రమె చాలును చీరయేటికిన్)

ఇటులే మే ముభయుల మతిబాల్యమున పెదనందిపాటిలో అష్టావధానమొనర్చితిమి. రికార్డు లేదు. అప్పుడు "దేశాభిమానిపత్రిక"లో బ్రచురింపఁబడిన మా యవధానములోని యొకపద్యముమాత్రము జ్ఞాపకముకలదు.

పురుషవిరహము

చ॥ అకట! తలంపఁ బ్రాణపద • మైన సుశీలనుబాసి యొంటినై
యిఁక నిముసంబు నిల్వఁగల • నే విధి కెందుల కిట్టిబుద్ధి కా
ముకులకు చాలయాయువును • పోయును; పోసిన పోయనీ! సదా
సకియను గూర్చుకుండెడు ప్రజాపతి ధర్మమనస్కుఁ డెట్లగున్.

N.B. ఇట్టులే యింక మఱికొన్ని కలవు.

అత్తిలి

(అష్టావధానము)

కాళయుక్తి నామ సం॥ పుష్యశుద్ధ ౧౩ మంగళవారము (14-1-1919)

ప్రార్థన.

ఉ॥ శ్రీవనితా కృపాకలనఁ • జెన్నలరారెడు వారలెల్ల సం
భావితలీల మామకసభం దిలకింపఁగఁ గోరియుంటఁ ప్ర
జ్ఞావిభవంబు జూపుటకు • సత్సభ సేయఁగఁబూనినార మం
బా!విధిరాణి!వాణి! విజయమ్మొసఁగూర్పుమి యత్తిలిన్సభన్.

ఉ॥ ఎన్ని దినంబు లీపగిది • నేముచరింపఁగ జాతకంబులో
నున్నదొ యంతకాల మిటు • నుత్సుకతం జరియించుచుండఁ జే
రెన్నికఁ గాంచఁజేయుచు నహీనకృపన్ మముగాంచుమమ్మ ని
న్నున్ నిరతమ్ము గొల్చెద మనూనపు భక్తిని శంభురాణిరో!

ప్రారంభము

సూర్యాస్తమయము.

క॥ నళినమ్ములుముకుళించెను!పులుఁగులుతమతమ కులాయములకుంజేరెన్
ఖలులెల్ల బయలువెడలిరి!మెలమెల్లన; భానుఁడస్తమించిన వేళన్.

పౌర్ణమినాటి చంద్రుఁడు

గీ॥ కలువలువెలుంగ పండువెన్నెలలుగాయ!జారచోరుల బింకముల్ •
సడలిపోవఁ! గాంతియుతుఁడౌచు షోడశకళలతోడఁ! గుముద
బాంధవుఁ డొప్పు పౌర్ణమిదినంబు॥

లక్ష్మీవర్ణన.

ఉ॥ ఏమనుజుండు నీకృపవహింపఁగఁజాలునొ యాతఁడే మహా
ధీమహితుండు సజ్జనుఁడు • ధీరుఁ డుదారుఁడు సత్కులీనుఁడున్
నామకుఁ డర్థికల్పుఁడు జనప్రియుఁడౌచు యశమ్ముగాంచుటన్
శ్రీమహిళాలలామ! నుతి • సేయఁదరమ్మె భవన్మహత్వమున్.

CERTIFICATE.

The public of Attili assembled at a meeting held on 14—1—1919 hereby certify to the splendid intellectual feats peformed in the course of అష్టావధానము by కవికిశోర రామేశ్వర కవులు of Guntur District.

అత్తిలి, 14—1—1919. PANDIT VADULA VENKATARAMAYYA,
T. MALLAVAJHAL B. A. SUB-REGISTRAR.

సర్వేరాయి

సీ॥ ఇరువురు కలహింప • నిది న్యాయమనిచెప్పఁ
గలిగిన ధర్మాధికారి యనఁగ
తనపాలమ్మును గాంచఁ • జనుదెంచు రైతు చ
య్యన నధిష్ఠించునాసన మనంగ
సస్యమ్ము దృష్టిదోషమ్ము పొల్గాకుండఁ
బొలుపార నుంచిన • బొమ్మయనఁగ
క్షేత్ర విభజనము • జేసెడి వారల
కరయంగ ముంజేతి • యద్దమనఁగ
గీ॥ మన ప్రభుత్వమ్ము వారిచే • మనకు నొసఁగఁ
బడి పొలమ్ములఁ గాచు దేవతయనంగఁ
బొలముగట్టులఁ బుంతలఁ • బొలుచునట్టి
సర్వేరాయిని నుతియింపఁ • జనదె యార్య!

పుత్రశోకము.

సీ॥ నవమాసములు మోసి • నవసి యెట్టెట్టులో
కన్నతల్లికి శోక మగ్గలముగాఁగ
పుట్టిన దాదిగా • ముద్దాడి పెంచిన
జనకునిచింత దుస్సహముగాఁగ
నొకకంచమున మెక్కి • యొకమంచమునఁ బండి
నట్టి సోదరులు విహ్వలులు గాఁగ
నూతనమ్ముగ వచ్చి • ప్రీతిఁగొల్చెడు నాతి
పరువమ్ము బొగ్గులపాలుగాఁగ
గీ॥ విద్దెలనునేర్చి ప్రాజ్ఞుఁడై • వెలయునొకఁడు
దుఃఖమున మూడుకాళ్ళ ముదుసళులైన
తల్లిదండ్రుల ముంచి; యీ • ధరణిఁబాసె
దైవఘటనము లెట్టివో • తరమె తెలియ.

యిరోపాయుద్ధము - భారతయుద్ధము పోలిక.

చం॥ పదుగురురాజు లేకమయి • వచ్చుట సైన్యములెల్లఁ జచ్చుటన్
వదలఁగరాని బంధువులప్రాణములూడుట లక్ష్మిపోవుటల్

మదిగణియింప రెండును సమానమె యైనను వత్సరంబు లీ
కదనము తీరకుంట నధికంబన నొప్పును భారతాజికిన్.

(సమస్య) క్షత్రియులన గగనమందు ఘనతవహించెన్.

క॥ రాత్రులందళితళమనుచును జిత్రముగా దక్షసుతలు చెలువొప్పంగా దా
మైత్రి నిరువదేడయి న (క్షత్రియులన గగనమందు ఘనతవహించెన్)

శ్రీయుత పోలవరము శోభనాద్రిరావుగారు, కొలకలూరు.

చ॥ చదివినవార లాపయిరసజ్ఞులు గల్గిన వారలంచు నిం
పొదవఁగ నేటి కీ కొలకలూరికి వచ్చితి, మొక్కరైన మా
చదువది యెట్టిదో యెఱుఁగు సంగతిలేక సభం బొనర్పఁగాఁ
బదుగురు రారటం చోక నెపంబున మాసభ సేయరైరిగా.

మ॥ కవితావంశమునన్ జనించి విపులన్ ఖ్యాతిన్ విడంబించి స
త్కవియుగ్మంబు బరుదే గాదనుచు పల్కంగా రసంబౌనె మీ
భవనంబందున మిత్రిలం బిలిచి శుంభల్లీల మావిద్య సుం
త విలోకింపుము నీకె సద్యశము మించన్ శోభనాద్రీహ్వయా!

మ॥ సతమున్ మా కవితా విలాసినియుఁ బ్రాజ్ఞశ్రేణిముమ్మందు నం
చితరీతిన్ నటియించుఁగాని యెరుని జెల్వొప్పవీక్షింప దా
యత భూమీంద్రులమంచుఁ దుర్భిపడు విద్యాశూన్యవిత్తంబు సం
స్థితరండా స్తన వైఖరిన్ గనును గాదా? శోభనాద్ర్యాహ్వయా.

గీ॥ తమరు రసికులటంచును దలఁచినాము! తిరిగి వారిని వీరిఁ బ్రా
ర్థింపఁ జాల! మాజ్ఞ నిడినచో సభను సేయంగలార! మార్యజన
గేయ! శ్రీశోభనాద్రిరాయ!

క॥ మీకును మాకును బురికిని నేకరణిన్నైన యశము నింపఁ దలంపన్
యీకార్యము నెఱవేర్పుము! ప్రాకటగతిశోభనాద్రిరాయా! గేయా!

రుద్రవరపు కాశీపతిరావుగారు.

మ॥ అనఘుల్ సర్వకలావిశారదులు దివ్యాఢ్యుల్ యశఃకాములౌ
జనముల్ మీరలుగల్గ యేగడపు జల్ సేయ మాకేల మీ
రనుమానింపకె యస్మదీయ కవితా వ్యాహారముం గాంచఁగాఁ
జనుఁ; కాశీపతిరాయ! సత్కవినుతా! సంస్తూయమానాశ్రితా!

*కొలకలూరు

(అష్టావధానము)

కాళయుక్తి పుష్య బ॥ షష్ఠి బుధవారము (22-1-1919)

ప్రార్థన.

చ॥ పలువురు ప్రాజ్ఞులుండుట సభం బొనరింపఁగ నెంచ, నెంచిన
ట్టులె సమకూడియుండుట కడుంగడు సంతసమయ్యెఁ; దత్కృపా
కలితులమై వెలుంగుటకు గాంక్షజనించెను దానిఁగూడ నో
పలుకువెలంది! చెందఁగల వారమయేని కొఱంతఁగాంతుమే?

తే॥గీ॥ పురినివసియించు ప్రముఖులెల్లగను వచ్చి రస్మదవధానమును
గాంచనౌనటంచు! కొలకలూరికి మాకు పేర్గలుగఁజేయు! భారము
వహింపుమీ మహేశ్వరునిరాణి!

ప్రారంభము

వేదాంతము.

సీ॥ జీవేశ్వరైక్యమ్ము చెప్పఁజాలినదేది! తలపవేదాంతశాస్త్రమ్ము కాదె
అష్టాంగయోగమ్ము లరయఁబల్కునదేది ,, ,,
ముద్రాదిభావముల్ మొగివచించునదేది ,, ,,
సంసారబంధంబు సడలఁ జేయునదేది ,, ,,

గీ॥ జనన రాహిత్యమొనరించు శాస్త్రమేది?! సకలవిద్యల కాదియౌ
శాస్త్రమేది?! జనులమాయను విడసేయు శాస్త్రమేది?! తలఁపగాను
వేదాంత శాస్త్రమ్ము కాదె॥

(సమస్య) పిండిరుబ్బంగఁ గన్నులపండువయ్యె.

గీ॥ అవిరళంబగు రుజలచే నవసి నవసి! నోరు చవిచెడి తానత్త వారి
యిల్లు! చేరి పథ్యమ్ము విడుట చేకూరఁదలఁచి! (పిండిరుబ్బంగఁ
గన్నుల పండువయ్యె)

కోతి - మనుష్యుఁడు ఉపమ (హనుమంతునిగ కాక) సర్వలఘుసీసము.

సీ॥ అవయవములనర యగసమమైయల! మనుజుఁడు కపియును మసను దురిలు
సతతము పురములు సతతము తిరుగుచు ,, ,,
ఒరులెటు సలిపిన సరి నటు సలుపుచు ,, ,,
కృపణతఁ గలిగియుఁ జపలత దిరుగుచు ,, ,,

గీ॥ దమమును శమమునుగలిగి తపము సలిపి! స్థిరమగుమతిని దశరథ
వరతనయుని! గొలిచిన హనుమకు సమముఁ కలుగక యొగి! మను
జుఁడును కపియును తలప మనుదురిలను.

(సమస్య) సంరక్షింపుము యెల్లమందనగవాసా! కోటి లింగేశ్వరా!
శా॥ సంరోధించిన కష్టజాలమున వేసారంగ లేకే నినున్
'మాం రక్షో'యని వేడుచుండుటను బ్రేమంజూచి నాదైన యీ
సంతాపంబును నాలకింపఁ దగదా జాల్మొండ నన్నింతటన్
(సంరక్షింపుము యెల్లమంద నగవాసా! కోటిలింగేశ్వరా!)

సీతకు-విభూతికి (ఉపమ)

చ॥ జ్వలనునిచేఁ బవిత్రమయి సమ్మతిమై నిరతమ్ము తమ్ములం
గొలిచిన భక్తవర్యుల కకుంఠితరీతి శివప్రదమ్మునై
కలుష సమూహమెల్ల వెలిగాఁగఁబవిత్రులుగా నొనర్పఁగాఁ
గలుగు విభూతి భూసుతలకైవడి యొక్కటి కాదె యారయన్.

ఇంగ్లండు దేశమునకు-మన దేశమునకు భేదము.

సీ॥ స్త్రీకిస్వతంత్రమ్ము చెలగదిచ్చోటను స్త్రీకిస్వతంత్రమ్ము చెలగునచట
స్త్రీలు మెండుగవిద్య చేనొప్పరిచ్చోట। స్త్రీలెల్లవిద్యసాధింతురచట
వేదప్రమాణంబు విడజాలరిచ్చోట। బైబిలు వేదమై పరఁగునచట
వివిధవర్ణంబుల వెలయుదురిచ్చోట। శ్వేతవర్ణంబుతోఁ జెలఁగుదురట
గీ॥ విగ్రహారాధనమ్ము గావింతురిచట। మానసికపూజ గావింప బూను
దురటఁ। దాల్త్రు భూషలు వీరు వస్త్రములు వారు। అరయ నిండి
యా యింగ్లాండులందు ప్రజలు.

వీరరాఘవస్వామి.

ఉ॥ దేవ మునీంద్రవర్గము నుతింపఁగ భూమిస్థలినిన్ జనించి బా
హా విభవమ్ముచే విపులమై తగు యాశివువిల్లుఁదుంచి శో
భావహయైన సీతఁ జెయిపట్టిన వీరవరుండవౌ నినున్
భావమునన్ స్మరింపఁగ శుభమ్ములు గల్గవె వీరరాఘునా!
(సమస్య) సంయమి తన భార్యఁజూచి చాటునకేగెన్.
క॥ సంయోగీజితమతితపము శుభంయువుడై సలుపదానిభంగ మొనర్పన్
సంయోగవాంఛ వచ్చిన! (సంయమితనభార్యఁజూచి చాటునకేగెన్).

స్త్రీవిద్య.

చ॥ తెలివినిఁ గల్గి యింటిపనిఁ దీర్పఁగ నాయము గుర్తెఱింగి వ
త్సలల నిజ సంతతిం బెనుపఁ జేయుడి బంధుసపర్యలెంతయున్
సలుప పతివ్రతామహిమ సన్నుతిఁ గాంచఁగఁ జాలనెంచినన్
నెలతలు విద్య నేర్వవలె నిక్కముగాఁ బలుమాట లేటికిన్.

భీమడోలు

(అష్టావధానము)

కాళయుక్తినామ సం॥ మాఖ బహుళ పంచమి.

ప్రార్థన.

చ॥ తిరుపతికేగు యాత్రికులంతిప్రమదమ్మున నిల్చుచోటు; సు
స్థిరతర గౌతమీజలముచే కడు పావనమౌ స్థలంబు; శ్రీ
తరుణినివాసభూమి సుఖదాయకమైతగు భీమడోలులో
జరిపెడు మావధానమున సాయముజేయుమి శాంభవీ! కృపన్.
గీ॥ వచ్చుటాదిగ మాపయి భక్తిఁజూపి
నేఁటి సభఁగూర్చి యీపురినిన్ దలంప
సబురిజిస్ట్రారుగానుండు శాంతమూర్తి
యైన సుబ్బరావుని తరమా నుతింప?

ప్రారంభము

సభ దేవాలయము చెట్టుక్రిందఁ జేయుచున్నట్లు.

ఉ॥ సారమసారముం దెలియు సత్తములెందఱో వచ్చియుంట యు
ర్వీరుహమొండు చాయలను వేడుకనింప సురాలయంబునం
జేరియు నీవధానమును జిత్తము రంజిల మేమొనర్చుటం
గారుణికత్వమూని మము గాంచుత! వేలుపు వేంకటేశుఁడున్.

గులాబిపూవు.

చ॥ పరిమళయుక్తమౌచుఁ బ్రసవంబులకెల్లను రాణియంచు నీ
ధరణిని సద్యశమ్ముగని తద్దయుఁగాంచ మనోజ్ఞమయ్యు నె
ల్లరికిని వాంఛనీయమయి లభ్యజనంబులకున్ ముదంబిడన్
వరలు గులాబిపూవును బ్రస్తవమొనరింపఁగఁ జెల్లదే సఖా!

శివకేశవపరము

చ॥ దురితలతాలవిత్రుఁడు చతుర్ముఖవాసవ ముఖ్యదేవ శం
కరుఁడు గిరీంద్రధారి భుజగమ్మును బాయనివాఁడు దైత్యభీ
కరుడు తనూప్రదేశమున కాంతను గైకొనినట్టి మేటి, యే
మఱకయెమమ్ముఁ బ్రోవఁగను మాధవుగొల్చెద మాత్మలోపలన్

(సమస్య) చంద్రుండొప్పెను జాడశానుగతిం జర్చింపఁగా ధీవరా!

శా॥ ఆంధ్రక్ష్మాతల చక్రవర్తియయి బాహా ♦ ప్రౌఢిమన్ మించి నీ
రంధ్రమ్మైనయశమ్ము గాంచి యరిదో♦ర్గర్వము పోఁ జేయుచున్
తంద్రీభూతులగా నొనర్పఁగ సము♦ద్యశ్శ్లక్ష్ణుఁడౌ యా హరి
(శ్చంద్రుండొప్పెను జండశాసను గతిం ♦ జర్చింపఁగా ధీవరా!)

ముసలి మగఁడు — పయసు పెండ్లాము.

క॥ ముడుతలు బడిన శరీరము
కడుయేహ్యపుకంపు జూచి ♦ కాంతలు మెటికల్
వడివిఱచుచుండ్రి పతియని
యెడదం దల పోయ రించు♦కేనియు భక్తిన్.

బంతులాట.

గీ॥ ఆంగ్లభాషను నేర్చిన ♦ యల్పమతులు
కాంచువారికి మిగుల దృ♦క్పర్వమిడఁగ
నాడుచుండ్రి శరీరమ్ము ♦ లలయకుండ
బళిర! సంతోషములమూట ♦ బంతులాట.

కృష్ణునిమీద సత్యభామకు కోపము.

మ॥ నిరతంబేలనొ రుక్మిణీ యువతిపై ♦ స్నేహమ్ము వాటించి త
త్తరుణీరత్నముతో విహారము సము♦ద్యల్లీల గావించి న
న్నరయంబోవకె పారిజాతకుసుమం ♦ బాకాంతకే యిచ్చినా
డరరేయంచును సత్య కృష్ణుపయి రో♦షాధిక్యతన్ జూపెడిన్.

సభాంతమునఁ జెప్పినవి.

మ॥ తొలుతన్ సభ్యులరాక సందియములోఁ ♦ దోచెన్‌గదా నీకు కో
వెలనిండంగ జనంబు క్రిక్కిరియఁగా ♦ విచ్చేసిరీవేళ వా
క్కలనన్‌జూపి ముదమ్ము కూర్చితిమి సం♦త్కారమ్ము గావించఁగా
వలయున్ గొప్పగ మంచిరాజకుల సు♦బ్బారాయ మాకీతరిన్.

ఉ॥ ఎందఱొ మాసభన్ గన సం♦హీన ముదమ్ము వహించుటొండు మా
యం దసమానమైన హిత♦మాత్మ వహించిన సద్గుణుండు స్రి
క్చందన.తుల్యభాషియు భి♦షజ్మణి జోగయశర్మ రాక యా
నందము గూర్చుటొండు గని♦నారము యీసభలో మహేశ్వరీ!

---

*గుండుగొలను

(అష్టావధానము)

సిద్ధార్థి ఆశ్వయుజ శుద్ధ నవమి శుక్రవారము ది 3-10-1919.

ప్రార్థన

సీ॥ మొగలితుర్రినృపాలు మ్రోలనుసభ చేశి పూలదండల పూజబొందినాము
నరసాపురపుకలెక్టరుసభలోపల నాశుధారను మెప్పులందినాము
అధికారవర్గంబు నాహ్లాదమొందంగ నత్తిలిసభను మెప్పందినాము
ఓవరుశీయరులొక్కుమ్మడిగ మెచ్చఁ బెంటపాటిసభఁ గావించినాము

గీ॥ భీమడోలున సభను మెం♦ప్పించినాము। తల్లి! శారద! త్వత్కృపాత్కటవశా
వలన। గుండుగొలనున సద్యశం బుండునటుల। నెలమి నీసభ గెల్పుమా
కీయుమమ్మ!

ఉ॥ కొందలు త్వత్కృపాగరిమ♦కున్ గుఱికాకమత్తేమొ భంగము
జెందెదరంట! యొక్కయెడఁ ♦ జెందెదరంట మహాయశంబు; నా
చందముగాక యెల్లెడల ♦ సద్యశమే ఘటియించి మమ్ము నా
నందముతోడఁ బ్రోచు నిను♦నమ్మి భజించెదమమ్మ శాంకరీ!

ప్రారంభము.

ప్రకృత సభ

చ॥ అతులిత దేశభక్తులయి ♦ నట్టి మహాత్ములు సత్కవీశ్వర
ప్రతతియుఁ బౌరముఖ్యులును ♦ బల్విధ పుస్తకమందిరమ్ము నం
గుతుకముతోడ మాసభ స♦నూనముగా ఘటియించుటన్ సర
స్వతిని మదిన్ భజించి సభ♦సల్పఁగఁ బూనితిమేము యిత్తరిన్

గులాబిపువ్వు

మ॥ అరయన్ సౌరభశోభితంబగుచు సం♦మ్యక్కాంతివంతంబునై
విరులందున్ గణనీయమై చెలువమై ♦ విఖ్యాతమై యొప్పి య
త్తరువుంగూర్చునదై సుఖాన్వహిత. జే♦తః ప్రీతిగా నొప్పుటం
దరమానొక్క గులాబిపూవును నుతిం♦చన్ మాకు నీవేళనున్.

గురువు వేశ్యయింటికిఁబోవ శిష్యుఁడు నవ్వుట

కం॥ బడిలోనసీతులెన్నియొ। నుడివియు నిజగురుఁడుసుంత♦న్యూనతఁగనకే
గడనచెలియింటికరుగఁగఁ। గడుపుబ్బగనవ్వె వాని♦ గనిఛాత్రుండున్.

స్వరాజ్యము వచ్చినభారతీయుల సంతోషము.

సీ॥ మనదేశద్రవ్యంబుమనదేశమునసుంటఁచూమదేవతబాధసమయగలదు
కళలు, వృత్తులువృద్ధిఁగల్గుటచే బీదసాదులు బ్రతుకగాఁజాలగలరు

బానిసత్వముపంచబంగాళమైపోవస్వేచ్ఛాభివృద్ధిజీవింపఁగలరు
ఉన్నతోద్యోగమ్మునొందినమనవారుమనదేశమభివృద్ధిఁగననౌన త్రుటి
గీ॥ ధరణినెల్లెడ తలయెత్తి తిరుగఁగలము। వేయియేల! సర్వమ్ములభింపఁ
గలవు।బీద పెన్నిధిఁ గాంచిన విధముగాను। ప్రిమదమగును స్వరా
జ్యమ్ము బడయఁ గలుగ.

తి ల క్ మ హా శ యుఁ డు

ఉ॥ దేశహితమ్మునర్పి నిజ•దేహముననైన నొసంగనెంచి ఆ
వేశముగల్గి పాలకులె • విస్మయమందఁగ రాజనీతులన్
గౌశలతన్ వచించియు జ•గన్నుతుఁడైన తిలక్ మహాశయున్
ఈశుసమాను భక్తి నుతి•యించిన శ్రేయము లబ్బు నిత్యమున్.

జయజయ యని ప్రతిచరణము తొలుత నుండవలెను.

జయజయ శాంకరి • శంభునిసుందరి • సర్వజనావని శైలసుతా
జయజయ కాళిక • చండి యుమాసతి • సన్నుతగాత్రిని దక్షసుతా
జయజయ దానవ•శాసని చిన్మయి • సంసృతిదుఃఖనివారిణినీ
జయజయ మామక • సంస్థితహృజ్జల•జాకర దివ్యవిహారిణినీ.

(సమస్య) బాలకుమీసమ్ము లమరె బళి!అందముగా

కం॥ బాలికయైనశిఖండియు। హాళిన్ వనమందునొక్క•యక్షునివహిమన్
గ్రాలిపురుషతనుగనెనా।(బాలకుమీసమ్ములమరె•బళి!అందముగా)

(సమస్య) పల్లవులే నిజభర్తలారయన్

చం॥ జననమునొందుటాది సద•సద్విషయమ్ము లెఱుంగఁబోక పా
వనమగు పెండ్లిమాని మధు•పానముచే వ్యభిచారవృత్తిచేఁ
దనువు గలంతదాక దురి•తమ్ములొనర్చెడు వేశ్యజాతిలో
వనితల కెల్లవేళలను • పల్లవులే నిజభర్తలారయన్

వచ్చునప్పుడు శ్రీ భోగరాజు వీరవెంకయ్యగారిమీఁదఁ జెప్పినది

చం॥ మునుప్రవరాఖ్యుఁడెంతయుఁబ్ర•మోదముగానతిథివ్రజమ్మునున్
దనిపెనటన్న వాక్యములు • దబ్బరగా మదినెంచి నేఁడు నిన్
గనుఁగొనుటాది సూనృతము•గా గురితించినవారమయ్య యి
ట్లనుదినమందు మాదృశుల • నారయుచుండుట వీరవెంకయా

* నెల్లూరు

(అష్టావధానము) 9 జూన్ 1920.

ప్రార్థన.

శా॥ శ్రీమంతంబు పినాకినీజల పవి•త్రీభూత ముద్యద్యశో
భూమం బూర్జితశోభితంబయి సదా • పొల్పొందు నెల్లూరినిన్
ధీమంతుల్ గల యీసభం గవనమెం•తేఁజెప్పఁగాఁజేసి మా
సామర్థ్యమ్మున కూతగా నిలువుమీ • శర్వాణి! ప్రేమమ్మునన్.

ఉ॥ పల్లెలఁ బట్టణంబుల స•భల్ పొనరించితి మైనవానిలో
నెల్ల గరీయమై ఘన క•వీంద్రుని తిక్కన జన్మభూమియై
అల్లన వైభవాస్పదము•నై నెఱజాణల కాలవాలమౌ
నెల్లురిలోన మాసభల • నీకృపఁజూపుమి రంగనాయకా!

ప్రారంభము.

(సమస్య) కన్నెనుడివిని ఓతువు కానఁబడియె.

గీ॥ అనుదినమ్మును గారాబ • మతిశయింపఁ
గడుపునిండఁగ క్షీరమ్ము • కాచిపోసి
తమిని సాఁకెడి కన్నియ • తన్నుఁబిలువ
(కన్నెనుడి విని ఓతువు • కానఁబడియె).

శ్రీరామ కల్యాణము

శా॥ పాకారి ప్రముఖామరార్చితుని పా•పధ్వంసనున్ రాము, సీ
తాకాంతామణి సన్మనిప్రకర మా•కాంతున్ విలోకింపఁగాఁ
దాకేల్వట్టె; సురాళి దుందుభులమ్రో•తల్, పుష్పవర్షంబులున్
నాకంబందునవింప; నాజనకుఁ డా•నందాబ్ధి నోలాడఁగన్.

రామపట్టాభిషేకము—అన్నప్రదానము.

సుగంధి॥ భూసురాళి షడ్రసాన్న•ముల్ భుజించి తృప్తి ను
ల్లాసమందు టేమి! యీయి•లం బ్రజాళి కంతకున్
భాసురమ్ముగాఁగ నన్న•పానముల్ పొసంగియున్
వాసిఁగాంచె రామమూర్తి•పట్ట మెక్కువేళలన్.

అగ్ని ప్రవేశానంతరముసీత అన్యాపదేశముగా లక్ష్మణునితోఁ బల్కుట

మ॥ వరదీనారశలాక మెక్కపరి వి•శ్వబ్రాహ్మణుం డాత్మమం
దిరమందుంచిన మాత్రి, మాయకుఁడు క•ల్తీచేసె నేమాయటం

ఈరుశంకాన్వితబుద్ధి నగ్ని పుటముం దుంచన్ విశుద్ధత్వమా
టెలుగంజాలియు నాత్మశంకవిడరే మీ! ధీమతుల్ లక్ష్మణా!

సభనుగూర్చి

ఉ॥ విశ్వసనీయమైనది కవిత్వమటంచును దత్ప్రభావమో
యీశ్వర లబ్ధమంచు గ్రహియించిన వారలు మీరలౌటచే
శశ్వదనూనవాగ్విభవ సంపదలేర్పడ నీశుకూర్మి రా
మేశ్వరు లీసభన్ జరిపి రెంతయు సింహపురీ వరమ్మునన్.

(సమస్య) చేపనుదిని బ్రాహ్మణుండు చేడియఁగూడెన్.

కం॥ ఔపాసనమ్ము రేయి య। పూపమ్ములు కొన్ని పెక్కు పోలికలాదవన్
తీపిగఁ జేయఁగ జక్కెర। (చేపనుదిని బ్రాహ్మణుండు చేడియఁగూడెన్॥)

(సమస్య) స్తనమే నాకిష్టమనుచు సన్యాసి యనెన్.

కం॥ అనయము జప మొనరింపగ। యనువైయఘనాశనమ్ము నగుచున్ మిగులన్
ఘనతరరుద్రాక్షలగో। (స్తనమే నాకిష్టమనుచు సన్యాసియనెన్).

వ్యస్తాక్షరి వేపములో నొసఁగఁబడెను. గంటలు 88

శ్లో॥ దక్షిణాశాం దధానావ। వృధీచ్యాం దిశి సంస్థితే
రామేశ్వరా కావ్యకళా। రమేశ్వర సమాహ్వయా.
—పిడుపాటి శేషాచలశాస్త్రి, నెల్లూరు.

చం॥ సరసులు సద్గుణాఢ్యులు వివేకులయశస్కులు తర్క సత్కళా
నిరతులు వేదపాఠకు లనేకులతో వెలుఁగొందు సత్సభాం
తరమున మీరు జేయ యవధానము జేయఁగ నేర్చినట్టి మీ
నిరుపమ పాండితిం బలుక నేర్తుమె సత్కవులారా! యుత్తరిన్.

ఉ॥ మీను మా సింహపురీవరంబు కడు ప్రకాశించెన్ వినోదించె న
త్యమితాశుప్రసవావధాన కవితావ్యాపారముం జూచి స
త్కృతమహావర్యులు శోభినట్లు కవులారా! గౌరవింపంగఁ దా
నౌ మహానందము నొందఁగోరుచు నివేప్రయిక్కల్ ఘటించుతఁ సదా.

గీ॥ కొండయంత దేవుని కొండయంత। ప్రతిచేఁ బూజఁ జేయంగ వలనుపడునె
చేతనైనంత గౌరవించితిమి కాన। తప్పులున్నను మన్నింప నొప్పు మీకు.

నెల్లూరు,
9—6—1926.

ఇట్లు,
సుసర్ల రామమూర్తి.

నెల్లూరిలో అయిలూరివారి సత్రములో రామేశ్వరకవు లష్టావధానము చేసిరట.
—18 జూన్ 1920 ఆంధ్రపత్రిక.

* నెల్లూరు

(అష్టావధానము) 11 జూన్ 1920.

ప్రార్థన.

ఉ॥ శ్రీయుతులైన రెడ్డికులశేఖరు లిందు వసించియుంట వి
ద్యాయుతులైన ప్రాజ్ఞజన మష్టవధాన శతావధానముల్
సేయుచు నుండురంచు విని చేరితి మేమును; మొన్న మాసభన్
నీయవాళో జయంబు నటులే కృపఁజూపుము నేఁడు భారతీ!

ఉ॥ పాలెకు పారెకున్ సభల స్వల్పఁగఁ జేసి బహూకరింపఁగాఁ
గోరెడు మిత్రవర్యుల కకుంఠితమోదము సంఘటింపఁగా
నేరుపదెట్టులుండినను నిత్యము నిన్మదికొల్చుచుంట వా
క్స్ఫూర్తిఁ జేయుమీ త్రిపురసుందరి! నేటిసభన్ కృపన్ మమున్॥

ప్రారంభము

రాముఁడు సీతకు హారము నొసంగుట.

సీ॥ భరతాదిసోదరవర్గంబు భక్తిమై
వీవనల్ చేపట్టి విసరుచుండ
హనుమంతుఁడాదిగ తనను గొల్చెడు వార
లచ్చోట నాహ్లాద మందుచుండ
వరుణుఁడాదిగ దేవ పరివారయుక్తులై
వజ్రికూడను వేడ్క వచ్చియుండ
గౌతముఁ డత్రి యగస్త్య వసిష్ఠు లా
దిగ మునిజనములు దీర్చియుండ

తే॥ గీ॥ అమరవిభుఁ డొసఁగిన రత్నహారము రఘు
శేఖరుఁడు నిజపట్టాభిషేకవేళ
జానకి గుణమ్ములకు మెచ్చి సంతసమున
నమరులు నుతింప నామెకం దమున నిడియె॥

కపటసన్యాసి - లయగ్రాహి.

సొంపమరిన వేషముధరింపఁ గను నేర్చియును మంపుతన మేమి
కనుపింపకయె యుండన్! యింపయిన మాటలు వచింపుచును
బూటకము నింపగను బత్తివహియింపుచు చరింపన్! సంపద

గట్టినెల వింపుగను కన్గొనివసింపుచును ద్రవ్యముగ డింపు
చునునుండఁగ౯। గొంపలను నార్పుటకు గుంపులుగ కుచ్చితత
నంపుయతు లిప్పు డగుపింపఁ గను మార్యా!

సీత నడవిలో డించుట.

శా॥ దీక్షంబూనితి; లోకనిందలను నేఁ ద్రుంచ౯ నిర్వ్యాజాల నే
నాత్మ౯ జానకిఁ బాయఁ గాన యనుజా! అత్యుగ్ర శార్దూలహా
ర్యక్షానేకపసంచరాటవిని నాయాజ్ఞ౯ ధరాజాత ని
ష్ఠే క్షిప్రమ్ముగ డించి రమ్మనుచుఁ జెప్పె౯ రాముఁ డత్యుగ్రుఁడై.

రామ రావణుల యుద్ధము.

సీ॥ లోకత్రయమ్మును చీకాకు పరచెడు
ఖలుఁడ! రమ్మని రాముఁ డలుకఁ బలుక
మానవాధమ! నిన్ను మర్దించి భుజియింప
వచ్చెద నంచు రావణుఁడు పలికి
నాగాస్త్రముల రామనరనాయకుని నొంపఁ
గరుడాస్త్రమున వాని సరఁగఁ ద్రుంచి
నానా శరముల భూనభములు నిండఁగ
పౌలస్త్య తనువుపైఁ బర్వఁ జేసి
తే॥ గీ॥ మునిజనమ్ములు దేవ సమూహములును
ఉరుతరానందవార్ధిలో నోలలాడ
ఖరునికినిఁ దోడు పంపె స్వర్గమ్మునకును
రావణునిఁ గూడ, కడిమి శ్రీరాముఁ డెలమి॥

అవధానాంతమునఁ జెప్పినది.

ఉ॥ స్టోనుసుపేటలోఁ గలుగు సజ్జనులార! బుధేంద్రులార! మీ
పైనను బేర్మి మామక సభల్ పొనరింపఁగఁ జేసి తృప్తిగాఁ
గానుకలిచ్చియుంటఁ గుతుకమ్మవహించితి మింక నిట్టులే
మానక స్నేహభావమున మమ్ముఁ గనుంగొనుఁడయ్య సర్వదా.

* నెల్లూరులో

విజయఘంటాప్రదానసమయమున జరిగిన ప్రత్యేకసభలోఁ జెప్పిన
పద్యములలో కొన్ని

మ॥ ఒకకృష్ణుం డొనరించు సాయమునకే యుద్వృత్తిత౯ పాండుపు
త్రకు లుర్వీతలమెల్ల నేలి రిపుడెంతగా మాకు కృష్ణద్వయం
బకలంకస్థితితోడ నీడలయి సాయం బెప్డు గావింపఁ బూ
నికతో నుంట సుఖంబుఁ గంటిమి సుమీ నిం జేరి నెల్లూర్ పురీ!
ఉ॥ ఏమని చెందుటాదిగ ననేకవిధమ్ముల గౌరవించుచు౯
ప్రేమ స్వకీయమందిరము వీడఁగనీక "అనుంగు చుట్టమా
యేమి"యటంచు లోకులుభ్రమింపఁగ మోచరలాన్వయుండు శ్రీ
రామబుధుండు మమ్మగన రంజిలినార మమేయభంగుల౯.
శా॥ నీయుచ్ఛ్రాయయశంబుఁ బల్కఁ దరమే నెల్లూరి ప్రాంతమ్మునం
దేయే చోటుల కేఁగ తావక యశంబే మాకు నాలింపఁగా
నాయెం దావకమైత్రి నేఁ డిటుల లభ్యంబౌట మాయాత్మలా
రా! యెంతేనియు సంతసించినవి సుబ్రహ్మణ్య విద్వన్మణీ!
మ॥ చనువుంగల్గుట పల్లెలందరయ ప్రాజ్ఞమ్మన్య లేరైన యి
చ్చిన బిర్దుల్ గొన నేమిలాభము బుధశ్రేష్ఠుండవై సద్యశో
ఖనివౌ నీవిట హేమకంకణముల౯ గంభీరవాభిఖ్యన
ర్పణ సేయం గొనకీర్తిగాక కదుః సుబ్రహ్మణ్య విద్వన్మణీ!

ప్రకటన.

గుంటూరుమండల వాస్తవ్యులును "కవికిశోర" బిరుదాంకితులును శతావధానులు నగు బ్ర॥ శ్రీ॥ రామేశ్వరకవులు యీ పేటలోఁ గావించిన రెండవధానములలో జూపిన ప్రతిభావిశేషమునకు వారిని విజయఘంటాప్రదానాదికములతో సత్కరించుటకు శ్రీ కన్యకాపరమేశ్వరీ దేవాలయములో నీదినము సాయంకాలము 5గంటలకు సభజరుగును. బ్రహ్మశ్రీ దుర్భా సుబ్రహ్మణ్యశర్మగారు అగ్రాసనాధిపత్యము వహించుటకు దయతో నంగీకరించిరి. భాషాభిమానులెల్లరీసభకు విచ్చేయ ప్రార్థితులు.

స్టోన్‌హౌస్‌పేట, నెల్లూరు,
18—6—1920

ఇట్లు,
ఘంటసాల రాధాకృష్ణయ్య,
కాణికి గోపాలకృష్ణయ్య.

గీ॥ సభకు నైప సుబ్రహ్మణ్యశర్మ, అలవు
రాణ పిచ్చయ్యశాస్త్రి, యేనాదిరెడ్డి
వేమురికులుండు శ్రీరాము విబుధుఁడాది
పండితులరాక సమ్ముదావహమునయ్యె.

మత్త॥ ధీవిశేషము గల్గఁజేసియు దేశముల్ వడిద్రిప్ప చ
ష్టావధాన శతావధానము లందుమాకు జయమ్ము శో
భావహమ్ముగ నిచ్చిబిడ్డను లందఁజేసిన తల్లిరో!
కావఁగావలె మమ్ము నిత్యము కన్యకాపరమేశ్వరీ!

బ్రహ్మశ్రీ రామేశ్వర కవియుగ ప్రశంసా పద్యరత్నములు.

ఉ॥ మీరలిదే విరమ్ముగ నమేయవధాన విధానదక్షతన్
భూరమణీశ్వరుల్ ముదము బొందగ నాటపహార్లనీయఁగాఁ
బేరవహింపఁగా జగము వేవరు మిమ్ము నుతింపఁ జేయువ
జ్ఞార్థకుఁడు మాపతి సహాయకరుండగు మీకు సెప్పఁకుశ.

చ॥ తమకు నొసంగినట్టి బిరుదంబు సుదంబు దనర్చు పండిత
ప్రముఖుల కెల్లవారికిని పై బిరుదమ్ము సార్థకమ్ముగాఁ
దమ రొనరింపఁజేయు నవధానవనంబున సంచరించు సిం
హములనఁబేరు నిల్పుకొనఁదయ్య యశంబు గణింపు సెప్పఁకున్.

ఉ॥ ఇవ్వరు సత్కవీశ్వరులు హెచ్చగు నాకువుతోడ హర్షముం
బర్వఁగఁ జేసినారలు సభాస్థలమందలి పండితాళికిం
జివ్వత చవ్వణంబిడి యశస్కులు వీరలు పొట్లలన్నరో
గర్వవిదూరులైన రసికప్రముఖుల్ గద సత్కవీశ్వరుల్!

శా॥ పేరుంగాంచిన పండితప్రభులు వేల్వేల్ మంది యుర్వీతలిన్
స్ఫారప్రజ్ఞను జూప గౌరవముతో సన్మానముం గాంచఁగాఁ
బాయల్ పండితవన్నికాత్ములని సంభావింపకే మీరల
య్యా! రామేశ్వర సత్కవీశ్వరయుగంబా! బాలకంఠీరవా!

గీ॥ చంద్రునకు నూలుపోగను చందమునను తమకు నర్పించు పద్యసంతతులు గొద్దిఁ
జైనఁ గైకొని యానంద మందవలయు మానధనులార! శ్రీ యవధానులార!

నెల్లూరు, 18—6—20. } ఇట్లు విధేయుఁడు,
సుసర్ల రామమూర్తి.

నెల్లూరులో కన్యకాపరమేశ్వరీ ఆలయమున సభచేరి పౌరులు రామేశ్వరకవుల ప్రతిభావిశేషమునకు మెచ్చి "అవధానకంఠీరవ" అను బిరుదముతో వారిని సత్కరించిరట.

—23—6—1920 ఆంధ్రపత్రిక.

* బాపట్ల

(అష్టావధానము)

రౌద్రి సం॥ నిజశ్రావణము 22-8-1920

ప్రార్థన.

వ॥ అవధానంబులు దేశదేశముల నేయన్నేర్చి యందున్న ప్రా
జ్ఞనికాయమ్ముల మెప్పులందితిరి; యొంచన్ మాకు తాలూకయై
కవులుం బండితులెందఱో కలిగి వేడ్కన్ నించు బాపట్లలో
నవధానమ్ము నొనర్పఁగూడ నట్టి జయమిమ్మా భావనారాయణా!

అగ్రాసనాధిపతిపైనఁ జెప్పినది.

గీ॥ పాండవేయుల యెడల గోపాలకృష్ణుఁ డుంచిన ప్రియంబు మాపైన
నుంచుమయ్య! అస్మదవధాన సభకు నాయకుఁడవైన ఆంధ్రరత్న!
గోపాలకృష్ణయ్య! విబుధ!

ప్రారంభము.

తమ్మలము.

క॥ కటువయ్యును రుచికరమై ఘటియించును జీర్ణశక్తిఁ గౌతుకమిచ్చున్
పటిమను రదముల కిడు, నల మటఁబోకార్చు తమ్ములము క్రమమ్ముగ
సఖుఁడా!

తిలకునిర్యాణము.

మ॥ పలుపూఁపల్ మనపాలకప్రతతితో వాదింపఁగా నేగి ని
శ్చలధైర్యమ్మున నిల్పి దేశమునకున్ సాహాయ్యముం జేసి గీ
తలకున్ భాష్యము వ్రాసి జ్ఞానమును సంధానించి మమ్మోమి యో
తిలకా! చేరితివే త్రివిష్టపము నార్తిన్ హైందవుల్ గుందఁగన్.

[సమస్య] ముగురిన్ గూర్చెను ముండదైవము కహో మోమోటముల్ లేవుగా
(సభ జేయించిన అసిస్టెంటు తహశ్శీల్దారగు పొన్నాడ రామకోటిగారడిగిరి)

మ॥ తగ వేమాత్రము లేక కుంభజుఁడు పద్మవ్యూహముం బన్న, చం
పఁగ నొనర్చు సుయోధనుండు పురిగొల్పన్ సైంధవుం డడ్డురా
నగు టంగల్గె సుభద్రపట్టికిని నిర్యాణంబు; నిట్లౌట కీ
(ముగురిన్ గూర్చెను ముండదైవము కహో మోమోటముల్ లేవుగా)

రామమోహనుని జీవితము.

సీ॥ విగ్రహారాధన విహితమ్ము కాదని నిర్గుణోపాసన నేర్పినాడు
బలులను జంతుహింసల మాన్పఁగాఁ జేసి సంఘమ్మునకు మేలు సల్పినాడు

సహగమనాచార సంగతినెంతేని మంచిది కాదంచు మాన్పినాడు
పాలకావళితోడఁ బలుమారు వాదించి జనుల దుస్థితి మాన్పఁ జాలినాడు

గీ॥ తపుడు బిడ్డల, రోగుల దైన్యగతిని। గంగలోపలఁ గలుపు దుష్క
ర్మ లెల్లఁ। బాయఁ జేసియు మనకునై పాటుబడిన। యనఘు నుతియింతు
రామమోహనుని నిచట.

దుష్యంత పరితాపము.

మ॥ తరుణీరత్నముగాంచి మానసము లనంతంబయ్యె మద్బుద్ధి వి
స్మరణంజెంది శకుంతలం గనక దోసంబెంతయున్ సల్పితిన్
అరరే! యుంగరమిష్ట జ్ఞప్తి నిటు సేయన్ మోదమయ్యెంగదా
కరిడాయన్ విడి పాదచిహ్నములకే ♦ కౌతూహలుండౌ గతిన్

"గోపాల" అని నాల్గుచరణములలో రావలెను. (శివపరము)

సీ॥ ఆబాల గోపాలమభినుతింపఁగఁ జాలు మహనీయరూప నీస్మరణసేతు
గోపాలకృష్ణునకును కూర్చు దైవంబ మహనీయరూప నీస్మరణ సేతు
భవ! యేమిదోసగోపాలన సేయవు మహనీయరూప నీస్మరణ సేతు
వందనంబులివిగో పాలఁ బడితి కావు మహనీయరూప నీస్మరణ సేతు

గీ॥ శంకరా! నిన్ను నామది సంస్మరింతు। మామక దురితములనుభస్మంబొ
నర్చి। జననరాహిత్య మొసఁగి యుష్మత్పదాబ్జ। ములను నిల్పుమి
త్వత్కృపాకలన మమ్ము.

అగ్రాసనాధిపతియగు ఆంధ్రరత్న దుగ్గిరాల గోపాలకృష్ణయ్యగారిచ్చినది.

(సమస్య) గడ్డంబడ్డుపడెన్ లతాంగికిఁ బ్రియుం గౌగిళ్ళలోఁ జేర్పఁగన్.

శా॥ సడ్డన్ మాని వసిష్ఠుదూరి యతనిన్ ♦ సాధింప గాధేయుఁ డే
యడ్డంబించుకలేని మేల్తపము సేయన్ వజ్రి భీతిల్లి తాఁ
జెడ్డన్ సేయఁగ మేనకం బనుప యా ♦ చేడెన్ వడింగూడుచో
(గడ్డం బడ్డుపడెన్ లతాంగికిఁ బ్రియుం ♦ గౌగిళ్ళలోఁ జేర్పఁగన్)

వ్యస్తాక్షరి "అరువత్తొక్షర గెనవ్మ గదంటింద" (కన్నడం)

౹ ఈ వ్యస్తాక్షరి కర్థమేమనగా: ఒకని కొకపుత్రుఁడు కలిగెను. ఆపుత్రుని కరువది సంవత్సరములవరకు మాటలు రాలేదు. అప్పుడు "దఁటు" అన్నాడు. తండ్రి బ్రతికియున్నందున నామాటవిని యపారమైన సంతుష్టిచెంది అరువది సంవత్సరములకు నా కుమారుఁడు "దంటు" అన్నాడని యితరులకు సంతోషముతోఁ జెప్పికొనెనట. ఈ వ్యస్తాక్షరి నిచ్చిన బ్రహ్మశ్రీ కల్లపాలెం సూర్యనారాయణగారును, మన్నవ సీతాపతిరావుగారును కొన్ని పద్యములలో మమ్ముఁ బ్రశంసించిరి. ఆపద్యములు మా రికార్డులో కనుపడలేదు.

* గూడూరు

(అష్టావధానము)

రౌద్రి పుష్య శుద్ధ విదియ సోమవారము, 10-1-1921.

ప్రార్థన.

మ॥ నవమాసమ్ములు మోసికన్నసుతులన్ ♦ మాతల్ ప్రమోదమ్మునన్
మివులం బోషణఁజేయు నప్పగిది పేర్మిన్ మమ్ము కాపాడి స
త్కవులందున్ గణియింపఁ జేసితివి వేడ్కన్ నేడు గూడూర్పురీ
యవధానమ్మునఁ గూడ సాయపడు మమ్మా! హేమదుర్గాంబికా!

ఉ॥ ఎన్ని పురుల్లొ వచ్చినను ♦ ఇంతి ప్రసూతికి భీతయౌక్రియన్
ఎన్ని సభల్ పొనర్చినను ♦ యెన్ని స్థలమ్ములనో జయమ్ముగై
కొన్నను యెన్నఁడేని యొక ♦ కొంచెము భీతిజనింపఁ, ద్వత్కృపా
భ్యున్నతి దానిమాన్పి జయమున్ ఘటియింపదె మాకు భారతీ!

దుగ్ధ, ముగ్ధప్రాసలు, భగ్న, లగ్నములలో ఒకటి యతి, భారత, భాగవత, రామాయణార్థములు.

ఉ॥ వాగ్ధృతిఁజూపి కృష్ణుఁడటు ♦ భగ్నమొనర్చెను గౌరవావళిన్
దుగ్ధపయోధి శాయియయి ♦ తుష్టి జనించియు గోపబాలుఁడై
ముగ్ధలకెల్ల నెల్లెడల ♦ మోదము గూర్పఁగఁ జాలియుండె; సం
స్నిగ్ధమనస్కుఁడై కనియె ♦ సీతను మున్ను స్వయంవరంబునన్.

చుంబన స్తన కాఠిన్యము గ్రహించు జారుఁడొక్కరుఁడును భర్తాగ్రేసరుఁడొక్కరుఁడును వేర్వేఱుగ నుండవలెను. ఇద్దరికి సంబంధ ముండవలెను. మూషవపాదము అచ్చతెల్గు.

శా॥ ధీరుల్ స్నేహితులిర్వు రొక్క శివరాత్రిన్ వేఱునై యొక్కఁడున్
వారస్త్రీని; నొకండు కోవెలకునై ♦ వాంఛామతిం జేరి య
వ్వారల్ సేతల నొండొరుం దలచుచుం ♦ బల్మారు, రేవచ్చినన్
జారుండందెను ముక్తి, భక్తునకు దోసంబబ్బె తార్మారుగన్.

మీ జన్మస్థానము మున్నగు చరిత్ర.

సీ॥ కవిజనాశ్రయమయి ఖ్యాతినింగొనిన గుంటూరుమండలమునఁ జేరియుండి
భావనారాయణస్వామి చేఁ బొల్చుచు బాపట్లతాలుకాపట్టు నటకు
ననతిదూరమ్మున ఘనయశమ్మును గాంచి వరలెడి పొన్నూరుపత్తనమునకు
సామీప్యమై యుండి సత్కారురోత్తములుండు మన్నవగ్రామంబు మాపురంబు

గీ॥ వైదికుఁడ నేనలని యోగివంశ్యుఁడాత। డిరువురమిటుల సత్సభ లెన్ని యేని
చేయుచున్నారమింకను జేయగలము। గూడవల్లి లక్ష్మణరాయ! గుణనిధాన!

దరిద్రుని యవస్థ.

సీ॥ షడ్రసోపేతాన్న • సంతుష్టి వహియింపఁ
దలఁపోయఁ గలుగ దే•తరుణమునను
సరిగంచు వస్త్రముల్ • ధరియింప నౌనంచు
వాంఛింపఁ జెల్ల దె•ప్పటికిఁ గాని
వాహనమ్ముల నెక్క•వలెనంచు ఘనకాంక్ష
జనియింప సాగ దే•సమయమునను
హర్మ్యమ్ముల వసింప • నౌనంచుఁ గోర ల
భ్యము కాదు జీవము•న్నంతవరకు
గీ॥ ఇట్టి సభలకు వచ్చిన • నెవ్వరేని
విత్తమడిగెదరని వెల•వెల మొగంబుఁ
గాంచి తత్క్షణమ్ము సనె ద•హించనట్టి
చింతయను యగ్నివలన గృ•శించు బీద.

స్వరాజ్యమిమ్మని జార్జిప్రభువును గోరుట.

శా॥ దారిద్ర్యంబు నశింప సర్వజను లు•త్సాహమ్ము నుంజెంద, మా
యీ రాజ్యమ్మును మాకొసంగు మిఁక నీ•వెంతే కృపన్; దీనికై
యారాటమ్ము వహించు నాయకుల కా•హ్లాదమ్ముగన్; కష్టముల్
దూరమ్మై చనుమాకు; నెల్లరు నుతింతు•ర్నిన్ను జార్జిప్రభూ!

అవధానము జేయించిన వేగరాజు వేంకటసుబ్బయ్యగారిపై చెప్పినది.

చ॥ చతురుల ప్రాజ్ఞను సభ్యకమ్ము పయి ల•క్షల్ వేగడింపంగ, ను
త్కటదానమ్ములొనర్చి సద్యశము చెం•దం, బ్రాజ్ఞులం గాంచి రా
ప్పటి కష్టే ధనమిచ్చి భక్తిమెయిఁ బం•పన్, మేము వేగ్రాజు వేం
కటసుబ్బయ్యను బోలు దాత నొకనిం • గానంగ లే దింతకున్.

అవధానాంతమునఁ జెప్పినది.

మ॥ సతతముం దావక దర్శనమ్మునకు వాం•ఛన్ వచ్చు మావంటి ధీ
తతికిన్ వాగల ప్రజ్ఞఁ జూచి నగు సం•త్కారమ్ము లీజాలు సం
తతినిం గాంచుచు నాఁటినాఁటికి మహా•న్నత్యంబు నీవందు మీ
ప్రతిపద్భాస్వర చంద్రరేఖవగుచున్ భాసిల్లి గూడూర్పురీ!

---

*ఒంగవోలు

(అష్టావధానము)

రౌద్రి సం॥ పుష్యమాసము 17 జనవరి 1921 సం॥

ప్రార్థన.

ఉ॥ శ్రీలకు మూలమై విబుధ • సేవ్యమునై ఘనకీర్తిఁ గన్న భూ
పాలుర పాలితంబునయి • వాసి వహించిన గ్రామమైన ఒం
గోలున మావధాన మొన•గూర్చిన మాత్రనె లాభమేమి? మే
ల్మేలనిపింపుమమ్మ బహు•ళీకృత చాతురి నిచ్చి శాంభవీ!
శా॥ నీ కారుణ్యము చేత నిట్టి సభలన్ • నిత్యంబు గావింప ము
న్నాకల్ దీక్షిన వారమయ్యు నిను యిం•కన్ భక్తి సేవించి సు
శ్లోకాప్తిం గననుంటి మీపురిసభన్ • లోపమ్ము రానీక మా
దౌ కాంక్షన్ సమకూర్పుమమ్మ జగదం•బా! తల్లి! బ్రాహ్మీసతీ!

ప్రారంభము.

(సమస్య) తొలిఁ జేసెన్ భయమింతయుం గనక విద్యుద్వల్లి కభ్రమ్ముగన్
మ॥ భళిరా! లోకము లెల్ల సృష్టియొనరిం•పం గర్తయౌ స్రష్ట కౌ
శలమెల్లం గనుపింపఁ జేయుటకునై • చాంపేయ పీయూషముల్
కలయంజేసి మునీంద్రులన్ మరులఁ గొ•ల్పం జాలు యారంభనే
(తొలిఁ జేసెన్ భయమింతయున్ గనక వి•ద్యుద్వల్లి కభ్రమ్ముగన్)

ప్లీడరు వృత్తికి వేశ్యావృత్తికి పోలిక.

సీ॥ ప్రైవేటు వృత్తిచే బ్రతుకుచుండెడివారు తార్పుకత్తెల రీతి దనరుచుండఁ
బదిమంది చేరిన బ్రమదమ్ము నొడగూర్చు పార్టీలు విటులుగ వఱలుచుండ
ఇంచుక ధనము కాశించి సర్వమొనర్చుటకు గుమాస్తాలు సేవకులుగాగ
ప్లీడర్లు భోగమ్ము వెలఁదుల పోల్కి గరొక్కంబు గడియించి నిక్కుచుండి
గీ॥ ఒకరితోడుత పల్కాడు చుండునప్పు। డొకరిసంగతి యోజించు
చుంద్రు వదిని। వారివారికి నిత్యంబు వార్తలంపు। వేశ్యకు వకీలు
వృత్తికి భేదమున్నె?

గాంధిమహాత్ముఁడు-పూలదండ, జగనుబ్బగొండ అను పదములు రావలెను.

చ॥ కలుగు కొలంది కాలమున • గాంధిమహాత్ముని యుద్యమంబుచే
నల జగనుబ్బగొండయని • యంచిత కీర్తిని గొన్న కృష్ణరా
యల పరిపాలనమ్ము వలె • నందఱు హర్షము కల్గి పూలదం
డలవలెఁ బొల్చుచుండెదర•నారతమున్ విభవాభిరాములై.

శాసనసభాభ్యర్థుల అవస్థ-ఒంగోలు మునిసుబ్రహ్మణ్యంగారు (వకీలు) అడిగిరి.

సీ॥ సింగిలువోట్లనె◆బ్బంగినైనను నాకు వేయింపుఁడని చాల◆ వేఁడువారు
బ్రాహ్మణవోటర్లు◆ పలుమంది లేకుంట మనకు జయంబని◆ యనెడువారు
ఏను జయంబంది◆ తేని మీ మీ వాంఛలన్నియును సమకూర్తు◆ ననెడువారు
ఏను గెల్చితినేని◆ నెల్లనిఁ బ్రజకు సౌఖ్యంబు గావించెద◆ ననెడివారు
గీ॥ అల్లపోలింగు స్థలముల◆ కరుగుదెంచి। తమరొనర్చినయట్టి కా◆ర్యము
లనెల్లఁ। దెల్పుకొనుచును వోట్లకై◆ దేబెరింత్రు। శాసనసభ కభ్యర్థులై
చే నెడువారు.

సభఁజేయించిన చీరాల సుబ్బారావుగారిపైఁ జెప్పినది.

మ॥ పలువుర్ మెచ్చఁగ మాయొనర్చిన సభన్◆ బాపట్లలోఁగాంచి హృ
జ్జలజాతమ్మున మోదమంది ఘనవాం◆ఛన్ నేఁటి కొంగోలునం
గల నీ మిత్రులఁ గూర్చి మాకు సభగా◆ల్గం జేయు నిన్ మెచ్చఁగా
వలె చీరాలకులాబ్ధి శీతకర! సు◆బ్బారాయ ధీమన్మణీ!

ముక్తి నూతలపాటి గోపాలకృష్ణయ్యగారిపైఁ జెప్పినది.

మ॥ కవివై పండితరాజలోకమున వి◆ఖ్యాతిన్ విడంబించి గ్రం
థవితానమ్ము లిఖించి, మామక కవి◆త్వవ్యాప్తి నాలింపఁగా
నవునం చిత్తరి వచ్చియుండియు కవీం◆ద్రా! ప్రాజ్ఞరత్నంబ! మా
కు విశేషమ్ము ముదమ్ముఁ గూర్చితివి శ్రీ◆ గోపాలకృష్ణాభిధా!

సబుకలెక్టరు గారగు శొంఠి రామమూర్తిగారిపైఁ జెప్పినవి.

శా॥ రాముం డెట్లు సమస్తభూమితలచ◆క్రిం బేలెనో యట్లె మా
సీమన్ బాలనఁ జేసి సర్వసుఖముల్◆ చేకూర్చుచున్నాడ వౌ
రా! మీవంటి ప్రభూత్తముల్ సతము ల◆భ్యంబౌదురే సద్గుణో
ద్దామా శొంఠికులాబ్ధి సంజనితచం◆ద్రా! రామమూర్తి ప్రభూ!

సత్కార సమయమునఁ జెప్పినది.

శా॥ ధాంళమ్మగు యస్మదీయకవితా◆ధారన్ విలోకించి అ
య్యారే! యంచును మెచ్చి రూపికల నీ◆యంజెల్లునే? మంచిబం
గారంబో మణి శాల్వలో యొసఁగి వి◆ఖ్యాతిన్ విడంబింపుమా
పారావారగభీర! అర్థిజనక◆ల్పా! రామమూర్తి ప్రభూ!

మధిర

(అష్టావధానము)

క్రోధననామసం॥ ఫాల్గున బ॥ ౬ శుక్రవారము (5-3-1926)

ప్రార్థన

తే॥గీ॥ శ్రీయుతంబుగు నైజాము◆ సీమలోనఁ
దనరు మధిరయం దష్టావ◆ధాన మొందు
నాచరింపఁగ నుంటి స◆హాయ మగుము!
త్రిపురసుందరి! పరమేశ్వ◆రి! మదంబ!
గీ॥ శేషగిరిరాయ బుధుఁడు సు◆శ్రీవహింపఁ
గొడుకునకు మన్మనికిఁ జేయు◆ వడుగులందు
పండితావళిఁ బూజింప◆ భావమునను
దలఁచె; సభసేయనుంటి నీ◆దయను తల్లి!
శా॥ నాపైఁగల్గిన మిత్రభావమున నా◆నందమ్మునం బిల్చి వి
ద్యాపారీణతఁ జూపుఁడంచు సభసే◆యన్ నన్ను వాంఛించె; నీ
దౌ పేర్మిన్ జయమిచ్చినాకు; సుగుణ◆వ్యాహారధౌరేయుఁడౌ
గోపాల్రావునకున్ శుభంబులు సదా◆కూర్పంగదే శాంకరీ!
ఉ॥ మున్నెపుడో సభల్ జరుప◆ భూరిజయంబిడలేదె యంచు నే
డన్నను లాభమేమి? యెటు◆లైనఁ గృతార్థునిఁగా నొనర్చి య
భ్యున్నతమైన మోదమునఁ◆ బూర్వకృపన్ ఘటియింపుమమ్మ! ని
న్నున్నుతి సేయుచుంటిని య◆నూనకృపావసతీ! సరస్వతీ!

ప్రారంభము

(1) నైజాము ప్రభువర్ణన.

అవధానుల అనంతరామయ్యగారు లైబ్రేరియన్, మధిర.

క॥ దీనుల ఘనులను నొక్క వి। ధానను గను వాఁడు మేల్ వ◆దాన్యత రాధా
నూనుం డుస్మానల్లీ। ఖానుం డవ్వానిఁ బొగడఁ◆ గలఁడే యజుఁడున్.

(2) (సమస్య) యత్మామండలి వెన్నెలల్ దశదిశల్◆ వ్యాపించె దర్శన్నిశిన్.

మాటూరి లక్ష్మీనరసింహరావుగారు, మాటూరు.

శా॥ లక్ష్మీసత్కృపఁగల్గియుండుట సము◆ల్లాసంబుగాఁ జేయుటన్
పక్ష్మోన్మీలననిశ్చలత్వము వహిం◆పం జేయు గ్యాస్ లైట్లనున్
సూక్ష్మప్రక్రియ కాని యుత్సవము క◆న్గొంటే? నిజాంరాజకీ
(యత్మామండలి వెన్నెలల్ దశదిశల్◆ వ్యాపించె దర్శన్నిశిన్)

(3) ప్రస్తుతమగుచున్న ఉపనయనము.

మూర్తి సుబ్రహ్మణ్యంగారు, లింగన్నపేట.

క॥ హితులను బంధువులను గడు। కుతుకమ్మున గౌరవమున • గూరిమితోడన్
సతతము పూజ లొనర్చెను। నతుఁడై శేషగిరిరావు • నానావిధులన్

(4) చీట్లాట—లాభనష్టములు.

గొట్టుముక్కల వేంకటనరసింహారావుగారు వకీలు, కామేపల్లి.

శా॥ భావంబందున చింతలేశము చిగుర్పంజేయఁగానీక సౌ
ఖ్యావిర్భూతినొనర్ప మెచ్చుకొననౌ • నా? నష్టముల్ పెక్కుగున్
ఏవేళ న్నిజకార్యసంతతికి నెంతే హాని వాటించి వి
ద్యా విత్తమ్ముల ధ్వంసమున్సలుపు చీట్లాటం బ్రశంసింతురే!

(5) దత్తాక్షరి. అప్రసాప్రితస్యజసప్రసుప్రిత బహుళలవసావాసవీసేప్రిస్వనంతి.

చతుర్వేదుల వేంకటకృష్ణయ్యగారు వకీలు, మధిర.

(6) నిషిద్ధాక్షరి. నాటకము వలన నష్టములు.

చింతలపూడి రాజగోపాలరావుగారు, పోలీసుసబ్‌యినస్పెక్టరు, మధిర.

తే॥గీ॥ నిద్రలేదు పయిన్ ధర్మ • నిరతి సున్న
సోకుకై పాయు నటకుఁడై • శోభ, యసము
వర్తనంబెల్ల దూష్యమౌ; • ప్రతిభ చెడును
గాన నటకుఁడుగా నుండఁ • గడఁగరాదు.

(7) పురాణము, భారతము.

దేవంభొట్ల అనంతపద్మనాభశాస్త్రిగారు, వకీలు, వరంగల్.

(8) అప్రస్తుత ప్రశంస. ఆవంచ వేంకటరావుగారు వకీలు, వరంగల్.

(9) గంటలు 37.

కే. వి. శ్రీనివాసరావుగారు, తాలూకా, ఆఫీసరు డి. పి. డబ్ల్యు. మధిర.

(10) చీట్లాట విడువకుండ నాడఁబడెను. చీట్లాట నాడినవారు.

(1) జమలాపురపు మార్కండేశ్వరరావుగారు,
దేశపాండ్య, యెఱ్ఱుపాలెం.

(2) అవధానుల నరసింహారావుగారు, మధిర.

(3) అచ్యుతన్న నారాయణరావుగారు, కోఆపరేటివ్ సబ్
యిన్స్పెక్టరు, హనుమకొండ.

(4) అవధానిగారు.

అవధాన మధ్యమున నాశువుగఁ జెప్పిన వానిలో కొన్ని పద్యములు.

ప్రశ్న—మీకు విజయఘంటిక లెవ రెచ్చట నిచ్చిరి?

తే॥గీ॥ సింహపురిలోనఁ బండిత • శ్రేష్ఠు లెల్ల। రస్మదవధానములఁ గాంచి
హర్షమంది। విజయఘంటిక లిడి గౌర • వించినారు। సత్కృతుల కేమి
సత్కవీ • శ్వరుల కనఘ!

ప్రశ్న—గంట లెందెందు విలసిల్లును?

గీ॥ అలరుచుండును శంకరు • హస్తమందు। గ్రాలుచుండును తద్ధ్వజా •
గ్రమ్మునందు। మెఱయుచుండును సత్కవి • కరమునందు। రసిక
నుతిపాత్ర! వేంకట • రాయ మిత్ర!

మాడపాటి తిరుమలరావుగారి రాకనుగూర్చి చెప్పినది.

చ॥ సరసవచో విలాసముల • సభ్యులు మెచ్చెడురీతి వేంకటే
శ్వరుఁ డవధానమున్ సలుప • బాపురె! సమ్మదమంది వచ్చె మా
తిరుమలరాయఁ డిప్డు, కవి • తీరుఁడు తిర్మల వేంకటేశ్వరుల్
పరమ ముదమ్మునన్ మెలఁగు • వైఖరి ప్రేక్షకులార! ప్రేముడిన్.

అవధానాంతమునఁ జెప్పినది.

సీ॥ ప్రతిని మేషంబును హితము పెంపునవచ్చు నధికార్థ చేకొంత అలరుట య్యె
షడ్రసోపేతభోజ్యప్రక్రియలకొత్త చేఁగొంత మోదంబు జెందుట య్యె
పచ్చతోరణముల భాసిల్లు భవనమ్ము గనుట చేఁగొంత దృక్పర్వము య్యె
విద్వాంసు లెందఱో విచ్చేసియుండుట సద్గోష్ఠిగొంత యుత్సాహము య్యె

తే॥గీ॥ నస్మదవధాన మిటుల జయావహంబు। నగుట సంపూర్ణ కౌతుక
మందుట య్యె। శేషగిరిరావు, బంధుల, స్నేహితులను। సభ్యులను,
నన్నుఁ బ్రోవు మోశారదాంబ!

స్వస్తిశ్రీ క్రోధననామ సం॥ ఫాల్గున బ॥ ౭ శుక్రవారమున మధిరగ్రామమందు మ॥ రా॥ శ్రీ॥ చింతలపూడి శేషగిరిరావు పంతులుగారు తమమందిరమున జరుపు ఉపనయనములకు సాహ్వానింపఁగ వచ్చినవారిలో నొకరగు బ్ర॥ శ్రీ॥ ప్రతాప వేంకటేశ్వర కవిగారిచే అష్టావధాన శతావధానములు చేయింపఁజేసి సభ్యుల కమితాహ్లాదమొనఁగూర్పఁజాలిరి.

ఆధునిక కాలమున శుభకార్యములందు కేవల శృంగారాభినయములచే భరతశాస్త్రము నొకరీతి ప్రదర్శించుచు భోగలాలసులై విటజన చిత్తాకర్షణమునకై అనారతము భావశీలం బాడు వేశ్యాంగనలం బిల్చి నృత్తగీతములచే ప్రొద్దుల పుచ్చుచు పోషించుచు ధనవ్యయమొనర్చు కొందఱి నవనాగరికులవలెఁగాక "విద్వత్సుదారిద్ర్యతా" యను నట్లు లేమిచే యిడుములంబడుచు అపరశారదామూర్తులై విరాజిలు పండితచంద్రు

సదస్య సందర్భమునఁ జెప్పినవి. చి॥ రాజేశ్వరరావునుగూర్చి

మ॥ జనకుం డాత్మసహోదరుల్ సత ముదం • చద్దివ్య విద్యావిశే
షనిరూఢిన్ వహియించి మించినటులే • సన్మిత్ర సాంగత్యయు
క్తిని సుర్థాకళ నేర్చి బంధుగులు ప్రీతిన్ మెచ్చ నుద్యోగివై
ధనసంపాదన మాచరింపవలె వత్సా! ఓయి రాజేశ్వరా!

చి॥ మురహరిరావునుగూర్చి

చ॥ ఉరుదనుసంస్కృతాంధ్రముల • హూణమునందున నింకఁ గొన్నిటన్
నిరుపమసాహితిన్ వరల • నేర్చి ప్రభుత్వమువారిచే సమా
దరమును జెంది వాసిఁగను • తాతను తండ్రిని మించఁజాలి యో
మురహరిరాయ! సౌఖ్యములఁ • బొందుము పెద్దలు సంతసింపఁగన్.

సభను గూర్చి

చ॥ వయసున విద్యలన్ సుగుణ • వర్తనమందున నీడుజోడునై
భయమును భక్తియుం గలిగి • వర్తిలుచుండినయట్టి యీవటూ
ద్వయమునకున్ వివాహముల • వైభవ మొక్కముహూర్తమందు నే
యయి శుభమందు నట్టుల బుధాళిని దీవన లీయ వేఁడెదన్.

శ్రీ శేషగిరిరావుగారినిఁ గూర్చి

మ॥ వరహాలిచ్చెదొ మాడలిచ్చెదవొ శాల్వల్ దెచ్చి పైఁగప్పెదో
కరముం గాసులనిచ్చెదో విబుధ సత్కారంబు నూత్నంబొకో?
చిఱుతప్రాయమునుండి పండితులనే • సేవించుచున్నాఁడ వ
య్య! రమాయుక్తుఁడ వౌచు శేషగిరిరాయా! ప్రాజ్ఞచూడామణీ!

రావించి విద్యాగోష్ఠిచే నిట్టి శుభకార్యముల సత్కాలక్షేపమొనర్చుచు వారి ననూన సత్కారముల నానందింపఁజేసి ప్రోత్సాహపఱచి యీవిషయము సీతాలూకాకే కాక నైజాము రాష్ట్రాంధ్రదేశమునకెల్ల కీర్తి నాపాదించి మార్గదర్శకులైనందుకు శ్రీ శేషగిరిరావుగారి నభినందించుచున్నారము.

తొలినుంచి తుదివరకు నిత్యమురుదెంచి శ్రద్ధతో తత్కవితావిశేషముల నాలించి తమ సంతోషమును వెలిఁబుచ్చిన మాతాలూకా పోలీసు సర్కిల్ యినస్పెక్టరుగారగు శ్రీయుత రామకృష్ణారెడ్డిగారి భాషాభిమానమును ప్రశంసించుచున్నారము.

ఏలోపమును లేక అవధానసభల జయప్రదముగ జరిపిన శ్రీ కవిగారి నెంతయుఁ గొనియాడుచున్నారము.

ఇట్లు బుధవిధేయులు,

రేమిడిచర్ల, 25-3-1926. } దేవంభొట్ల రాధాకృష్ణమూర్తిశాస్త్రి
దేవంభొట్ల అనంతపద్మనాభశాస్త్రి

మధిర

(శతావధానము)

క్రోధన సం॥ ఫాల్గుణ బ॥ ౮ ఆదివారం (7-3-26)

ప్రార్థన.

చ॥ అలరుచు నెల్లవారు కొనియాడఁగ అష్టవధాన మిచ్చుటన్
సలుప, శతావధానము నొనర్పఁడటంచుఁ బ్రమోదచిత్తులై
పలికెడు వీరివాంఛిత మవశ్యముఁ దీర్పఁదలంచి త్వత్కృపా
కలనఁ దదీయకార్యమునకై దొరకొంటిని బ్రోవు మంబికా!

ఉ॥ ఏపురినైన నేనొకటియే యవధాన మొనర్చి దానిలో
నైపుణిఁ గాంచి పేరుగొని • నాడను మామక పుణ్యమెట్టిదో
యీపురిలో వధానము లహీనముదంబున రెండొనర్పఁగా
నోపితిఁ ద్వత్కృపారస సముద్ధతిఁ గల్గుటఁజేసి శారదా!

ప్రారంభము

(1) విగ్రహారాధన. చతుర్వేదుల వేంకటకృష్ణయ్యగారు వకీలు, మధిర.

సీ॥ చిత్తమేకాగ్రతా • సిద్ధినిపడయంగ సాధనమై యొప్పఁ • జాలుననుచు
అద్దాని పూజించు • నపుడైన మదిశుచిగమసించి వర్తింతు • రగాయటంచు
అద్దాని పేరిట • నైనదానమ్ములు గావింప నెంతురు • గా యటంచు
దినదినమ్ము తులసి • తీర్థమ్ము గ్రహియింపఁగలిగిన దేహసౌ • ఖ్యంబటంచు
తే॥గీ॥ విగ్రహారాధనము మన • పెద్దలొప్పి । రితరమతములవారు గ్ర •
హింప లేక । హేళన మొనర్ప లోటగు • నే రవంత? । కాన మానంగ
రాదు వి • గ్రహపుపూజ.

(2) గ్రీష్మఋతువు. హరి సీతారామశాస్త్రిగారు, ఎఱ్ఱుపాలెం.

శా॥ దారింబోయెడు పాంథవర్గమునకుం • దాగంగ నీరుండమిన్
నోరారుం దనువెల్ల స్వేదమగుచున్ • సుక్కున్ వడంగొట్టు; కా
సారంబుల్ నిజజీవనంబుడిగి నిస్సారంబులై తోచెడిన్
మేరన్ మీఱివెలుంగు భాస్కరుఁడు బల్మిన్ గ్రీష్మకాలంబునన్.

(3) కవిత్వము వినోదార్థమేనా? వేఱు ప్రయోజనమున్నదా?
చింతలపూడి రాజగోపాలరావుగారు, పోలీసు సబ్ యినస్పెక్టరు, మధిర.

సీ॥ జాలను కరఁగింపఁ • జాలి రంజించెడు గానమ్ము చేఁజెందు • కౌతుకంబు
అత్యద్భుతంబౌచు • నలరారు చిత్రలేఖనమును గాంచుచోఁ • గలుగువింత
గాంచుటయే గాక • కడుదరిద్రుండయ్యు నానందవార్ధి నో • లాడువిధము
గ్రంథకర్తృత్వమ్ము • గాంచి శాశ్వతముగా సత్యశస్ఫూర్తి ప్రశస్తిఁగనుట

గీ॥ అలవడు; కవిత పూర్వజన్మార్జితమగు। పుణ్యమునఁగాక అన్యథా
పొందఁగలరె? । కనుక కవులను గాంచి మన్ననలొనర్చి । ప్రీతిఁ గొను
మయ్య రాజగోపాలరాయ!

(4) ప్రభాతవాయువు. మాదిరాజు లక్ష్మీకాంతరావుగారు వకీలు, మధిర.

ఉ॥ కాంతునిమీఁదికోపమునఁ గాంచిన యాపొలయల్క వేఁగుప
ర్యంతము నిద్రలేక హృదయవ్యథఁ జెందిన నిద్రవచ్చు; రే
యంతయు మన్మథార్తులగు నాలుమగళ్ళకు హాయినిచ్చు; న
త్యంతసుఖావహంబయిన యట్టిప్రభాత సమీరడింభముల్.

(5) వివిధదేశస్త్రీల సౌందర్యము.
టి. కుప్పుసామి మొదలియారు తాలూకాఆఫీసరు, ఐ. బి. మధిర.

సీ॥ ద్రవిడదేశాంగనల్ రవికలెప్పుడునుధరించమి యేశోభ యంచునెంత్రు
గుజరాతియువతులు గోరంతయేనియుదనువు కన్పడ హేయమనితలంత్రు
పాశ్చాత్యవనితలు పైఁటయేలేకుండ గౌనుదొడుగుట నాగరికమండ్రు
తెనుఁగునెలంతలు తనువల్లి కన్పడికన్పడకుంట శృంగారమండ్రు
గీ॥ ఎందు నివసించువారి కామందయాన। లందముగ నుండి పెరవార
లందముగను। కానుపించరటంచు మన్మానసమునఁ। దలఁచి తెల్పితి
కల్గుభేదముల నిటుల.

(6) ఏ వైద్యము నందే విశేషము కలదు?
టి. సీతారామశాస్త్రిగారు డాక్టరు, మధిర.

శా॥ ఆవేళన్ శమియించి నట్లగునుగా నాంగ్లేయపున్ మందులన్
సేవింపన్; ఫలమబ్బుతుట్టతుద దేశీయౌషధంబుల్ గొనన్
దైవమ్మున్ మదినమ్మిచున్ జలచికిత్సం జేయ నేవ్యాధు లే
షేవేళం బొడజూపఁజాలవు వ్యయంబేకాదు విత్తంబెటుల్.

(7) శ్రేష్ఠమైన జీవితమున కెట్టి నడతకావలయును?
యస్. సుందరేశమ్ అయ్యరు పి. డబ్ల్యు. యినస్పెక్టరు రైల్వే, మధిర.

మ॥ తనకేమో ఫలమబ్బునంచని యసత్యాలాపి కాఁజాలకే
అనిశంబుం బెరవారిరొక్కముపకై యాసించి కేల్జాపకే
కనులంగాంచఁగ నెమ్మదిందలప సేకాంతామణిం గోరకే
ఘనులన్ సేవనొనర్పు వర్తనము యోగ్యంబౌను నిక్కంబుగన్.

(8) మీసములకు కనుబొమలకన్న గౌరవమేల?
క॥ మీసము యువతుల కుండక। వాసిగఁ బూరుషులకుంటఁ బ్రఖ్యాతిం
గనెన్। దోసమ్ము పేడినింగన। నో సఖ! భ్రూలతల కెట్టు లున్నతి కల్గున్.
క॥ రోసముఁ జెల్పెడి చిహ్నము। గా సూరిశులు వచింప ఘనమది కల్గెన్
యీసున భ్రూరోమమ్ముల। నాసూటపలె మెచ్చకుంట హైన్యతఁ గాంచెన్.

(9) పరమేశ్వరుఁడు సర్వసముఁడు కదా! జనులను హెచ్చుతగ్గులుగఁ
జూడనేల! పింగళి నరసింహంగారు, ఇల్లూరు.

ఉ॥ సూనులనెల్ల నొక్కటిగఁ జూచెడు తండ్రివలెన్ జనాళికిన్
జ్ఞానమొసంగ; వారలు లసద్గతి దుర్గతిగాఁ జరించి క
ర్మానుభవంబునన్ బడి సుఖాసుఖముల్ వహియించుచుండుటల్
గానఁగలేక యీశ్వరుని కర్జములం దలపోయ నేటికిన్.

(10) (సమస్య) వికసించెన్ గమలంబుగోడను నిశావేళన్ విచిత్రంబుగన్
మిరియాల నారాయణగారు, మధిర.

మ॥ సకియా! భానుఁడువచ్చె నంచనఁగ దృష్టాంతంబు వాకువ్వమా?
యిఁక నాచేలము నెందునుంచితివో? యెట్లైట్లీవు రాఁజాలి మా
మకచిత్తమ్ము సుఖమ్ము నర్పెదవో? భామా యన్నఁ దా నిట్లనెన్
(వికసించెన్ గమలంబు, గోడను, నిశావేళన్ విచిత్రంబుగన్.)
మ॥ ఒకయజ్ఞానన ప్రక్కయింటి విటుపై నుత్సాహముం జెంది యె
ట్లేకువానిం గవయంగనంచు నడిరేయిన్ బార్శ్వ కుడ్యస్థలీ
నికటంబందున నిల్వఁగాంచి యతఁ డెంతే భ్రాంతి నిట్లెంచుగా
(వికసించెన్ గమలంబు గోడను నిశావేళన్ విచిత్రంబుగన్.)

(11) (సమస్య) అక్కా రమ్మనుచు మగఁడు నాలిం బిలచెన్.
కే. వి. శ్రీనివాసరావుగారు తాలూకా ఆఫీసరు, డి. పి. డబ్ల్యు. మధిర.
క॥ మిక్కుటమగు క్షుద్బాధను। స్రుక్కుచుఁ దనభార్య యచట చూపట్టఁగ
నీ। విక్కడ నిలచితివే యని నీ। (యక్కారమ్మనుచు మగఁడు నాలింబిలచెన్.)
(12) సంధ్యారాగము వర్ణన ద్విప్రాసము.
అవధానుల అనంతరామయ్యగారు లైబ్రేరియన్, మధిర.
శా॥ కాసారమ్ములనున్న పద్మముల వేడ్కంజూచి కల్హారముల్
వేసారం దపియింపఁ జూచెనని నాభీలాకృతిం బూని బా

ణాసారమ్మున నోషధీశుఁడినునా యబ్ధింబడం దోఁచి యా
పై నూరిన్ బొడవంగ రక్తమనఁ దోఁపన్ వచ్చుసాంధ్యాకృతుల్

(13) వసంతఋతువు వర్ణనం — మూర్తి సుబ్రహ్మణ్యంగారు.

శా॥ ఏయేగ్రామములంగనుంగొనిన నేయే గేహముల్ గాంచ శో
భాయుక్తంబయి యుత్సవంబులనొనర్పన్ నేత్రపర్వంబగున్
గూయున్ గోవెలకంఠమెత్తి చివురించున్ వృక్షజాలమ్ము సౌ
ఖ్యాయత్తంబు వసంతకాల మతి రమ్యంబై విరాజిల్లెడిన్.

(14) నల్లమందు.

బసవరాజు రాయఅప్పారావుగారు దేశపాండ్య, తక్కెళ్ళపాడు.

మ॥ ఉదయంబౌతరి కెట్లొ యోగిరము లేకున్నన్ శ్రమంబందుచు
న్వదలంజాలనిమత్తుచేఁ గునుకుచుం బల్మారుభాషింపుచున్
ముదముంగూర్చునటంచు నెంచుచు ధనమ్మున్ వమ్ముగావించువా
రెదయోజించిన నల్లమందుగుణముల్ ♦ హేయంబుగాఁ దోఁచవే.

(15) శారదా స్తుతి. ప్రాసయతి.

మాటూరు లక్ష్మీనరసింహారావుగారు, మాటూరు.

సీ॥ భారవియాంభోజ ♦ ధారుణీనాథుని సంచితయశునిఁగావించినావు
అంచతత్తడినెక్కి ♦ మించుగా విహరించి కరుణచే భక్తుల ♦ ఫరసినావు
అత్తయుండెడిచోట ♦ నొత్తిగిల్లిచరింప నౌనని యారీతిఁ ♦ బూనినావు
చతురాననునిఁగాంచి చతురభాషణములహాసముఖాంభోజుఁ ♦ జేసినావు
గీ॥ భళిర! సంగీత సాహిత్యకళలు రెండు। నొక్కరీతినిఁ బాలించితక్కజ
ముగ।గోరి నప్పుడు త్వత్కృపా సార మొసఁగి। కామితార్థమ్ము లిమ్మ!
వాణీ! మదంబ!

(16) నైజాము రాజ్యవర్ణన. కందిబండ రామారావుగారు, సిరిపురము.

శా॥ ఏయింటన్ గన పాడిపంటలకొలం తేలేక సంపన్నులై
న్యాయంబున్ విడనట్టి వర్తనమునెన్నంగల్గి ధర్మజ్ఞులై
ధీయుక్తిన్ బుధులయ్యు వైభవమునన్ ♦ దేవేంద్రులై రూపునన్
ఛాయాభర్తలరై వెలింగెదరు నైజాంరాజ్యమం దెల్లరున్.

(17) సమస్య. భామినిచన్గవల్నడుమ పార్వతిభర్తనుగంటిమిత్రమా!

ఉ॥ మోమునఁ బూతిరేక కడుముద్దులుగుల్కఁగ దిద్ది వేడ్కమై
కోమలపుష్పమంజరులు ♦ క్రొమ్ముడియందు ధరించఁగాంచి తా

నేమెయి మోహభావము వహించెనొ లింగముగాఁ జెలంగె; ఆ
(భామినిచన్గవల్నడుమ ♦ పార్వతిభర్తనుగంటి మిత్రమా!)

18) సంగీతమాధుర్యము.

చ॥ పసులును తన్మయత్వమున బాపురె మేనెఱుఁగంగఁజాలమిన్
నిసువులుగూడ నేడ్పుడిగి ♦ నిస్తులకౌతుకమున్ వహించుటన్
విసమునుగ్రక్కి సర్పములె పీనుల విందుగ నాలకించుటం
పెసఁగెడు గానమాధురికి ♦ సీడు జగమ్మున నున్న యెన్నఁగన్.

(19) ఆంధ్రబ్రాహ్మణులకునాధునికకాలమునఆచారములఁగల్గుయిబ్బం
దులు. చింతలపూడి రామకోటీశ్వరరావుగారు, మధిర.

మ॥ ధరణీదేవులు శ్రద్ధతో నుషసి నిద్రన్ లేచి కాల్యంబు ల
క్కరమై తీరిచి స్నాతులై యినుని కర్ఘ్యం బగ్ని హోత్రంబులన్
వరుసన్ దీర్చుచు వేదపాఠపరతన్ ♦ వర్తింతుమంచన్న దు
స్తరదాస్యమ్ము నిరోధకమ్మగును గాదా? రామకోటీశ్వరా!

(20) నల్లీ యని పద్యము మొదట నుండవలెను.

వెగళ్ళపాటి సీతారామరావుగారు, ఆతుకూరు.

క॥ నల్లీ! ఏకాదశినిశి। యెల్లను జాగరమొనర్ప ♦ నేను దలంపన్
పెల్లుగసాయంబైతివి। చెల్లునె నినుమఱువ హృత్కుశేశయమందున్.

(21) భారతరామాయణార్థములుగ నొకపద్యము.

చ॥ అనుపమ పాండురాజ యశమద్భుతలీల వెలుంగఁజేసి దు
ర్జనులగు రాక్షసాళి, ధృతరాష్ట్రబలమ్మును గీటడించి స
న్మునిజనదీవెనల్ గని యమోఘముగాఁ దమయన్న పల్కులన్
బొనరిచి రాజ్యమేలిరి జనుల్ కొనియాడ దయాస్వరూపులై.

(22) ప్రియుని రాక కెదురుచూచు కాంతకు ఆశాభంగస్థితి.

దేవంభొట్ల అనంతపద్మనాభశాస్త్రిగారు వకీలు, హనుమకొండ.

మ॥ వినువీధింగల యంబుదంబుఁగని దప్పిన్ దీరునాకంచు రో
జనఁగావించెడి చాతకమ్మునకు ఝుంఝూమారుత వ్యాప్తిచే
తను సంతాపముగల్గునట్లు ప్రియుసందర్శింప నూహించుచుం
డ నతం డత్తరిరామి కాంత వలవంతన్ దూలి దుఃఖింపదే.

(23) సంఘసంస్కరణ - దేవంభొట్ల గాధాకృష్ణమూర్తిశాస్త్రిగారు.

ఉ॥ మాలలతో భుజింపఁగల ◆ మార్గము మంచిదియంచు కొందఱుం
బాలలమాని ప్రౌఢలవివాహమొనర్చెదమంచు కొందఱుం
వీలుగలేదు పైతృకము ◆ పెట్టమటంచును సంస్కరింప నీ
కాలపువారు బూనిరి సఖా! కులధర్మము లంతరింపఁగన్.

(24) చంద్రోదయ వర్ణన.

చ॥ కలువలు కాంతిచేఁ జెలఁగెఁ ◆ గ్రాలెదిశల్ పరిశుభ్రకాంతిచే
నులుకువహించె చోరులు మహోదధిపొంగఁదొడంగె నెంతయున్
నిలువఁగఁజాలమిన్ విరహిణీతతి మన్మథుదూరసాగె ని
మ్ముల తొలికొండ చక్కని నభోగతి చంద్రుఁడుతోఁచినంతటన్.

(25) పరీక్షలకుఁ జదువు బాలుర కష్టసుఖము లేకాలమున నెట్లుండును?

ఉ॥ శీతువునం బరీక్షల కశేష పరిశ్రమ మందఁ బోవ రా
యాతనిదాఘమందు శ్రమమంది సుఖమ్ము వహించుచుంద్రు వ
ర్షాతతమైనకాలమున ◆ నారయ లేవు సుఖశ్రమంబు లీ
రీతివహింతు్రు సౌఖ్యము పరిశ్రమముం బడిలోన బాలకుల్.

అవధానానంతమునఁ జెప్పినవి.

ఉ॥ కొందఱు వేశ్యకామినులకుం భ్రమఁజెందియుఁ బిల్చువార లే
చిందులతోడనో సభను ◆ జేతులు ద్రిప్పుచుఁబాడినంత నా
నందముతో ఘనమ్ముగ ధనమ్మిడుచుందురుగాని సత్కవీ
బృందము గౌరవింపఁ దలపెట్టరు చింతలపూడివంశజా!

మ॥ అలమంత్రిప్రగడాన్వయాంబుధికి శీతాంశుండుమన్నీలలో
పలశ్రేష్ఠుండు భుజంగరావు తనయోద్వాహోత్సవావేళఁదా
బిలిపించెన్‌గవులన్ బహూకృతులదన్నొప్పన్ దద్విధంబిప్డు నీ
కలరెన్‌సత్కవిపోష! శేషగిరిరాయా! భవ్యభావోదయా!

"మధిరయవధానములు" అనుపొత్తము పఠించిన నొక పండితాభిప్రాయము.

కం॥ మధిరావధాన మెంతో । మధురంబౌచుద్దులొల్కు ◆ మాటల చేరన్
మధురసయుక్తంబైత్రి । మధురిపుకృప చేత సుజనమన్ననఁబడసెన్.

క్రొత్తరెడ్డిపాలెం
ఆనందాశ్రమము
17-7-1926

సుజనవిధేయఁడు
కొమ్మరాజు లక్ష్మీకాంతరావు.

సీ॥ వినయవిద్యాకీర్తులనుగాంచివఱలెదు । *పుత్రులమన్మలఁబొందినావు
ఆబాలగోపాల మభినుతించెడునట్టు । లుద్యోగివై కీర్తి నొందినావు
అతిథులభ్యాగతులరుదెంచ భక్తిఁబూ । జించిపుణ్యంబు నార్జించినావు
ఉపనిషద్భాష్యంబులొప్పుగనాలించి । పరమార్థములనెల్ల నెఱిఁగినావు
గీ॥ కవులఁబ్రాజ్ఞులఁ బూజించఁగలిగినావు । ధర్మకార్యపరుండవైతనరినావు
సంతసంబయ్యెనీదుదర్శనమువలన । సరససుకవివిధేయ! శేషగిరిరాయ!

ఉ॥ మన్ననతోడుతన్ బవలుమాపనిలేక శ్రమంబుకోర్చి సం
పన్నుల యుష్మదీయహితవర్యుల బంధులపూజఁజేసి మీ
కున్న యశోవిలాసను సమున్నతలీల నొనర్చినట్టి మా
మన్నవనారసింహగుణమాన్యుఁబ్రశంస నొనర్తు నిత్తరిన్.

సీ॥ శాస్త్రజ్ఞులెందఱో సదసినుండగనన్ను । చందనమ్మునఁబూజసల్పినావు
అంతతాంబూలమ్ముహస్తమందిడిపట్టు । పుట్టమ్ములనుకట్టఁబెట్టినావు
కనకాభిషేకమ్ము గావించు సరణిగా । శౌరిలఁదెచ్చి యొసంగినావు
అవిచాలవనుచుసుకవికివాఁదోడువై । +పంచరత్నములుజెప్పించినావు
గీ॥ ఆత్మబంధువులందు వియ్యంకులందు । జూపుప్రేమనుభక్తినిజూపినావు
సంతసంబందెయాత్మయత్యంతముగను । సరససత్కవిగేయ! శేషగిరిరాయ!

---

* శ్రీ శేషగిరిరావుగారి అగ్రసుతులగు రాజగోపాలరావుగారు నా శేమిడిచర్ల శతావధానము జరిగినకాలదిదివములకు వారు వ్రాసిన యొక లేఖలోని యీక్రింది రెండుపద్యములనుబట్టి వారి సుగుణము కొంతవఱకు విశదముకాఁగలదు.

చ॥ ప్రతిదినమందు తావక కృపాపారసపూరిత లేఖఁగాంచ నే
నతులితవాంఛచే నెదను ◆ హర్షమెలర్పఁగ వేఁచి వేఁచి యే
కతముననో త్వదీయమగు ◆ కమ్మనుగాంచఁగ లేక "యాత్మయం
దితరముగాఁ దలంచితిరి ◆ యేమొకొ" యంచు విచారమందితిన్.

చ॥ కరమనురక్తి మిమ్మటకుఁ ◆ గైకొనివచ్చి సహాయమీక స
త్వరమున నేను నాటినిదాటిటువచ్చిన కారణంబుచే
కొఱఁతగు కార్యమెల్ల సమకూడెనొ లేదొ యెఱుంగనైతి నా
దరమునఁ దెల్పవేఁడెద సుదంతము నంతయు సంగ్రహంబుగన్.

\+ ఉ॥ ఓసుగుణాఢ్య! మీరలు మదూర్జితపుణ్యవశంబుచేత నా
యాసమునైన మోర్చి సమితాదరణమ్మున నిందువచ్చుటం
జేసి యపారకౌతుకము ◆ జేకుర ధన్యతఁగాంచఁ గల్గితిన్
భాసురవాగ్విలాస! ప్రతిభాయుత! ధీవర! వేంకటేశ్వరా!

సీ॥ ఆచంద్రతారకమై భవద్వంశంబు । తామరతంపరై తనరు గాక
ఆవేళ నీవేళయని లేక బంధుగుల్ । మీమందిరమ్మున మెలఁగుగాక
ఆనాటి కానాటి కతిశయమ్మేమచే । కలిమి వెలంది నిన్ వలచుగాక
కలకాలమిట్టులే కవులనుబూజింప । వలెనన్న మీకోర్కె చెల్లుఁగాక
గీ॥ స్వచ్ఛమైన తావకయశశ్చంద్రిక లాగి
పృథ్విపై దశదిశలవ్యాపించుఁగాక
ఘనచిరాయులరై వృద్ధిఁ గాంత్రుగాక
శాంకరీకృపగల్గి శేషగిరిరాయ!
మత్త॥ తావకాంఘ్రియుగమ్ము భక్తి స♦తమ్ము ధ్యానమొనర్చు నీ
ధీవిశాలుర సభ్యులన్ గృపఁ ♦ దేల్చి; యీపురి నస్మద
ష్టావధానశతావధానము ♦ లందుఁ జూపిన త్వత్కృపా
భావమే సతముంచ వేడెద ♦ స్వర్ణదుర్గరో! నాయికన్.

ఉ॥ కష్టపుటంబు పెంచక యఖండితవాక్పటిమంబు ధారణా
పుష్టియుఁ గల్గ భావరస♦ముల్ వెలువారఁగఁ బ్రాజ్ఞులెల్ల సం
తుష్టివహింప కౌశలము♦తో నొనరించితివయ్య యిప్పుడున్
అష్టవధానమెన్నఁగ స♦హా! సుకవీశ్వర! వేంకటేశ్వరా!
ఉ॥ పెక్కు శతావధానముల ♦ పెద్దలు మున్నొనరించి వాసిఁ బెం
పెక్కిరిగాని నీవలె స♦హీనప్రతాపులఁ గానమెందు నీ
చక్కని శబ్దగుంభనము ♦ సాహితి పెంచఁగఁ బోలదయ్య యిం
పెక్కు శతావధాన మొన♦రించితి వెంతయు వేంకటేశ్వరా!
ఉ॥ ఎల్లవిధంబులన్ మము స♦మీహిత తుష్టులఁ జేసి నీదుహృ
త్ఫుల్లసరోజపీఠిని స♦పూర్వదయారస మించితయ్య నీ
యుల్లము తృప్తిఁ జెందునటు♦లొందకయేమి రొసంగువాడనో
అల్లప్రతాప వంశకల♦శాబ్ధిసుధాకర! వేంకటేశ్వరా!
ఉ॥ ఇమ్మహిమిమ్ముఁ దృప్తులఁగ ♦ సెవ్విధి సేయఁగఁ జాలవాడ స
త్యమ్ముగ నిర్మ్యోదక దమకు ♦ తప్పక సత్పలమాల పంచర
త్నమ్ములఁ గూర్చి హారముగ ♦ దద్దయు భక్తి నొసఁగుచుంటిఁ బ్రే
మమ్మున దీనిఁ గైకొనుము ♦ మాన్యగుణాకర! వేంకటేశ్వరా!
గీ॥ నీదుగృహనామమే సదా ♦ నిన్నుఁ గూర్చి । సకల విద్వత్సభాస్థలిఁ ♦ జాటుచుండె
వలఘురచన, ప్రతాప కు♦లాబ్ధిచంద్ర! । వరగుణోపేంద్ర! వేంకటే♦శ్వరకవీంద్ర!

మాటూరి లక్ష్మీనరసింహారావు

రేమిడిచర్ల

(శతావధానము)

క్షయసం॥ నిజచైత్ర శు ౯ బుధవారము (21-4-1926)

ప్రార్థన.

శా॥ శ్రీకల్యాణ ముదాహవంబగుచు సు♦శ్రీమీఁటిచెన్నొందు నీ
దాకళ్యాణమునన్ గవిత్వసభ ప♦ద్యశ్రేణి నాలింపఁగా
నాకాంక్షించెను బద్మనాభబుధుఁ డ♦ట్లౌటన్ జయంబందఁగన్
నీకారుణ్యమె నమ్మి మ్రొక్కెదను తం♦డ్రీ! రామచంద్రప్రభూ!
మ॥ శతకంబొండు రచించినాడనెడు వా♦త్సల్యంబుచేనైన సం
తతమున్ దావక పాదపద్మభజనా ♦ నందుండటంచైన వి
స్తృతమా నేఁటి శతావధానసభ ను♦త్తీర్ణుండనై సద్యశో
వృతదిక్సంచయుగా నొనర్పఁగదె తం♦డ్రీ! సిద్ధమల్లేశ్వరా!
ఉ॥ అంచితలీలగా నలిపి ♦ తష్టవధానమొకండు మేము హ
ర్షించఁగమున్ను; కాన కవి♦శేఖర! నేఁడు శతావధానమున్
గాంచు కుతూహలంబనుచు ♦ గాదిలిమిత్రుఁడు దెల్ప నిన్ను ధ్యా
నించి శతావధానసభ ♦ నే నొనరింపఁగఁ బ్రోవు మంబికా!
మ॥ నతభూపాల కిరీటరత్న విలస ♦ న్నైజాముసీమన్ ప్రజల్
సతమున్ బండితగోష్ఠిచే మెలఁగి భా♦షాసేవఁగావించి ప్రా
జ్ఞతవర్తిల్లఁగ హేతువై తనరు ను♦స్మానల్లిఖాన్ పాదుషా
ప్రతిభాశక్తిని సంస్తుతించెద సభా♦ప్రారంభ సంరంభినై!

ప్రారంభము.

(1) స్వస్థానమున గౌరవింపఁబడుచు ఋణబాధచే దేశాంతరగతుండగు పండితుని మనోవృత్తి.-లంకా లక్ష్మీనారాయణ శాస్త్రిగారు, బందరు.
శా॥ ధీవిద్యావిభవమ్ములం గలిగి స♦త్కీర్తిన్ విడంబించువా
డై విస్తార ఋణమ్ములంబడి సుఖం ♦ బావంతయున్లేక దా
రావేశ్మంబులఁ బాసి యెచ్చటో కళా ♦ ప్రావీణ్యముం జూపి యే
వేవో సత్కృతులంద లోఁ దలఁచుఁగా♦దే పండితుం డిమ్మహిన్.
(2) శాకుంతల వ్రాయుటకు కాళిదాసుని అభిప్రాయమేమి?
మ॥ మన యీ భారతదేశకర్త భరత♦క్ష్మానాథు కన్నట్టి పా
వనులౌ వారి చరిత్రమాటను రస ♦ ప్రాధాన్యమౌనట్లు మిం

చినసైపుణ్యత కాళిదాసుకవిశ్రేష్ఠుండు శాకుంతలన్
దనరన్ వ్రాసి యశమ్ము గాంచెనుగదా ధాత్రీస్థలిన్ ధీమణీ!

(3) అవధానమువలనఁ బ్రయోజనమేమి?

చింతలపూడి రాజగోపాలరావుగారు, పోలీసు సబ్‌యినస్పెక్టరు, మధిర

శా॥ ధీరుండౌచును ధారణాగరిమ వృద్ధింజేయుచున్ సత్కళా
సారాసార విచక్షణుండగుచుఁ బ్రాజ్ఞశ్రేణి మన్నింప నా
నారాజ్యమ్ముల సద్యశోవిభవమందన్ వచ్చు పృథ్విన్ గవి
త్వారూఢాత్ములఁ జేయఁగాఁ దగు సదా యాబాలగోపాలమున్

(4) అవధానము సేయుటకు మార్గములేమి?

జములాపురపు నారాయణరావుగారు, దేశపాండ్య, యెఱ్ఱుపాలెం.

శా॥ ఆయీవేళలు లేక నిత్యమును విద్యాభ్యాసముంజేయుచున్
హాయిం గొల్పెడు సత్కవిత్వరచనా వ్యాహార ధౌరేయుఁడై
ధీయుక్తింగల సత్కవీశ్వరుల మైత్రింగాంచి తానేర్పుచో
సేయంజెల్లు వధానముల్ సుగుణరాశీ! మిత్రచూడామణీ!

(5) భగవంతునకు రూపముకలదా? ఉన్నచో యెట్టిది?

బి. లక్ష్మీకాంత రెడ్డిగారు, యెఱ్ఱుపాలెం.

మ॥ సగుణోపాసనఁ జేయువారలు నిజస్వాంతమ్మునం దెట్లు భ
క్తిగ నేమూర్తిఁ దలంతురో యటువలెన్ దేవుండు ప్రత్యక్షమౌ
భగవంతుండు స్వరూపహీనుఁడని జెప్పన్ నిర్గుణోపాసకుల్
తగవౌనం చమనస్కులౌచు పరమాత్మన్ గాంత్రు తత్త్వజ్ఞులై.

"భగవంతుఁడు శ్రీ శ్రీ శ్రీ మీర్ ఉస్మానలీఖాన్ బహదూర్ ప్రభువుగారికాయురారోగ్యైశ్వర్యములనిచ్చి కాపాడుగావుత!"

ఏరాజన్యచూడామణి తన దేశభాషాభ్యుదయముంగోరి ఉస్మానియా విశ్వవిద్యాలయమును స్థాపించెనో, ఏప్రభువరేణ్యుఁడు తనదేశప్రజల విద్యావ్యాప్తికై కోట్లకొలఁది ధనమును వెచ్చింపుచు, పాఠశాలలను, గ్రంథాలయములను, స్థాపించుచుండెనో, ఏరాష్ట్రాధిపతి తనదేశజనుల భావిభాగ్యోదయమునకై అసంఖ్యాకమగు రొక్కమును వ్రయపుచ్చుచు, గొప్పగొప్పతటాకంబులను, ఆనకట్టలను, నిర్మాణముం గావింపఁజేసి, ఆచంద్రతారార్కము స్థాయియగు కీర్తింగాంచుచున్నాఁడో, ఏయేలిక వలన యివియవియనేల, అనుదినమును దేశభాషాభ్యున్నత సాధనము లనేకములు గావింపఁబడుచుండెనో, యట్టి హిజ్ యెక్సాల్టెడ్ హైనెస్ మీర్ ఉస్మానలీఖాన్ బహదూర్ వారిచే పరిపాలింపఁబడు ఘనతవహించిన నైజామురాష్ట్రము 2 సూబాలుగను, 16 జిల్లాలుగను విభజింపఁబడియున్నదనుట యెల్లరకును తెలిసినవిషయమే.

(6) పాపపుణ్యఫలములనఁగ నెట్టివి? రేమిడిచర్ల కోటయ్యగారు పట్వారి.

ఉ॥ ఈవిధమైనకష్టము ఘటించునటంచు నెఱుంగఁ జాలకే
ఈవిధమైన సౌఖ్యము వహింతునటంచు నెఱుంగఁ జాలకే
దైవకృతమ్ముచేతను యథావిధి కష్టసుఖమ్ము లందుటల్
కావొకొ పాపపుణ్యములఁ గాంచుట వేఱుగఁ జెప్పనేటికిన్.

(7) (సమస్య) రతికైపిల్వఁగనాత్మసోదరియెరారమ్మంచుమున్వచ్చెదాన్.

నాగదేవర రామమూర్తిగారు, రేలంగి.

మ. అతిభక్తిన్ మనయగ్రజుండిటు శుభంబౌనంచుఁ గావింపఁగా
హితులున్ బంధువులున్ నుతించునటు లయ్యెన్ సత్యనారాయణ
వ్రతసంపూర్తి; ప్రసాదమీయవలె నప్పా! వేగరమ్మంచు హా
(రతికై పిల్వఁగ నాత్మసోదరియె రారమ్మంచు మున్వచ్చెదాన్.)

(8) బ్రహ్మచర్య విధులెట్టివి?

కోడూరి సత్యనారాయణ శాస్త్రిగారు, రేమిడిచర్ల.

మ. అలభిక్షాశనమున్ భుజించుచును సౌఖ్యంబేమియున్ గోరకే
యిలపైనన్ శయనించుచున్ గురుల కెంతేభక్తి శుశ్రూషలన్
సలుపంజాలుచు వేదశాస్త్రముల నిచ్చల్ నేర్పుచున్ సద్గుణా
కలితుండై తగబ్రహ్మచర్యవిధి యుక్తంబౌ ననుష్ఠింపఁగన్.

అందు ఆంధ్రభూభాగములోనిదగు వరంగల్ జిల్లా మధిర తాలూకాకుఁ జేరిన రేమిడిచర్లయను పురవరంబు భాషాభిమానులును, మన్మిత్రులును, రామభక్తులును, సత్కార్యధురంధరులును నగు బ్ర॥ శ్రీ॥ దేవంభొట్ల అనంతపద్మనాభశాస్త్రిగారి జన్మభూమి. ఈ శాస్త్రిగారు శ్రీమద్వాల్మీకిరామాయణమును పురాణశ్రవణం బొనర్చి పిమ్మట స్వస్తిశ్రీ క్షయనామ సం॥ నిజచైత్ర శు ౯ బుధవారమున సీతారామ కళ్యాణమును శు ౧౦ గురువారమున శ్రీ రామపట్టాభిషేకమును జరుపనిశ్చయించి తమ బంధుమిత్రులనెల్లర నాహ్వానించిరి. ఏతదుత్సవసందర్శనార్థము విచ్చేసిన వారిలో, విద్వత్కవిశ్రేష్ఠులును, శాంతమూర్తులును, కవికంఠీరవేత్యాదిబిరుదాంకితులును, నగు బ్ర॥ శ్రీ॥ ప్రతాప వేంకటేశ్వరకవిగారొకరై యుండిరి. శాస్త్రిగారి యుత్సవములలో బంధుమిత్రులెల్లరకుం గవితానందముంగూర్ప నెంచి పైకవిగారిచే శతావధాన మొనర్పఁజేసి సభికుల కమితానందము గలుగఁజేసిరి.

ఇట్టి శుభకార్యాదులయందు సంఘానర్థ,అనీతిదాయకములునగు దుర్వ్యయములం జేయు అపాత్రదానకర్తలవలెంగాక, పైనిం జేర్కొనినయటులశుభకార్యాదిమహోత్సవములయందువిద్వత్కవిశ్రేష్ఠులరావించి,విద్వత్సభలచే సత్కాలక్షేపము గావించుటయును,పండితసత్కారములొనర్చుటయును,సంఘ భావిభాగ్యోదయసూచకముగదా!

(9) ప్రతిదినము శ్రద్ధతో స్కూలునకువచ్చు విద్యార్థిని కింటిలోని వారిచే నిరోధము కలిగినప్పుడు వాని మనోస్థితి.

రాళ్ళబండి సత్యనారాయణ, యెల్లుపాలెం.

సీ॥ ఈదినమ్మునపాఠమే గ్రహింపకయున్నతోడిబాలురమిన్నుపోడిమిచను
ఈరోజుపాఠమ్ము నేపఠింపకయున్న పైపాఠములనేర్వ వలనుపడదు
జననియాజ్ఞవిధానవొనరింపకున్నచోఆయమయాగ్రహంబందఁగలదు
జనకుండుపొలమునపనులున్న వంచునుపలుమాఱురమ్మనిపలుకుచుండు
గీ॥ వీరి కనువర్తినై బడిఁ జేరకున్న
దేశికుం డాగ్రహించుండౌచు తిట్టుకొట్టు
నెట్టువర్తింతు నాచదు వెట్టుసాగు
ననుచుఁ జింతించు యోగ్య విద్యార్థి సతము॥

(10) వివాహము కాని యౌవనరాజకన్య పరితాపము (వసంతఋతువు)

మేడుకొండూరి రామారావుగారు, కొత్వాలీపటేల్, రేమిడిచర్ల.

శా॥ నానాపుష్ప లతావితానములచే ♦ నవ్యప్రభల్ గాంచుచున్
ఆనందంబిడు నీవసంతసమయం ♦ బందున్ మనోజార్తిచే
దీనత్వమ్మున నుంటినంచు మదిఁజింతించుచున్ వరుంబొందఁగా
గానన్ బాల్యవివాహముల్ సలుపయుక్తంబౌను సత్క్షత్రియుల్.

మా నైజామురాష్ట్రాంధ్రదేశమున, నిట్టి సంఘశ్రేయోదాయకమగు, నూతనమార్గ మవలంబించుటలో, ప్రథములై, మార్గదర్శకులై, సద్యశోదారులై, మా బంధుమిత్రులెల్లరకును శిరోభూషణమై తనరారు మ॥ రా॥ రా॥ చింతలపూడి శేషగిరిరావు పంతులుగారెంతయు వంద్యులు. మఱియు ప్రశంసార్హులు.

అటువలెనే బ్ర॥ వే॥ దేవభొట్లఅనంతపద్మనాభశాస్త్రిగారును వంద్యులు. మఱియు శ్లాఘాపాత్రులు.

ఇంతకుముందు అవధానములవలన భాషకుగాని, దేశమునకుగాని, మఱేవిషయమునకుగాని, ప్రయోజనముకలదా యను సంశయము నామనస్సున కలిగియున్నందున, ఈ సందర్భమున పృచ్ఛక, ప్రేక్షక, జనుల యుత్సాహమును, వారివారి విద్యాభిరుచిని, విమర్శనాసాధనను, నేత్రోత్సవముగ కనిపెట్టి యీసందియమును తాత్కాలికముగ బాపుకొంటిని. కాని యిందలి పరిష్కారమును భాషాపరిశోధకులును, విద్వాంసులును, అనుభవశాలురును నగు పెద్దలయందు అవలంబింపఁ జేయునైనది. నా తెలిసినంతవర కీవిషయమున ప్రస్తుత మభిరుచిఁగలిగి పరిశోధన నారంభించిన మ॥ రా॥ రా॥ చింతలపూడి రాజగోపాలరావుగారు నా కీ సందేహానివర్తి చేయుదురని నమ్ముచున్నాడను.

(11) దానములలో నుత్తమమైన దానమేది?

రేమిడిచర్ల అనంతరామయ్యగారు, పట్వారి, రేమిడిచర్ల.

గీ॥ ఊహసేయు వేళ నిదాన ♦ ముండవలయు
భీరున కభయదానంబు ♦ విధియటండ్రు
కాని యన్నిటిలో ముఖ్య ♦ దానమెన్న
నన్న దానంబెయంచు మ♦దాత్మఁదలఁతు.

(12) నలుఁడు నలుఁడు అని పద్యముచివర నుండవలెను.

బొర్రా రామయ్యగారు, మాలీపటేల్, రేమిడిచర్ల.

గీ॥ నిషధదేశంబు పాలించె ♦ నేర్పుమీఱ
మన్మథునిమించు సౌందర్య ♦ మహిమఁగాంచె
కలికృతమ్మునఁ బెక్కు యి♦క్కట్లఁగాంచఁ
గలిగె శత్రుకాననదవా♦నలుఁడు నలుఁడు.

(13) (సమస్య) తనదుతండ్రిని పినతండ్రి యనఁగవలసె

చెన్నమరాజు పురుషోత్తమ వర్మ గారు, రేమిడిచర్ల.

గీ॥ తండ్రి పెదతండ్రులకును భే♦దంబులేమి
పెద్దతండ్రికి దత్తుఁడై ♦ పెరుగునట్టి
బాలకుం డిప్పుడున్నట్టి ♦ వరుసచేత
(తనదు తండ్రిని పినతండ్రి ♦ యనఁగవలసె.)

ఈ యవధానారంభమునకు సర్వవిధముల సహాయపడి శ్రమయనిచూడక అవధానసభ కధ్యక్షతవహించి, సభాంతమున, అవధానమును జయప్రదముగ జరిగించిన యవధానిగారి కప్పటికప్పుడే సంతసించి, పంచరత్నములనల్లి యర్పించి తమకుంగల మాతృభాషాభిమానమును, విద్వత్ప్రీతిని, సత్కవితాదరణమును వెల్లడించిన, విద్యాప్రియులును, సర్వదా సత్కార్యావలంబన దీక్షాతత్పరులును నగు మ॥ రా॥ రా॥ చింతలపూడి రాజగోపాలరావుగారినెంతయు నభినందించుచు, నాకృతజ్ఞతాపూర్వకవందనము లర్పించుచున్నాడను.

మొదటినుండి ♦వరవర కీయవధానసభయెడ తమకుంగల శ్రద్ధానురాగములను వెలిఁబుచ్చుచు, సభాంతమున మెచ్చి కవిగారిఁగూర్చిసంస్కృతశ్లోకపంచరత్నములనర్పించి తమపాండిత్యప్రకర్షణముం జూపిన శాస్త్రపండితులగు బ్ర॥ వే॥ లంకా లక్ష్మీనారాయణ శాస్త్రిగారికి నావందనముల నర్పించుచున్నాడను.

(14) శుభకార్యమునకు వత్తునని ప్రాణమిత్రుఁడు సమయభంగ మొనర్చి నప్పుడు గృహమేధి హృదయావస్థ. పోలి నర్సయ్యగారు, రేమిడిచర్ల.

చ॥ తమతగు కార్యభారము ముందంబున నేవహియింతునంచు ని
క్కము మదినమ్మిమంచు చెలికాడు వచించి కతమ్మ దేమొ నా
ప్రమదము వమ్ముగా సమయభంగ మొనర్చెను నేఁటి కార్యభా
రము వహియించుటెట్లని కరమ్ము విషాదము గేస్తుఁ డందెడిన్.

(15) రాధాకృష్ణులు- మిర్యాల రామయ్యగారు రేమిడిచర్ల.

ఉ॥ మాధవు పాదపద్మములు ♦ మానసమందున వీడకుండ నా
రాధన చేసిచేసి సుకరమ్ముగ పుణ్యవిశేషసంపదన్
శ్రీధవు నంతవానిని వశీకృతుగా నొనరించుకొన్న యా
రాధను కృష్ణునెన్నఁగ పురాకృత పాపములెల్లఁ బోయెడిన్.

(16) (సమస్య) భానుండుదయించె నిశనుభావజనకా!

మిర్యాల చినఅప్పయ్యగారు, రేమిడిచర్ల.

కం॥ ఆనందమెసఁగ రతికై! నీనెచ్చెలి వేఁచియుండె ♦ నిద్దురచాలున్
మానసమలరింపుమ హిమ(భానుండుదయించెనిశను ♦ భావజజనకా!)

కం॥ ఆనాడు విబుధులు సుధా! పానమ్మొనరించఁగల్గు ♦ వైరము లోనన్
బూని శశినిమ్రింగఁగ స్వ(ర్భానుం డుదయించె నిశను ♦ భావజజనకా!)

(17) ప్రపంచమునఁగలవింతలలో వింతయేది? మిరియాల శీనయ్య, రేమిడిచర్ల.

శా॥ పిన్నల్ పెద్దలు మృత్యువాతఁ బడుటల్ ♦ వీక్షించుచున్ నిత్యమున్
మిన్నున్ మన్ను గలంతకాలమును తామే శాశ్వతంబంచు హా
కన్నుంగానక పాపమంచనక దుష్కార్యంబులన్ జేయుటే
యెన్న న్వింతలలోన వింతయగుఁగాదే బుద్ధి యోజించినన్.

అనుదినమును ఆదినుండి సభాంతమువరకును అత్యంత భక్తిశ్రద్ధలతో సభకరుదెంచి, తత్కవితామృతధారల నాలించి, సంతోషింపుచు, తమకుంగల భాషాభిమానమును వెల్లడించిన శ్రీయుత బి. లక్ష్మీకాంతరెడ్డిగారి సెంతయు గౌరవింపుచు, వీరివంశజులెల్లరు నిరంతర దైవభక్తితత్పరులై నిగర్వశిరోమణులై సకలసుగుణములకాకరమై యొప్పుచున్నందులకు వీరి సద్వంశమును ప్రశంసింపుచున్నాడను.

(18) భక్తి లభ్యమగుటకు సాధనములెవ్వి?

చింతా శివరామశాస్త్రిగారు, రేమిడిచర్ల.

మ॥ తొలిజన్మమ్ములఁ జేసినట్టి సుకృతస్తోమమ్ముచే నొప్పుచున్
ఖలులౌ వారల పొంతఁబోవక యసత్కార్యంబులన్ జేయకే
కలనే న్నిజధర్మముల్ విడక రాగద్వేషముల్లేక ని
శ్చలచిత్తమ్మున నున్నభక్తి నిలచున్ ♦ సత్యంబు పుణ్యాత్మకా!

(19) (సమస్య) రాచకన్యల నందఱు రతులఁదేల్చె.

చింతా నరసింహారావుగారు, రేమిడిచర్ల.

సీ॥ నాపాప మేమియో ♦ నన్ను పేర్మిఁ గాంచ
నూహించఁ డంచును ♦ నొకతె పలుకు
దానిమాయలఁజిక్కి ♦ దాని చెంతవసించు
చుండెనం చొకతె నిట్టూర్పువిడచు
వానికూటమి యింక ♦ స్వప్నమం దేయంచు
కన్నీళ్లు నిత్యమ్ము ♦ గార్చునొకతె
బహుకామినీలోలు ♦ ప్రాపుకోరుటె హేయ
మంచు నెంచుచు విలపించు నొకతె

గీ॥ వనిత లీరీతియుండ సర్వజ్ఞుఁడగుట
నెల్లరింగూడి రమియింపఁ ♦ గృష్ణుఁడెంచి
వివిధరూపమ్ములంది గోపికలను వల
(రాచకన్యల నందఱు ♦ రతులఁదేల్చె)

ఈ యవధానసభను జయప్రదముగ కొనసాగించుటలో తమకుంగల భక్తిశ్రద్ధలతో సాయమొనర్చిన రేమిడిచర్లపుర పాలనాధికారుల, వాస్తవ్యుల భాషాభిమానమెంతయు కొనియాడఁదగియున్న దనుట యొకక్రొత్తవిషయము కాదు. ఈ మండలమున విద్యాభివృద్ధికై క్రియాపూర్వకమైన సత్ప్రయత్నములయందును, సర్వదా విద్యావినోదముల యందును సఫలీకృతులై నిర్విఘ్నముగ నేటివరకు విద్యను దినదినాభివృద్ధిని చెందించుచున్న వాస్తవ్యులని స్వార్థకనామముంగొనిన గ్రామములో మొదటి గ్రామ మీగ్రామమేయని చెప్పక తప్పదు. భగవంతుఁడు వీరి యీపవిత్రప్రయత్నముల యందు నిరంతరము తన యనుగ్రహవృష్టిని నిలిపి, యితరపురవాసులకును నీలాటి యాదర్శములను కలుగఁజేయుగాక!

(20) ప్రయాణము ఎప్పుడు సంతోషము? ఎప్పుడు కాదు?

చింతా వేంకటరామశాస్త్రిగారు, రేమిడిచర్ల.

సీ॥ పరమబంధులయింట ♦ వైవాహికమ్ములు
జరుగ నేగుటకు ను♦త్సాహమగును
యాత్రాస్థలమ్ముల ♦ నవలోకనమొనర్ప
జనుచుండువేళ ను♦త్సాహమగును
దేవతాకార్యముల్ ♦ గావించుమహనీయ
సందర్శనమునకు ♦ త్సాహమగును
తనకేదియొ ఫలంబు ♦ నొనఁగూడనుండిన
స్థలమున కరుగ ను♦త్సాహమగును
గీ॥ పాపకార్యంబులను జేయు♦ వారికడకు
తనకు మన్ననఁజేయని ♦ జనునికడకుఁ
జనెడువేళ నిరుత్సాహ ♦ జనకమగును
మానధనుఁడైన సద్యశో ♦ మహితునకును.

(21) జలమున కంటుదోషము కలదా?

మిర్యాల చినరామయ్యగారు, రేమిడిచర్ల

సీ॥ సర్వపంకంబుల ♦ క్షాళనంబొనరించి
పరిశుద్ధిఁజేయఁగా ♦ వఱలునెద్ది
దేవాధిదేవుఁడై ♦ దీపించు శివునకు
శిరమున నిత్యంబు ♦ వఱలునెద్ది

తమ నిరంకుశకవితాప్రతాపముచేతను, సహజకోమలమధురాదిగుణములచేఁ గలిగిన జనానుకూల్యతచేతను, నీకవిగారు సర్వజనానందముగ నీయవధానము, నిర్వహింపఁ జేసియుండుటకు ఫలితముగ వారి కవితామృతధారారూపకమైన కిరణజాలమును, నిచ్చటి పృచ్ఛకబృందమునందు ప్రసరింపఁజేసి కవితానురక్తులంజేసిన ప్రతాపస్వార్థకనామధేయులగు బ్ర॥ వే॥ ప్రతాప వేంకటేశ్వరకవిగారికిఁ గృతజ్ఞతాపూర్వకవందనము లర్పించుచున్నాఁడను.

క॥ ఎందఱో మహాప్రతాపులు । సుందరముగఁ గవిత నుడివి ♦ సొంపుగఁ దమకై
పొందెదు బిరుదము నీకవి । చందిరుఁడు స్వవంశమునకు ♦ సంజ్ఞగఁ దాల్చెన్ ॥

ఎట్లపాలెము, 30—4—1926.

ఇట్లు బుధజనవిధేయుఁడు,
జములాపురపు నారాయణరావు.

అల మహావిష్ణుని ♦ యంఘ్రియుగ్మంబున
ప్రభవించి విమలమై ♦ వఱలునెద్ది
రత్నాకరుండైన ♦ రమణునిఁజేపట్టి
పావనియై ధాత్రి ♦ వఱలునెద్ది
గీ॥ అట్టిగంగకు సంతుర♦వ్వంతయైనఁ
గలదటంచును బల్కు యు♦క్తంబుకాదు
కాన సర్వజనమ్ములు ♦ కలసిమెలసి
జలముఁగైకొనవచ్చు దో♦షమ్ము లేదు.

(22) అందఱికిని ఆనందమగు వస్తువేది?

చెన్నమరాజు రామభద్రవర్మగారు, రేమిడిచర్ల.

మత్త॥ స్వాంతమందునఁ గల్గుచింతలఁ ♦ బాయఁజేయ సమర్థమై
నుంతయేని కొఱంతనెమ్మదిఁ ♦ జూపనీయని ప్రేమయున్
సంతతమ్మను కొంగుబంగరు ♦ సంగతిన్ గడుసాయమౌ
సంతతిన్ గన నెల్లవారలు ♦ సంతసమ్ము వహింతురా.

(23) మనుజునికి దేనియం దెక్కువ మక్కువ?

దేవంభొట్ల లక్ష్మీనారాయణశాస్త్రిగారు, రేమిడిచర్ల.

ఉ॥ సూనులుగల్గి విత్తమున ♦ శోభిలి ఆత్మవిచార తత్త్వవి
జ్ఞానము గాంచిమించి సద♦సద్విషయమ్ము లెఱుంగఁజాలి ప్ర
జ్ఞానిధియై వినిర్మల య♦శఃప్రకటీకృత దిక్తటుండునౌ
మానవుఁడైనగాని కడు♦మక్కువ విత్తమునందె చూపెడున్.

(24) ప్రపంచములో నరులకొకప్పు డున్నబుద్ధి మఱియొకప్పుడుండదేల?

దోసపాటి శ్రీరాములుగారు, రేమిడిచర్ల.

సీ॥ కర్మయేరీతిగా ♦ ఘటియిల్ల నుండెనో
ఆరీతి బుద్ధియు ♦ మారుచుంట
ప్రకృతుల్ వేర్వేఱ ♦ భగవంతుఁడే సృష్టిఁ
జేసెడివేళ తాఁ♦జేసియుంట
ప్రతినిమేషమ్మును ♦ వక్రమార్గమ్ములఁ
జిత్తమ్ము చలనమ్ముఁ ♦ జెందుచుంట
తిక్తామ్ల లవణాది ♦ తీక్ష్ణవిదాహప
దార్థముల్ మనకు ♦ భోజ్యమ్ములగుట

క॥ శమదమమ్ముల నార్జించు శక్తిలేని । అస్మదాదుల బుద్ధి యట్లయ్యెఁ గాక,
కందమూలాశనుల గుడుగ్రాలునట్టి । మునుల బుద్ధులు చపలతఁ బొందఁగలవె!

* (25) అవధాని గారి సామర్థ్యమును జూచి పృచ్ఛింపఁ జాలని చంద్రప్పను గూర్చి. చింతలపూడి రాజగోపాలరావు గారు, మధిర.

శా॥ ఘోరాజిన్ వడి పార్థుఁడమ్ముల నెటుల్ • గుప్పించునో యట్టులే
థారాళమ్ముగ కైతనల్లెడు కవీం • ద్రప్రష్టునున్ వీర లె
న్నేరీతుల్ శ్రమ పెట్టి లీలగ జవా • బిచ్చెన్ గదా యంచు త
త్సారం బెల్ల గ్రహించి మానుకొనె మా • చంద్రప్పఁ బ్రశ్నింపఁగన్.

(26) విభీషణుఁడు భక్తుఁడా? విశ్వాస విహీనుఁడా!

దేవంభొట్ల అనంతపద్మనాభ శాస్త్రిగారు రేమిడిచర్ల.

ఉ॥ భాసురమూర్తియై పరమ • భక్తుల పాలిటి కల్పవృక్షమై
వాసిని గన్న రామునకు • భక్తులలోపల నగ్రగణ్యుఁడై
దోసమొనర్చు రావణుని • తోడ విరోధముఁ బూనినంత వి
శ్వాస విహీనుఁడం చనఁగ • సమ్మతమానె విభీషణుఁ డ సఖా!

(27) పాతివ్రత్యములేని కాంతవలన సంఘమునకుఁ గలుగునష్టములు.

దేవంభొట్ల శ్రీనివాసశాస్త్రిగారు, రేమిడిచర్ల.

శా॥ ఖ్యాతిన్ గల్గినవంగడమ్ముకు కళం • కంబెంతొ వాటించుటన్
నీతి స్నేహము వీడి బంధుజనముల్ • నిందింప వర్తించుటన్

* శ్రీయుతులు చింతలపూడి రాజగోపాలరావు గారు ది 2-6-1926 వ తేదీన లేఖ వ్రాసిరి. అందు లోఁ గలనీక్రింది మూడు పద్యములవలన వారికి నా పైఁగల సదభిప్రాయము వెల్లడి కాఁగలదు.

ఉ॥ సత్వగుణప్రధానమును • సత్యవచః పరిపాలితంబు, న
మ్రత్వము సభ్యులందు గొనఁ • గాఁ దగినట్టి మహామహత్వ మా
ర్యత్వము సాత్వికమ్మయిన సుమ • భావము సత్సభలాచరించు ధీ
రత్వము మీయెడన్ గలుగ • రంజిలె నామది వేంకటేశ్వరా!

చం॥ భవదభిధాన సంస్మరణ • భక్తియుతంబుగ నాత్మఁ జేసి నే
కవిత రచింపఁ బూనితిని • గావున నాపయి మార్మి నించి మ
త్కవితను సంస్కరింపఁగల • కార్యభరమ్మును మీరు బూని నా
కవగతమున్ బొనర్చెదు కలట్టి ప్రమాదములన్ సమస్తమున్

మ॥ ప్రాకటంబగు మీకవిత్వ ప్రభావమున్నని నాపు నేఁ
మీకు శిష్యుఁడనైతి ధీనిధి • విశ్వమహత్వము చాటఁగా
నే కవిత్వము నల్లఁ బూనితి • నిట్లు నేయుఁగఁ గాదె ము
న్నే కలవ్యుఁడు వింటివిద్దను • నేర్చి పూర్ణుఁడు గాఁదగెన్.

ప్రీతిన్ గూర్చుఁ టాలి నమ్మి ధవు జం • పింపం బ్రయత్నించుటన్
పాతివ్రత్యము లేని కాంతను విడన్ • భావ్యంబగున్ మిత్రమా!

(28) దేవంభొట్ల రాధాకృష్ణమూర్తిగారు గ్రామాంతరమున నుండి యీయుత్సవమునకు రానికొఱఁత.

దేవంభొట్ల అనంతపద్మనాభశాస్త్రిగారు, రేమిడిచర్ల.

సీ॥ ఎవనిచేఁ దొలుదొల్త • నీసీస వీక్షించు
భాగ్యంబు నాకు సం • ప్రాప్తమయ్యె
ఎవనిచే సిద్ధమ • ల్లేశ్వరశతకంబు
కర్తనై వఱలు యో • గ్యతఘటిల్లె
ఎవనివాత్సల్యత • నీపురిలో నాకు
సభలు గావించు ప్రశ • స్తిఁగలిగె
ఎవనియాతనునమ్మి • యీకార్యమునొనర్పఁ
గా మదిఁదలపెట్టఁ • గలిగినావొ

గీ॥ ఎవని రాకకు మీపౌరు • లెంతు రట్టి
బుధవరుండు రాధాకృష్ణ • మూర్తిగారు
కార్యపరతను నిడుదవోల్ • గ్రామ మరిగి
నేఁడు రానికొఱంత వ • ర్ణింపఁదరమె?

(29) "తల్లీ! నిన్నుఁదలంచి" అనుపద్యమునకు మారుపద్యము లక్ష్మీపరము. చింతలపూడి రాజగోపాలరావుగారు, మధిర.

మ॥ జననీ! నిన్ను స్మరించియున్న్యులకు దా • స్యత్వమ్ము నేఁ బూనితిన్
గనుకన్ నానిలయంబునన్ నిలిచి మాం • గళ్యంబు రాజిల్ల న
తనమున్ సల్పుము నాకరమ్మనను వా • త్సల్యమ్ము చే నిందిరా
వనజాక్షీ! పరమేశ్వరీ! సుఖకరీ! • బ్రహ్మాండ భాండోదరీ!

శా॥ తల్లీ! నిన్నుఁదలంచి కార్యమును సం • ధానింపఁగానుంటి నా
యిల్లున్ శోభిలఁ జేసి వైభవము నెం • తే నాకుఁ జేకూర్చి నీ
వుల్లాసంబున నాదుచెంతనె సతం • బుండంగదే ఇందిరా!
ఫుల్లాంభోరుహమందిరా! శ్రితకృపా • పూరా ప్రమోదాకరా!

అవధాన సందర్భమున బ్రహ్మశ్రీ లంకాలక్ష్మీనారాయణశాస్త్రిగారు ప్రశంసించుచు చదివిన శ్లోకములు. ముద్రణకాలమున కందమిచే ప్రచురింప లేకపోతిమి.

80) యాజ్ఞవల్క్యఋషి, గంపాసంగయ్యశాస్త్రిగారు, తెనాలి.

చ॥ వనజదళాక్షుననంత ప్రభవమ్మయి, యజ్ఞమొనర్చునట్టి యా
జనకమహర్షిసత్తమునిసత్సభ శాస్త్రవిచార చర్చలన్
మునుల జయించి గార్గిని నమోనమయం చనిపించి యగ్రపూ
జనుగొనె యాజ్ఞవల్క్యఋషిచంద్రుఁడు; వానినుతింపఁ జెల్లదే!

అవధానాంతమునఁ జెప్పినది.

సీ॥ శాస్త్రసద్గోష్ఠినిసభను రంజిలఁజేసె నల లంక లక్ష్మీనారాయణుండు
పరిహాసపూర్వకోపన్యాసములతోడపరిమదమ్ము నింపెగోపాలరావు
సభనుగూర్చెడిపట్లశ్రమజెందె దేశపాండ్యజమలాపురపునారాయణుండు
అనుదినంబునుశ్రమంబంచు నెంచకవచ్చె కౌతుకమ్మున లక్ష్మీకాంతరెడ్డి
గీ॥ ప్రథిత రేమిడిచర్లపౌరవ్రజంబు శ్రద్ధమైవచ్చి మేటిప్రోత్సాహ మొసఁగి రిం
దఱుముదమ్ముగ నమిత్రమందిరమున నాకుజయమబ్బె శతవధానమ్మునందు.

ఉ॥ శ్రీయుత వేంకటేశ్వరుఁడ ♦ జేయప్రతాపకవీంద్రమౌళి నేఁ
డీయెడ సభ్యులందఱకు ♦ నింపెసలార రసోచితంబుగాఁ
జేయుశతావధానమును ♦ జిత్తమెలర్పఁగఁ జూడఁగా మనం
బాయత సమ్మదాకలిత♦మై తనరారెఁ గవిత్వధాటిచేన్.

ఉ॥ పెక్కవధానముల్ సలిపి ♦ పెక్కులు కబ్బములల్లి సద్యశం
బెక్కువగా గడించిన క♦వీశ్వరరత్నమ వయ్యు గర్వలే
కిక్కడ మేముగోరఁ దయ♦నెంచి వధానము సల్పి మమ్ములన్
మిక్కుటమైన మోదమున ♦ మించఁగఁ జేసితి వేంకటేశ్వరా!

ఉ॥ యౌవనమందు రూపసుగు♦ణౌఘమునందును విద్యయందు స
జ్జీవనమందు భూతదయఁ ♦ జిత్తనిరోధనమందు సర్వ స
ద్భావములందుఁ గారుణిక♦తాగుణమందు మహోన్నతిన్ నిన్
నీవిల వేంకటేశ్వర క♦వీ! పవిత్రాఖ్యునిఁ బోలనేర్తుగా.

ఉ॥ ఎందఱొ భూసురాదులు క♦వీశ్వరులుం గ్రమవధాను లిం
కెందఱొ పండితోత్తములు ♦ నెందఱొ ధీరకవీశ్వరుల్ గలా
రందఱిలోన సర్వసుక♦రాకరమూర్తి రయుంట యరుదు మీ
యందున నట్టి సద్గుణ మ♦నంతముఁ గాంచితి వేంకటేశ్వరా!

ఉ॥ వేదముసంస్కృతంబు ఘన♦వేదశిఖల్ పఠియించినట్టి వి
ద్యాధయితుండు మీకు సభ♦యందున సంస్కృతపంచరత్నముల్
గాదిలి పుష్పమాలికలు ♦ కానుకనిచ్చుచునుండెఁ జూచి నే
నాదర బుద్ధితోడఁ గొని♦యాడితి నిట్టులఁ జిత్తగింపుమా!

అక్షయ చై॥ శు॥ దశమి. చింతలపూడి రాజగోపాలరావు.

సత్కారానంతరమునఁ జెప్పినవి.

రామాయణమ్ము పారాయణమొనరింపఁ
జేసి కృతార్థతఁ ♦ జెందినావు
శతవధాన విధాన ♦ సభసేయఁగాఁజేసి
అంచితయశము గడించినావు
జానకీ కల్యాణ మహోత్సవఁ గావించి
ధన్యత్వమును గాంచి ♦ తనరినావు
శ్రీరామ పట్టాభిషేకమ్ము నొనరించి
శ్రీరామకృపను నార్జించినావు

తే॥ సభికులెల్లరు మెచ్చ ♦ సంతృప్తి నేఁజెంద
నూత్నవస్త్రములు సమానమైన
కానుకలొసఁగినావు ♦ ఘనత దేవంభొట్ల!
పద్మనాభశాస్త్రి! ♦ భవ్యకీర్తి!

మ॥ కవులన్ బండితులన్ విశేషముగ సత్కారములన్ దన్పి గౌ
రవమున్ జూపుచు రామభక్తుఁడగుచున్ ♦ రాజిల్లుటేగాక నిన్
స్తవమున్ జేసెడు పద్మనాభుపయి వాత్సల్యమ్ము జూపించుచున్
వ్యవహారమ్ములలో జయంబిడగదమ్మా! హేమదుర్గాంబికా!

(సశేషము.)

ఉ॥ అరవిరితమ్మి రేకుల రయోత్కారము మించినకూర్పబింక మ
చ్చెరువగు ధారణా ప్రతిభచే నలరించి, శతావధానమున్
జరిపిననీమనేర్పు, బ్రశంసయొనర్తుఁ బ్రతాప వేంకటే
శ్వరసుకవీ! మహోన్నతిబోసంగఁగ దీనిఁ బరిగ్రహింపుమా!

నందిగామ,
20—5—25.

శేషాద్రిరమణకవులు.
శతావధానులు.



సవరణపట్టిక

పుట	పంక్తి	తప్పు	ఒప్పు
3	18	యనినెంచెదన్	యనియెంచెదన్
6	1	వహామె	వహామై
9	24	కేటికియందు	కేటికినందు
17	5	ఉద్యోగియా	ఉద్యోగిసా
17	6	జగయ్య	జగ్గయ్య
20	5	దోనిధి	ధోనిధి
28	28	చొకొ్కంపు	చొక్కంపు
31	6	క్ష్మావరుండు	క్ష్మాసురుండు
42	19	ప్రిజ్ఞమంత	ప్రిజ్ఞసుంత
48	4	బ్రిమ్మోదమ్ము	బ్రిమోదమ్ము
44	1	గుంరుటూ	గుంటూరు
,,	27	చంచనేత్రి	చంచన్నేత్రి
46	7	నూహించెనెమొ	నూహించెనేమొ
54	8	షథ్ఘమ్ము	ప్రథమమ్ము
,,	5	బ్యామ్ము	బాల్యమ్ము
,,	17	పతకముల్	పతకమ్ము
59	11	అనుకంపన్	ధృతగంగా
63	12	పూనమ్ము	నమ్ము
64	5 తర్వాత		కుమారస్వామిజననము
76	18	గాదా	గాదే
77	26	సమమై	సమమయి
80	8	ర్వము	ర్వమ్ము
84	7	సింహ	సింహా
93	12	జగదాంబా	జగదంబా
,,	22	ఆశించు	ఆసించు
100	6	యనస్థ	యవస్థ
102	2	పైన్నూరిన్	పైనూరిన్

N. B:—చిన్న యచ్చువంకల సిరసులు సూచింపబడ లేదు. ప్రాజ్ఞులు యథామతి సవరించుకొందురుగాక!

END OF
TITLE